
తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం




సంపుటి :03, సంచిక :66 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, ఆదివారం ఆగస్టు 31, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur

## ట్రంప్ సుంకాలు చట్టవిరుద్ధం

- అమెరికా ఫెడరల్ కోర్టు తీర్పు



2లో

## యుద్ధాన్ని ఆపి శాంతిని స్థాపించండి

- ప్రధాని మోదీకి జెలెన్స్కీ ఫోన్..!



2లో




## రాయలసీమను రతనాల సీమగా మారుస్తా...

ప్రతి చెరువును నీటితో నింపే ప్రయత్నం చేస్తా

అభివృద్ధిని అడ్డుకుంటున్న వైకాపాకు అడ్డుకట్ట వేస్తాం

పరమ సముద్రం సభలో చంద్రబాబు నాయుడు

**కుప్పం,ఆగస్టు 30(తెలుగు వెలుగు):**రాయలసీమను రతనాలసీమగా చేసే బాధ్యత తనదని ముందే చెప్పానని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రతి చెరువుకు నీళ్లిచ్చే బాధ్యత నాది. పలమనేరు, కుప్పం నియోజకవర్గాల్లో 110 చెరువులకు నీళ్లిచ్చే అవకాశం ఉంది. కుప్పంలో 520 చెరువులు ఉన్నాయి. గొలుసుకట్టు- చెరువులు ఉన్నాయి. మిగతా2లో...



## తెలంగాణ కేబినెట్ సంచలన నిర్ణయం

రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేయాలని తీర్మానం

సెప్టెంబర్‌లోగా స్థానిక ఎన్నికల నిర్వహణకు అంగీకారం

ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అజారుద్దీనల పేర్లు సిఫార్సు

**హైదరాబాద్,ఆగస్టు 30(తెలుగు వెలుగు):** తెలంగా ణ కేబినెట్ సంచలన నిర్ణయం తీసుకుంది. రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేయాలని నిర్ణయించింది. పంచాయతీ రాజ్ చట్టం2018 సవరణకు ఆమోదం తెలిపిన కేబినెట్.. రిజర్వేషన్ల పరిమితిపై గత ప్రభుత్వం తెచ్చిన ఆర్డినెన్స్ స్థానంలో ఈ అసెంబ్లీలో ప్రత్యేక బిల్లు ప్రవేశ పెట్టాలని నిర్ణయించింది. అసెంబ్లీ తర్వాత ప్రత్యేక జీవో తెచ్చి కులగణన ఆధారం గా తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని చూస్తోంది. మొత్తానికి స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయనే దానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెర దింపింది. తాజాగా స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సెప్టెంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో ఎన్నికల కమిషన్‌కు తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో శనివారం భేటీ- అయిన తెలంగాణ కేబినెట్ పలు కీలక నిర్ణయాలు చేసింది. స్థానిక ఎన్నికల రిజర్వేషన్లలో పరిమితి ఎత్తివేయాలని కూడా కేబినెట్ నిర్ణయించింది. మిగతా2లో...



## కాళేశ్వరం, బిసి బిల్లుపై నేడు చర్చ

- మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

**హైదరాబాద్,ఆగస్టు30(తెలుగువెలుగు):**అసెంబ్లీ సమావేశాలు ఎన్నిరోజులు నిర్వహించాలనే దానిపై ఆదివారం నిర్ణయం తీసుకుంటామని తెలంగాణ శాసనసభ మిగతా2లో...

## పేదల కోసం తపించిన మహానేత సురవరం

ఆయన ఆశయాలు కొనసాగించేందుకు కృషి

సురవరం సంస్మరణ సభలో సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,ఆగస్టు 30(తెలుగు వెలుగు):** పేదల జీవితాలలో మార్పు రావాలని.. వారి కోసం నిరంతరం శ్రమించిన గొప్ప నాయకుడు సురవరం సుధాకర్‌రెడ్డి అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తను నమ్మిన సిద్ధాంతాలను చివరి వరకు ఆచరించిన అవిశ్రాంత యోధుడని కొనియాడారు. సమాజంలో అనాగరికాలు రూపుమాపేలా ఆయన ఎన్నో చైతన్య కార్యక్రమాలు చేపట్టారన్నారు. రవీంద్రభారతిలో నిర్వహించిన సురవరం సుధాకర్‌రెడ్డి సంస్మరణ సభకు సీఎం హాజరయి మాట్లాడారు. మొదటితరంలో సురవరం ప్రతాపరెడ్డి, బూర్గుల రామకృష్ణారావు వంటి వారు పాలమూరు జిల్లాకు వన్నెతెచ్చారు. రెండో తరంలో మిగతా2లో...





## ఉత్తరాది రాష్ట్రాల్లో జలవిలయం..

**న్యూఢిల్లీ,ఆగస్టు 30(తెలుగు వెలుగు):**ఉత్తరాది రాష్ట్రాలను భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. ఢిల్లీతోపాటూ ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, హర్యానా, జమ్ము కశ్మీర్ తదితర రాష్ట్రాల్లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు ఎక్కడికక్కడ వరదలు సంభవించాయి. అనేక చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. మిగతా2లో...

## గన్‌పార్క్ వద్ద బిఆర్ఎస్ నిరసన

ఎరవుల కొరతపై విమర్శలు

పిసి ఘోష్ కాదు..సిసిసి ఘోష్ అంటూ ఎద్దేవా

కాళేశ్వరం మొదలు అన్ని అంశాలపైచర్చకు సిద్ధం

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ వెల్లడి



**హైదరాబాద్,ఆగస్టు 30(తెలుగు వెలుగు):** శనివారం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న ఎరువుల సంక్షోభంపై భారత రాష్ట్ర సమితి వినూత్న నిరసన చేపట్టింది. గన్‌పార్క్ వద్ద అమరులకు నివాళి అర్పించి అసెంబ్లీకి వచ్చారు. అమరుల స్థూపం

మిగతా2లో...

## సెప్టెంబర్ 7న అరుదైన బ్లడ్ మూన్



**న్యూఢిల్లీ,ఆగస్టు 30(తెలుగు వెలుగు):** ఖగోళ ప్రియులకు గుడ్‌న్యూస్. వచ్చే నెల సెప్టెంబర్ 7న అరుదైన సంపూర్ణ చంద్ర గ్రహణం ఏర్పడనున్నది. ఈ సమయంలో చంద్రుడు ఎరుపు రంగులో మెరిసిపోనున్నాడు. దీన్ని బ్లడ్‌మూన్‌గా పిలుస్తారు. భారత్‌తో సహా ఆసియా, ఆఫ్రికా, ఆస్ట్రేలియా దేశాల్లో ఈ గ్రహణం స్పష్టంగా కనిపించనున్నది. అమెరికా ఖండంలో మాత్రం గ్రహణం కనిపించదని మిగతా2లో...

## యూరియా కొరతపై బిఆర్ఎస్ డ్రామాలు

- వీరి రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారు
- మండిపడ్డ వ్యవసాయ మంత్రి తుమ్మల



**హైదరాబాద్,ఆగస్టు 30(తెలుగు వెలుగు):** రాష్ట్రం లో యూరియా కొరత ఉందంటూ ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ చేసిన ఆందోళనపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఫైర్ అయ్యారు. యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వం కారణమని మీకు తెలియదా అంటూ ప్రశ్నించారు. కేంద్రం వల్ల యూరియా కొరత ఉంటే మాపై విమర్శలు చేస్తారా అని బీఆర్ఎస్ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదంతా కావాలని చేస్తున్న డ్రామాగా ఆయన అభివర్ణించారు. రేవంత్ సర్కార్‌ను బద్నాం చేసేందుకే బీఆర్ఎస్ దిగ జారుడు రాజకీయం చేస్తోందని విమ ర్శించారు. యూరియా స్లపైలో నిర్లక్ష్యంపై కేంద్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. యూరియాపై బీఆర్ఎస్ నేతలది కపట నాటకమని.. బీఆర్ఎస్ నాటకాలను రైతులు నమ్మరని అన్నారు. అనవసరంగా మిగతా2లో...

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# ట్రంప్ సుంకాలు చట్టవిరుద్ధం

**● అమెరికా ఫెడరల్ కోర్టు తీర్పు**

**వాషింగ్టన్, ఆగస్టు 30(తెలుగు వెలుగు):** డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలు చట్టవిరుద్ధమని అమెరికా ఫెడరల్ కోర్టు తీర్పునించింది. టారిఫ్‌లను విధించేందుకు అధ్యక్షుడికి విస్తత అధికారాలు లేవని స్పష్టం చేస్తూ, ఓ ఫెడరల్ అప్పీల్స్ కోర్టు సంచలన వాఖ్యలు చేసింది. ఈ తీర్పుపై డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. ఇది అత్యంత పక్షపాతంతో కూడుకున్న నిర్ణయమని, దీనిపై సుప్రీంకోర్టులో అప్పీల్ చేస్తామని ఆయన తన ట్రూత్ సోషల్ ఖాతాలో పేర్కొ న్నారు. ఈ తీర్పు ఇలాగే కొనసాగితే, అది అమెరికాను నాశనం చేస్తుందని ఆయన వ్యాఖ్యానిం చారు. కాగా ట్రంప్ సుప్రీంకోర్టుకు అప్పీల్ చేసుకునేం దుకు వీలుగా ఈ తీర్పు అమలును అక్టోబర్ 14 వరకు కోర్టు నిలిపివేసింది. అప్పటివరకు ప్రస్తుతం ఉన్న టారిఫ్‌లు యథావిధిగా అమల్లో ఉంటాయి. ఈ తీర్పు సుప్రీంలో కూడా నిలబడితే, భారత్‌పై విధించిన 25 శాతం ప్రతిస్పందన సుంకం రద్దవుతుంది.

# పేదల కోసం తపించిన మహానేత సురవరం

(మొదటి పేజీ తరువాయి)

జైపాల్‌రెడ్డి, సురవరం సుధాకర్‌రెడ్డి వంటివారు రాజకీయాల్లో రాణించారు. జైపాల్‌రెడ్డి దక్షిణ భారత్ నుంచి ఉత్తమ పార్లమెంటేరియన్‌గా ఎన్నికైన యువ ఎంపీగా ప్రజల్లో నిలిచిపోయారని అన్నారు. అదే కోవలో సురవరం సుధాకర్‌రెడ్డి కూడా గుర్తింపు తెచ్చుకున్ననేత అన్నారు. సిపిఐ కార్యార్శిగా, ఎంపిగా ఆయన చిరస్మరణీయ సేవలు అందించారని అన్నారు. ఆయన సిద్ధాంతాలు ప్రజలకు అర్థమయ్యేలా చేస్తాం. ప్రజలకు సురవరం సుధాకర్‌రెడ్డి ఎప్పుడూ గుర్తుండేలా మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం అని అన్నారు. రాజకీయం అంటేనే అధికారం అన్నట్టుగా కొందరు వ్యవహరిస్తున్నారు. అధికారంలో ఉంటాం కానీ, ప్రతిపక్షంగా ఉండలేమన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. ఐదేళ్లు కూడా ప్రతిపక్షంగా వ్యవహరించేందుకు కొందరు ఇష్టపడట్లేదని పరోక్షంగా బిఆర్‌ఎస్‌పై విసుర్లు విసిరారు. కమ్యూనిస్టులు మాత్రం ఎన్నేళ్లు అయినా ప్రతిపక్షంలో ఉండేందుకు ఇష్టపడతారు. ప్రజల తరఫున మాట్లాడటం, పోరాడటం పెద్ద బాధ్యత. ప్రస్తుత రాజకీయాల్లో ప్రజల తరఫున పోరాడేందుకు నేతలు ముందుకు రావట్లేదు. సమస్యలపై పోరాడి.. ప్రజావ్యతిరేక ప్రభుత్వాలను దించడంలో కమ్యూనిస్టులు ముందున్నారని సీఎం వ్యాఖ్యానించారు. కేంద్రంలో ఏ ప్రభుత్వం దిగిపోయినా కమ్యూనిస్టులే కారణమని తన నమ్మకం తనదని సిఎం అన్నారు . రవీంద్ర భారతిలో సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభకు హాజరయ్యారు రేవంత్. సురవరం చిత్రపటానికి నివాళి అర్పించారు. కమ్యునిస్టులంటేనే ప్రతిపక్షమని అన్నారు. కమ్యూనిస్టు సిద్ధాంతం,ఆలోచన ఇంకా పెరగాలన్నారు రేవంత్. కమ్యునిజం అంటే లైబ్రరీలో దొరికే పుస్తకం కాదని.. కమ్యూనిస్టులంటేనే ప్రజల కోసం కొట్లాడే వాళ్లని అన్నారు. కమ్యూనిస్టులంటే ప్రజలకు ఓ భరోసా,నమ్మకం ఉందన్నారు. సురవరం ఉంటే ఓట్ చోరీపై మరింతగా పోరాడే వారరన్నారు. మహారాష్ట్రలో నాలుగు నెలల్లో కొత్తగా కోటి మంది ఓటర్లు పుట్టుకొచ్చారని ఆరోపించారు సీఎం రేవంత్. బీహార్ లో 65 లక్షల కొత్త ఓట్లు- వచ్చాయని చెప్పారు. ఓట్ల తొలగింపుతో ఈ సమస్యకు పరిష్కారం దొరకదన్నారు. సురవరం చివరి శ్వాస వరకు సీపీఐతోనే ఉన్నారని.. 65 సంవత్సరాల పాటు- ఎర్రజెండా నీడనే ఉన్నారని కొనియాడారు రేవంత్. సురవరం సామాజిక చైతన్యం ఉన్నవారన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి సూచనతోనే తెలుగు యూనివర్శిటీకి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టామన్నారు. సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన జరిగిన సభలో సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, నారాయణ, మంత్రి జూపల్లి కృష్ణారావు, సీపీఎం నేత బీవీ రాఘవులు, తమ్మినేని వీరభద్రం, గుమ్మడి నర్సయ్య, ప్రొ.హరగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరాది రాష్ట్రాల్లో జలవిలయం..

(మొదటి పేజీ తరువాయి)

అనేక ఇళ్లు ధ్వంసమయ్యాయి. రోడ్లు, వంతెనలు కొట్టుకుపోయాయి. ప్రధాన నదులు, వాటి ఉప నదులు ప్రమాదకర స్థాయిని మించి ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ఈ వర్షాలు, వరదలకు భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించింది. ఉత్తరాది రాష్ట్రాల్లో జలవిలయానికి సంబంధించిన షాకింగ్ వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# సెప్టెంబర్ 7న అరుదైన బ్లడ్ మూన్

(మొదటి పేజీ తరువాయి)

శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. ఈ చంద్రగ్రహణం ఈ ఏడాది రెండోది కావడం విశేషం. తొలి చంద్ర గ్రహణం మార్చి 14న ఏర్పడగా, అది భారత్‌లో కనిపించలేదు. సెప్టెంబర్ 7న జరగబోయే గ్రహణం దేశంలో చాలా చోట్ల స్పష్టంగా కనిపించనున్నది. దాంతో సూతకాలం వర్తిస్తుందని జ్యోతిష పండితులు పేర్కొంటున్నారు. 7న పెనుంబ్రల్ గ్రహణం రాత్రి 8.58 గంటలకు ప్రారంభమవుతుంది. పాక్షిక చంద్రగ్రహణం రాత్రి 9.57 గంటలకు మొదలవుతుంది. సంపూర్ణ గ్రహణం రాత్రి 11.30 గంటలకు మొదలవుతుంది. గరిష్ఠ గ్రహణం అర్ధరాత్రి 12.11 గంటలకు దర్శనమిస్తుంది. సంపూర్ణ చంద్రగ్రహణం రాత్రి 12.52 గంటలకు పూర్తవుతుంది. పాక్షిక గ్రహణం తెల్లవారు జామున 1.56 గంటలకు, పెనుంబ్రల్ గ్రహణం ఉదయం 2.55 గంటలకు ముగుస్తాయి. మొత్తంగ్రహణ దశలు కలిపితే 5.27గంటలు ఉంటుంది. సంపూర్ణగ్రహణం 82 ని.లు ఉంటుంది.

# కాళేశ్వరం, బిసి బిల్లుపై నేడు చర్చ

(మొదటి పేజీ తరువాయి)

వ్యవహారాలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.శాసనసభ వ్యవహారాల కమిటీ- (బీఏసీ) సమావేశం ముగిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై ఆదివారం సభలో చర్చ జరుగుతుందన్నారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆదివారం సభలో పెడతాం. కాళేశ్వరంపై సభలో భారత రాష్ట్రసమితి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చేందుకు స్పీకరే నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. అన్ని అంశాలపై చర్చ చేయాలంటే.. నాలుగైదు రోజుల తర్వాత సభ నడుపుతాం. గణేష్ నిమజ్జనం, వరదల దృష్ట్యా సభను వాయిదా వేయాలని శ్రీధర్ బాబు తెలిపారు. అయితే బీఏసీ సమావేశం నుంచి భారత రాష్ట్ర సమితి వాకౌట్ చేసింది. ఎరువుల కొరత, వరదలు, రైతుల సమస్యలపై చర్చ జరగాలని భారత రాష్ట్ర సమితి నేతలు డిమాండ్ చేశారు. స్పష్టమైన హామీ రాకపోవడంతో బీఏసీ నుంచి ఆ పార్టీ ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు.

# యూరియా కొరతపై బిఆర్ఎస్ డ్రామాలు

(మొదటి పేజీ తరువాయి)

రైతులను రెచ్చగొడు తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో యూరి యా సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారంబీఆర్ఎస్ నేతలు ఆందోళ నకు దిగారు. ముందుగా వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయం ముందు ఆందో ళనకు దిగిన బీఆర్ఎస్ నేతలు.. యూరియా సమస్యను పరిష్కరించాలని వ్యవసాయ శాఖ కమిషనర్‌కు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం తెలంగాణ సచివాలయం ముందు బైఠాయించి ఆందోళన చేశారు. ఈ ధర్నాలో హరీష్ రావు, కేటీ-ఆర్, తదితరులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బీఆర్ఎస్ ఆందోళనతో సచివాలయం దగ్గర కాసేపు ఉద్రిక్తత నెలకొంది. దీనిపై మంత్రి తుమ్మల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపికి అనుకూలంగా బిఆర్ఎస్ కావాలనే ఆందోళన చేస్తోందన్నారు. ఎరువులు సరఫరా చేయని కేంద్రాన్ని నిలదీయకుండా గతంలో తాము అంతా గొప్పలు చేశామని చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు.

# యుద్ధాన్ని ఆపి శాంతిని స్థాపించండి..

**● ప్రధాని మోదీకి జెలెన్‌స్కీ ఫోన్..!**

**న్యూఢిల్లీ,ఆగస్టు 30(తెలుగు వెలుగు):** ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోడిమిర్ జెలెన్‌స్కీ తమ దేశంలో యుద్ధాన్ని ఆపి శాంతి స్థాపన కోసం భారత్ కీలకంగా వ్యవహరించాలని కోరారు. తక్షణమే కాల్పుల విరమణ జరిగేలా చర్యలు తీసుకోవాలని, రాబోయే షాంఘై సహకార సంస్థ సదస్సు వేదికగా రష్యాకు బలమైన సందేశం పంపాలని ఆయన ప్రధాని నరేంద్ర మోదీని అభ్యర్థించారు. చైనా పర్యటనలో ఉన్న ప్రధాని మోదీకి ఉక్రెయిన్ అధ్యక్షుడు ఫోన్ చేసి మాట్లాడారు. గడిచిన నెల రోజుల్లో ఇద్దరు నేతలు ఫోన్‌లో మాట్లాడుకోవడం ఇది రెండోసారి. ప్రధానమంత్రి కార్యాలయం ప్రకటన ప్రకారం.. జెలెన్‌స్కీ ఉక్రెయిన్‌లోని తాజా పరిణామాలు, అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో పాటు యూరప్ నేతలతో చర్చల వివరాలు ప్రధానితో పంచుకున్నారు. దీనికి ప్రతిస్పందనగా మోదీ, ఈ సంక్షోభానికి శాంతియుత పరిష్కారమే సరైన మార్గమని భారత్ ఎల్లప్పుడూ విశ్వసిస్తుందని పునరుద్ఘాటించారు.శాంతి సాధన కోసం చేపట్టే అన్ని ప్రయత్నాలకు భారత్ మద్దతు ఇస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. ఇరువురూ దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల పురోగతిని కూడా ఈ సందర్భంగా చర్చించారు. ఫోన్ సంభాషణ అనంతరం జెలెన్‌స్కీ సోషల్ మీడియాలో స్పందిస్తూ.. 'మా పట్టణాలపై వరుస దాడులు జరుగుతున్న సమయంలో శాంతి చర్చలు ఫలప్రదం కావు. తక్షణ కాల్పుల విరమణ జరగాలి. ఈ యుద్ధానికి ముగింపు ఇక్కడి నుంచే మొదలవ్వాలి' అని పేర్కొన్నారు. ఎస్‌సీవో సదస్సులో భారత్ రష్యా సహా ఇతర దేశాలకు స్పష్టమైన సంకేతాలు ఇవ్వగలదని ఆశిస్తున్నట్లు తెలిపారు. అలాగే, త్వరలోనే ప్రధాని మోదీని ప్రత్యక్షంగా కలుసుకోవాలనే ఆకాంక్ష వ్యక్తం చేశారు. ప్రస్తుతం ప్రధాని మోదీ చైనాలోని టియాంజిన్‌లో షాంఘై సహకార సంస్థ హాజరవుతున్నారు. ఈ వేదికపైనే ఆయన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించనున్నారు. ఈ కీలక భేటీకి ముందు జెలెన్‌స్కీ ప్రధాని మోదీకి ఫోన్ చేయడం ప్రాధాన్యం సంతరించుకున్నది.

# రాయలసీమను రతనాల సీమగా మారుస్తా...

(మొదటి పేజీ తరువాయి)

చెక్‌డ్యామ్‌ల ద్వారా నీళ్లిచ్చే అవకాశం ఉంది. కృష్ణా జలాలను 730 కిలోమీటర్లు తీసుకొచ్చిన ఘనత తెదేపాది. ముఠా రాజకీయాలు లేకుండా చేసిన పార్టీ తెదేపా. హంద్రీనీవా ఫేజ్-1, ఫేజ్-2 వల్ల 6 లక్షల ఎకరాలకు సాగునీరు వస్తుంది. 33 లక్షల మందికి తాగునీరు అందుబాటు-లో ఉంటు-ంది. పరిశ్రమలకు కూడా నీళ్లొస్తాయి. ఇప్పుడు కుప్పానికి నీళ్లొచ్చాయి. రాబోయే ఏడాదికి హంద్రీనీవా ద్వారా చిత్తూరుకు కూడా నీళ్లిచ్చే బాధ్యత నాది. రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీళ్లివ్వగలిగితే నా జన్మ సార్థకమవుతుందన్నారు. 2014-2019 మధ్య కాలంలో రాయలసీమ ప్రాజెక్టు కోసం రూ.12,500 కోట్లు- ఖర్చు పెట్టినట్లు చెప్పారు. కానీ, వైకాపా పాలనలో కేవలం రూ.2 వేల కోట్లు- ఖర్చుపెట్టారని విమర్శించారు. కుప్పంలో పర్యటించిన ఆయన.. పరమసముద్రం వద్ద కృష్ణమ్మకు జలహారతి ఇచ్చారు. అనంతరం ఏర్పాటు- చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. గేట్లతో సెట్టింగ్‌లు వేసి నీళ్లు కూడా బయటి నుంచి తీసుకొచ్చి నాటకాలాడిన ఘటనలు చూశాం. విమానం ఎక్కేలోపే నీళ్లన్నీ ఇంకిపోయిన పరిస్థితులు చూశాం. అసత్యాలు చెప్పడంలో వైకాపా దిట్ట. అసాధ్యాలను సుసాధ్యం చేయడం ఎన్డీయే లక్ష్యం అన్నారు. నీళ్లు వచ్చేసరికి వైకాపా నేతలు జీర్ణించుకోలేక పోతున్నారు. ప్రతి చెరువుకు నీళ్లిచ్చే బాధ్యత నాది. మల్యాలలో ప్రారంభించి కుప్పం పరమసముద్రానికి నీళ్లు తీసుకొచ్చాం. 27 లిఫ్ట్ ఇరిగేషన్లు పెట్టి ఎక్కడికక్కడ నీళ్లు తరలిస్తున్నాం. కుప్పానికి రెండేళ్ల కంటే ముందే కృష్ణా పుష్కరాలు వచ్చాయి. గతంలో రాయలసీమలో కరవు వస్తే.. పశువుల కోసం రైలులో నీళ్లు తెప్పించి కాపాడుకున్నాం. నేను ఏ పని చేయాలన్నా వెంకన్నపై భారం వేసి బుల్లెట్‌లా దూసుకెళ్తా. పవిత్రమైన సంకల్పం ఉంటే ఏ పనైనా జయప్రదమవుతుందన్నారు. పోలవరం-బనకచర్ల పూర్తయి వంశధార నుంచి పెన్నానది వరకు అనుసంధానం చేయగలిగితే కరవనేదే ఉండదన్నారు. నదుల అనుసంధానం ఉపయోగాన్ని తెలంగాణ నేతలు తెలుసుకోవాలి. నీళ్లు సద్వినియోగం చేసుకోవాలని వారికి సూచిస్తున్నా. నీళ్లు లేనప్పుడే వాటి విలువ తెలుస్తుంది. జలాశయాల్లో నీటి నిల్వ ఎంత ముఖ్యమో, భూమినే జలాశయంగా తయారు చేసుకోవడం అంతకంటే ముఖ్యం. ఒక యజ్ఞం ద్వారా అభివృద్ధి కోసం ముందుకెళ్తున్నాం. దానిని భగ్నం చేసేందుకు వైకాపా అన్ని విధాలా ప్రయత్నిస్తోంది. మీకు చేతనైతే అభివృద్ధి, సంక్షేమంలో పోటీపడండని పిలుపునిస్తున్నట్లు చంద్రబాబు చెప్పారు. వైకాపా ఒక విషవృక్షంగా తయారైంది. మనం ఏ మంచి పని చేస్తున్నా అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారని చంద్రబాబు మండిపడ్డారు.మంత్రి నిమ్మల రామానాయుడు పాల్గొన్నారు.

# తెలంగాణ కేబినెట్ సంచలన నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా అజారుద్దీన్, కోదండరాం పేర్లను గవర్నర్‌కు క్యాబినెట్ సిఫార్సు చేసింది. అసెంబ్లీ కమిటీ- హాలులో జరిగిన ఈ మంత్రివర్గ సమావేశంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంతోపాటు-, ఇటీ-వలి వర్షాలు, వరదలతో నష్టపోయిన రైతులను ఆదుకోవడంపైనా చర్చించారు. పంటలు, రోడ్లు, ఇతర నష్టాలపై కేంద్ర ఆర్థికశాఖ సాయం కోరుతూ తీర్మానం చేశారు. కేబినేట్ వివరాలను మంత్రి పొంగులేటి మీడియాకు వివరించారు. మరోవైపు సెప్టెంబర్ 30లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఇప్పటికే హైకోర్టు స్పష్టం చేసిన నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి కూడా క్యేబినెట్ నిర్ణయం తీసుకుందని అన్నారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెంబర్‌లోగా జరపాలని కోర్డు ఆదేశించింది. మొత్తం రిజర్వేషన్ల పరిమితి 50 శాతానికి మించకూడదని గత ప్రభుత్వం 2018 ఆర్డినెన్స్ తీసుకొచ్చింది. దీనిపై ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం ఆర్డినెన్స్ చేసి గవర్నర్ కు పంపింది. ప్రస్తుతం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి దగ్గర పెండింగ్ లో ఉందన్నారు. ముస్లీం కోటా పేరుతో బీజేపీ బిల్లును అడ్డుకుంటోంది. రాష్ట్రపతి ఆమోదం తెలపకుండా ప్రధాని మోదీ సర్కార్ అడ్డుకుంటోంది. కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా 42 శాతం రిజర్వేషన్లకు ఆమోదం తెలపాలని ఢిల్లీలో నిరసన కూడా తెలిపినట్లు వెల్లడంచారు. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ లుగా కోదండరాం, అజారుద్దీన్ పేర్లను సిఫారసు చేస్తూ తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. సుప్రీంకోర్టు తీర్పుతో కేబినెట్ మరోసారి గవర్నర్ కోటా ఎమ్మెల్సీల పేర్లను సిఫారసు చేసింది. అయితే కోదండరాం పేరుతో పాటు- ఈ సారి అమీర్ అలీ ఖాన్ స్థానంలో అజారుద్దీన్ కు స్థానం కల్పించాలని నిర్ణయించారు. ఎమ్మెల్సీలుగా కోదండరాం, ఆమిర్ అలీఖాన్ నియామకాన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణ 2024 ఆగస్టులో సుప్రీంకోర్టులో సివిల్ అప్లికేషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈ పిటిషన్ ను విచారించిన సుప్రీం కోర్టు.. గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకంలో ప్రొఫెసర్ కోదండరాం, ఆమిర్ అలీ ఖాన్ కేసు విషయంలో 2025 ఆగస్టు 13 న స్టే విధించింది. 2024 ఆగస్టు 14న తాము ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల తర్వాత జరిగిన పరిణామాలు ఆ ఉత్తర్వులకు వ్యతిరేకంగా ఉంటే ఎమ్మెల్సీల నియామకాన్ని రద్దు చేస్తామని వ్యాఖ్యానించింది. అయితే.. ఏదైనా తుది ఉత్తర్వులకు లోబడే ఉంటుందని స్పష్టం చేస్తూ.. తదుపరి విచారణను 2025 సెప్టెంబర్ 17కు వాయిదా వేసింది. ఈ క్రమంలో మరోసారి గవర్నర్ కోటా ఎమ్మెల్సీ పేర్లను సిఫారసు చేసింది తెలంగాణ కేబినెట్.. ఎమ్మెల్సీలుగా కోదండరాం, అజారుద్దీన్ పేర్లను ఖరారు చేసింది. అయితే ఈ సారి అమీర్ అలీ ఖాన్ ప్లేసులో అజారుద్దీన్ కు అవకాశం కల్పించింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో అజారుద్దీన్ కు ఎమ్మెల్సీ ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. దీంతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ తరపున కొత్త అభ్యర్థికి అవకాశం రానుంది. ఇకపోతే బీసీ రిజర్వేషన్లపై కేబినెట్‌లో కీలక చర్చ జరిగిందని, అసెంబ్లీలో రిజర్వేషన్ బిల్లులను ఆమోదిస్తాం అని పొంగులేటి అన్నారు. భారీ వర్షాలతో కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో భారీ నష్టం వాటిల్లింది. పంట, ఆస్తి, రహదారుల నష్టం అధికంగా జరిగింది. వరద నష్టాన్ని అంచనా వేయాలని అధికారులకు చెప్పాం. వర్షాల వల్ల జరిగిన నష్టం అంచనాల పై సెప్టెంబర్ 4న ఉన్నతాధికారుల సమావేశం నిర్వహిస్తాం అన్నారు. గోలల పాలసీ విధి విధానాలపై చర్చించాం. 2022 - 23 లో రబీ ధాన్యం సేకరణకు టెండర్లు పిలిచారు. మిల్లర్లకు ఇచ్చిన 7లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రికవరీ కాలేదు.. వారి పై పీడీ యాక్ట్ పెట్టడాని-కై-నా ప్రభుత్వం వెనకాడదు. మత్స్య సహకార సంఘాలకు పర్సనల్ ఇంచార్జీలను నియమించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. నేషనల్ హైడ్రాలజీ ప్రాజెక్ట్‌కు కేబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు.

# గన్‌పార్క్ వద్ద బిఆర్ఎస్ నిరసన

(మొదటి పేజీ తరువాయి)

వద్ద కాసేపునిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇందులో భాగంగా కనీసం 15 రోజులపాటు- అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఆయన గన్‌పార్క్ వద్ద మీడియాతో మాట్లాడారు.. అసెంబ్లీ సమావేశాలు కనీసం 15 రోజులు లేదా అంతకు మించి నిర్వహించినా తాము సిద్ధమే అని కేటీఆర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ అంశాన్ని సభలో పెట్టినా.. అన్నింటికీ సరైన సమాధానం ఇస్తామని ధీమా వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగం నుంచి మొదలుకొని ఏ అంశం పైనసైనా సభలో చర్చకు పెడితే ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉన్నట్లు- పేర్కొన్నారు. వ్యవసాయ విస్తీర్ణంతో పాటు- వ్యవసాయ సంక్షేమానికి మాజీ సీఎం కేసీఆర్ చేసిన కార్యక్రమాలు, పథకాల గురించి వివరిస్తామని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అయిన కాళేశ్వరం గురించి కూడా సమాధానం చెబుతామని కేటీఆర్ స్పష్టం చేశారు. అది పీసీ ఘోష్ కమిషన్ కాదు, అది కాంగ్రెస్ పార్టీ వేసుకున్న పీసీసీ ఘోష్ కమిషన్ అని కేటీఆర్ విమర్శించారు. వ్యవసాయ రంగం నుంచి మొదలుకొని ఏ అంశం పైనసైనా సభలో చర్చకు పెడితే ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాము. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అయిన కాళేశ్వరం గురించి కూడా




సమాధానం చెబుతాం. అసమ్మతి ఎమ్మెల్యేలకు సంబంధించిన అంశంలో స్పీకర్ ఏ నిర్ణయం తీసుకుంటారో చూద్దాం. ఇప్పటికే అసమ్మతి ఎమ్మెల్యేలకు సంబంధించిన ప్రక్రియ కొనసాగుతోంది, ఏ నిర్ణయం తీసుకుంటారో చూద్దాం అని కేటీఆర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు శాసనసభను తమకు అనుకూలంగా ఉండేలా నడిపించే ప్రయత్నం చేస్తోంది. రైతుల సమస్యల పైన, రాష్ట్రంలో ఉన్న ఎరువుల సంక్షోభం పైన మాట్లాడటం లేదు. 10 సంవత్సరాల పాటు కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఏ రోజు కూడా ఇలాంటి ఎరువుల కొరత రాలేదు. రైతులు లైన్లలో నిలబడాల్సిన దుస్థితి రాలేదు. మరి ఎందుకు ఈరోజు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే చెప్పులను లైన్లో పెట్టడం, ఆధార్ కార్డులను లైన్లో పెట్టే పరిస్థితి వచ్చింది? పండుగ రోజు కూడా రైతులు ఎరువుల కోసం లైన్లలో నిలబడి, వర్షంలో తడిసి ఇబ్బందులు పడే పరిస్థితి ఎందుకు వచ్చింది? పంట నష్టపోయిన రైతుల గురించి కానీ, భారీ వర్షాల వల్ల ఇబ్బందుల గురించి గానీ సుదీర్ఘంగా చర్చించే అవకాశం అసెంబ్లీలో ఇవ్వండి. రాష్ట్రంలో ఉన్న వ్యవసాయ సంక్షోభం పైన అసెంబ్లీలో చర్చ పెట్టాలి అని కేటీ-ఆర్ డిమాండ్ చేశారు. 600కు పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. 75 లక్షల మంది రైతులు ఈరోజు అవస్థల్లో ఉన్నారు. రైతులకు కాంగ్రెస్ చేసిన మోసంపైన అసెంబ్లీలో చర్చ జరగాలి. ఆరు గ్యారెంటీ-ల నుంచి 420 హామీల అమలు వైఫల్యాల దాకా అన్ని అంశాలపైన చర్చిద్దాం. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల వల్ల వారు ఇబ్బందులు పడుతున్నారు, వాటి పైన చర్చ జరగాలి. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం తమకు అనుకూలంగా ఉండే ఒకటి రెండు అంశాల పైననే మాట్లాడే ప్రయత్నం చేస్తోంది. ప్రజల కష్టాలు, సమస్యల పైన చర్చలకు అసెంబ్లీ వేదిక కావాలి. కనీసం 15 రోజులపాటు- అసెంబ్లీ సమావేశాలు జరగాలి. కాళేశ్వరంతో పాటు- అన్ని అంశాల పైన సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాము. పీసీ ఘోష్ కమిషన్ పైన కూడా కాంగ్రెస్ పార్టీకి సమాధానం చెప్పడానికి మేము సిద్ధంగా ఉన్నాం అని కేటీఆర్ స్పష్టం చేశారు

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
ఆదివారం,
31 ఆగస్టు 2025





# శిల్పారామం తరహాలో వినాయక మండపం

**సదాశివపేట ఆగస్టు 30 తెలుగు వెలుగు ప్రతినిధి:** శిల్పారామం తరహాలో వినూత్నంగా వినాయక మండపాన్ని ఏర్పాటుచేసి నవరాత్రుల పూజలు నిర్వహిస్తున్నారు. సదాశిపేట పట్టణంలోని శ్రీకృష్ణ నగర్ కాలనీ లో వీరభద్ర యూత్ ఆధ్వర్యంలో శిల్పారామం తరహాలో మండపాన్ని ఏర్పాటు చేసి మట్టి వినాయక ప్రతిమను ప్రతిష్టించారు. కాలుష్య నియంత్రణ కోసం మట్టి వినాయకుడిని నెలకొల్పడం జరిగింది నిర్వాహకులు తెలిపారు. వినూత్నంగా ఏర్పాటుచేసిన మండపాన్ని చూసి భక్తులు ఆనందాన్నివ్యక్తపరుస్తున్నారు వినాయక మండపాన్ని ఏర్పాటుచేసిన వీరభద్ర యూత్ సభ్యులను కాలనీ పెద్దలు అభినందించారు.

# "గణపతి బప్పా మోరియా - కావాలయ్యా యూరియా"

**చింతా ప్రభాకర్ సంగారెడ్డి శాసనసభ్యులు**

**రాష్ట్రవ్యాప్తంగా నెలకొన్న ఎరువుల సంక్షోభంపై BRS పార్టీ నేతల వినూత్న నిరసన ప్రదర్శన....**





**హైదరాబాద్ ఆగస్టు 30 తెలుగు వెలుగు ప్రతినిధి:** గన్ పార్క్ లోని అమరవీరుల స్థూపం వద్ద ఖాళీ యూరియా బస్తాలతో నిరసనలో పాల్గొన్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ యూరియా సంక్షోభానికి కారణం కాంగ్రెస్ పార్టీ అంటూ నినాదాలుపండగపూట కూడా రైతన్నలను రోడ్లపై నిలబెట్టింది ఈ ప్రభుత్వం..."గణపతి బప్పా మోరియా - కావాలయ్యా యూరియా" అంటూ నినాదాలురైతన్నలకు ఎరువులు సరఫరా చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే దిగిపోవాలని నినాదాలు...రైతన్నలకు యూరియా వెంటనే సరఫరా చేయాలి "రేవంత్ దోషం - రైతన్నకు మోసం" అంటూ నినాదాలు

# సైబర్ నేరాలపై అవగాహన సదస్సు







**సదాశివపేట ఆగస్టు 30 తెలుగు వెలుగు ప్రతినిధి:** భవిత కళాశాలో సదాశివపేట పోలీస్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై కృష్ణ గౌడ్ మాట్లాడుతూ తెలియని వారు ఎవరైనా ఫోన్లో ఓటిపి వచ్చింది అది చెప్పండి అని అడిగితే ఏ మాత్రం చెప్పకూడదన్నారు. ఆ విధంగా ఓటిపి ఏదైనా చెబితే మీ బ్యాంకు ఖాతాలోని అమౌంట్ మొత్తంఖాళీ అవుతుందన్నారు. అపరిచితులు ఎవరైనా ఫోన్ చేస్తే మీ యొక్క వివరాలను చెప్పకూడదన్నారు.ఈ కార్యక్రమంలో భవిత కళాశాల కరస్పాండెంట్ బాలరాజు, భవిత కళాశాల లెక్చరర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దోమల ద్వారా సంక్రమించే వ్యాధుల నియంత్రణ

● తెలుగు-వెలుగు ప్రతినిధితో డిప్యూటీ ఎంపీడీవో



**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** వ్యక్తిగత, పరిసరాల శుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే దోమల ద్వారా సంక్రమించే డెంగీ,మలేరియా వంటి వ్యాధులను నియంత్రించవచ్చని డిప్యూటీ ఎంపీడీవో మేడపాటి సత్యన్నారాయణరెడ్డి తెలుగు-వెలుగు ప్రతినిధి తో అన్నారు. శనివారం అనపర్తి నియోజకవర్గం పెదపూడి పంచాయితీ నుండి దోమల నివారణకు చర్యలు చేపట్టడం జరిగిందని ఎంఎస్ఎన్ రెడ్డి తెలిపారు. గ్రామ పెద్దలు ఆరుమిల్లి అమ్మన్న చౌదరి సౌజన్యంతో క్రిమిసంహారిక, రసాయనాలతో కూడిన ప్రత్యేక ఫార్ములా తో మందు తయారు చేసి పారిశుధ్య సిబ్బందితో గ్రామమంతా పిచికారి చేయించడం జరిగిందని ఎంఎస్ఎన్ రెడ్డి చెప్పారు. ఇటీవల కాలంలో వ్యాపిస్తున్న అనేక వ్యాధులు దోమ కాటు వలనే అని ఆయన పేర్కొన్నారు. దీంతో దోమల నివారణకు ప్రభుత్వ చర్యలతో పాటు ఎవరికి వారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డిప్యూటీ ఎంపీడీవో సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈవో ఉషారాణి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఏవం హరిత విద్యాలయ రేటింగ్స్ (యస్.ఎచ్.వి.ఆర్)పై అవగాహన కార్యక్రమం

**- ఎన్.శంకర్,మండల విద్యాధికారి**






**సదాశివపేట ఆగస్టు 30 తెలుగు వెలుగు ప్రతినిధి:** సదాశివపేట మండలం లోని ప్రభుత్వ మరియు ప్రైవేటు ఉన్నత,ప్రాథమికోన్నత మరియు ప్రాథమిక పాఠశాలల హెచ్.ఎం లకు సెయింట్ ఆంథోనీ హై స్కూల్ లో శనివారం స్వచ్ఛ ఏవం హరిత విద్యాలయ రేటింగ్స్ (యస్.హెచ్.వి.ఆర్) పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా హెచ్.ఎం లను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్క పాఠశాల స్వచ్ఛ ఏవం హరిత విద్యాలయ రేటింగ్స్ లో నమోదు చేసుకొవాలని సూచించారు.ఇందులో పాఠశాల సమాచారంతో పాటు ఆరు రకాల విభాగాలలో అరవై ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలని సూచించారు.ఇందులో పాఠశాల సమాచారంతో పాటు ఆరు రకాల విభాగాలు అయినటువంటి వాటర్, టాయిలెట్, హ్యాండ్ వాషింగ్ విత్ సోప్, ఆపరేషన్ అండ్ మెయింటెన్స్, బిహేవియర్ చేంజ్ అండ్ కెపాసిటీ బిల్డింగ్, మిషన్ లైఫ్ ఆక్టివిటీస్ కు సంబంధించి అరవై ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలని సూచించారు.అనంతరం సంబంధించిన ఫోటోలను అప్లోడ్ చేయాలని తెలియజేశారు.సెప్టెంబర్ 15వ తేదీ లోపల వివరాలు పూర్తిచేసి అన్ని పాఠశాలలు తప్పకుండ సబ్మిట్ చేయాలని తెలుపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లుగా నిజాంపూర్(కె) పాఠశాల హెచ్.ఎం రామకృష్ణ, మాలాపహడ్ పాఠశాల హెచ్.ఎం మహేష్,మండల నోడల్ అధికారి సుధాకర్, కాంప్లెక్స్ హెచ్.ఎంలు వినయ కుమార్,నిజాముద్దీన్,ఎంఆర్సి స్టాఫ్ అక్బర్, రాజేశ్వర్,వివిధ ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల హెచ్.ఎంలు,సీఆర్పీలు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

# ముంపుకు గురైన పంటలను పరిశీలించిన జిల్లా అధికారి

**తెలుగు వెలుగు ప్రతినిధి(ఏర్గట్లమండలం)** ఏ ర్గట్ల మండలంలోని గోదావరి పరివాహక గ్రామాలైన దొంచంద, గుమ్మిర్యాల్ లో శ్రీరామ్ సాగర్ వరద వల్ల ముంపుకు గురైన పసుపు తోటలను జిల్లా ఉద్యాన అధికారి బండారి శ్రీనివాస్ పరిశీలించారు.ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో వరద వల్ల పసుపు తోటలు పూర్తిగా మునిగిపోయయని ప్రాథమిక అంచనాలను ప్రభుత్వానికి సమర్పించమని, వరద నీరు పూర్తిగా తొలగిపోయిన తర్వాత వెంటనే ఎకరాకు 50 కిలోల వేపపిండిని వెదజల్లుకొని మెటల్క్సిల్ o మాన్కోజేబ్ మందును లీటరు నీటికి 2 గ్రాముల చొప్పున కలుపుకొని మొదలు బాగా తడిచేలా పిచికారి చేసుకోవాలని సూచించారు. అయన వెంట తహసీల్దార్ మల్లయ్య,తాళ్ళ రాంపూర్ సొసైటీ చైర్మన్ పెద్ద కాపు శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగారెడ్డి, మండల తాజా మాజీ ఏం.పి.టి.సి లు, తాజా మాజీ సర్పంచులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు దేవరెడ్డి, పసుపు పరిశోధన స్థానం శాస్త్రవేత్త మహేందర్, మండల వ్యవసాయ అధికారి వైష్ణవ్, డివిజనల్ ఉద్యాన అధికారి రుద్ర వినాయక్, ఎ.ఈ.ఓ సచిన్, గ్రామాల రైతులు పాల్గొన్నారు.



# ఆరోగ్య పరిరక్షణలో భాగంగా వీక్లీ పెరేడ్, పోలీస్ శాఖలో ఫిజికల్ ఫిట్నెస్ చాలా కీలకం.

**ఎలాంటి విపత్కర పరిస్థితులలోనైనా తక్షణం స్పందించే విధంగా ఫిట్ గా ఉండాలి.. క్రమశిక్షణతో విధులు నిర్వహించి, జిల్లా పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలి..: జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**



**సంగారెడ్డి జిల్లా ఆగస్టు 30 తెలుగు వెలుగు ప్రతినిధి:** జిల్లా ఎస్పీపరితోష్ పంకజ్ ఐపిఎస్ ఆదేశానుసారం ఈ రోజు తేది: 30.08.2025 నాడు పోలీసు పరేడ్ గ్రౌండ్స్ నందు జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసు సిబ్బందికి ఆర్.ఐ రామారావ్ ఆద్వర్యంలో వీక్లీ పరేడ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీఒక ప్రకటనలో మాట్లాడుతూ.. పోలీస్ శాఖలో ఫిజికల్ ఫిట్నెస్ చాలా కీలకం అని, శారీరకంగా, మానసికంగా ఫిట్నెస్ తో ఉన్నప్పుడే ఎలాంటి పరిస్థితులలోనైనా విధులను సమర్ధవంతంగా నిర్వర్తించగలమని, ఫిట్నెస్ ను కాపాడుకోవడానికి ప్రతి రోజు వ్యాయామం, యోగా వంటివి సాధన చేయాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు. భారీ వర్షాల దృష్ట్యా జిల్లా పోలీసు యంత్రాంగా అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి పరిస్తుతులలోనైనా స్పందించడానికి సిద్దంగా ఉండాలని అన్నారు. రానున్న వినాయక నిమర్జనం, ఈద్ మిలాద్ ఉన్ నబీ పండగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకునే విధంగా తగిన బందోబస్తు నిర్వహించాలని సూచించడం జరిగింది. ఈ వీక్లీ పెరేడ్ నందు ఆర్.ఐ.లు రామారావ్, రాజశేఖర్ రెడ్డి, డానియెల్, ప్లటూన్ ఇంచార్జ్ లు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# వినాయక నవరాత్రి ఉత్సవ వేడుకల్లో జిల్లా కురుమ సంఘం నాయకులు బండారి పాండు కురుమ



**సదాశివపేట ఆగస్టు 30 తెలుగు వెలుగు ప్రతినిధి:** గణపతి పూజలో పాల్గొన్న సంగారెడ్డి జిల్లా కురుమ సంఘం సీనియర్ నాయకులు బండారి పాండు కురుమ సదాశివపేటలోని గురు నగర్ కాలనీలో పంతులు సేన ఆధ్వర్యంలో కొలువుదీరిన బాల వినాయక సేవాసదన్ వినాయక నవరాత్రి ఉత్సవ వేడుకల్లో జిల్లా కురుమ సంఘం నాయకులు బండారి పాండు కురుమపాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయనకు పంతులు సేన ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మునిపల్లి మండల BRS పార్టీ సీనియర్ నాయకులు రామచంద్రరావు పంతులు, వీరశైవ లింగాయత్ సమాజం యువ నాయకులు సాభ ప్రభు, చందాపూర్ మాజీ సర్పంచ్ జి చంద్రన్న కురుమ, సదాశివపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మునిపల్లి సత్యనారాయణ, కలపల్లి బేలూరు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విట్టల్ రెడ్డి, సదాశివపేట మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు హనుమంతు ముదిరాజ్ పాల్గొన్నారు.


# పలు కుటుంబాలను పరామర్శించిన మానలా మోహన్ రెడ్డి



**తెలుగు వెలుగు ప్రతినిధి (ఏర్గట్ల,మండలం)**ఏర్గట్ల మండలం లోని పలు కుటుంబాలను తెలంగాణ రాష్ట్ర కోపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్, నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మనాల మోహన్ రెడ్డి పరామర్శించారు.ఇటీవల మరణి ంచిన సున్నాపు ఇస్తారు కుటుంబాన్ని, పిలేట్ల వెంకటేష్ వాళ్ళ అమ్మ ఆరోగ్యం బాలేక మరణించిడంతో ఆయనను, రేండ్ల మారుతి వాళ్ళ అమ్మ ఇటీవల మరణించడంతో అయన కుటుంబాన్ని, అలాగే చేపూరి భూమేశ్వర్ ఇటీవల హార్ట్ ఎటాక్ వచ్చి చనిపోవాడంతో అయన కుటుంబాన్ని పరామర్శించారు. వీరితో పాటు మేడేరపు ముత్యం వాళ్ళ నాన్న మరణించడంతో అయన కుటుంబాన్ని పరామర్శించారు.అలాగే నవ తెలంగాణ రిపోర్టర్ అనిల్ కు ఎడమ చేతికి తీవ్ర గాయమావడంతో ఆయనను పరామర్శించారు. అయన వెంట ఏర్గట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సోమదేవరెడ్డి, బాల్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అడెం గంగా ప్రసాద్, ఏర్గట్ల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రేండ్ల రమేష్, మాజీ జెడ్పిటిసి గుళ్లే రాజేశ్వర్, జిల్లా జనరల్ సెక్రెటరీ రవి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేండ్ల రాజారెడ్డి, ఎండి మునీర్, మాజీ ఏంపిటిసి సున్నపు అంజయ్య, కరెంటు శ్రీను, జోగు చిన్నయ్య, రొక్కెడ సంజీవ్,తుపాకుల శ్రీనివాస్ గౌడ్,దొబ్బల మహేష్, ఇర ఇరపట్నం పెద్ద ముతెన్న, నరసయ్య,నాయుడు నడిపి పోశెట్టి, జుంగల సర్పంచ్ ,ఉన్నారు.

# అందరూ క్షేమంగా ఉండాలి: నందిగామ సిఐ ప్రసాద్

**మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి కార్యాలయంలో గణేష్ పూజకు హాజరు**






సమాజంలో ప్రజలు అందరూ క్షేమంగా ఉండాలని ఆ గణనాథుడి ఆశీస్సులు ఎల్లవేళలా అందరిపై ప్రసరిస్తాయని నందిగామ మండల సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ పేర్కొన్నారు. షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని సిఐ ప్రసాద్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న సిఐ ప్రసాద్ ను మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి వ్యక్తిగత కార్యదర్శి నాగరాజు శాలువాతో సంబంధించి గణేష్ ప్రతిమను బహుకరించారు. ఈ కార్యక్రమంలో జమాల్పూర్ చందులాల్ చల్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి మల్కాపురం మురళి శీను ఇంద్రారెడ్డి సాయి ప్లేట్ల బాలు ప్రవీణ్ యాదవ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

# షాద్ నగర్ నియోజక వర్గంలో వేగంగా అభివృద్ధి

- సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి హామీ
- సీఎంను కలిసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి మనోహర్ రెడ్డిల వినతిపత్రం



షాద్ నగర్ నియోజకవర్గంతో పాటు పరిగి, తాండూరు నియోజకవర్గాల్లో అవసరమైన అభివృద్ధి వేగంగా జరిగేలా చర్యలు తీసుకుంటానని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తాండూర్ పరిగి షాద్ నగర్ ఎమ్మెల్యేలు కలిసి ఆయా నియోజకవర్గాల్లో అభివృద్ధికి సంబంధించిన వ్యవహారాలను వినతిపత్రం ద్వారా అందజేశారు.తాండూర్, పరిగి, షాద్ నగర్ నియోజకవర్గాలకు సంబందించిన రహదారులు మరియు పలు అభివృద్ధి పనుల గూర్చి సహచర ఎమ్మెల్యేలు రాంమోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డితో కలిసి అసెంబ్లీ ఆవరణలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికీ వినతిపత్రం అందజేసినట్టు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పదించడంతో ముఖ్యమంత్రికి ధన్యవాదములు తెలియజేసినట్టు పేర్కొన్నారు.

# ఓటర్ లిస్టులో వార్డుల విభజన మార్పులు చేర్పులు చేయాలి



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు దృష్టిలో పెట్టుకొని ఈనెల 28వ తేదీన ప్రచురించిన ఓటర్ లిస్టులో వార్డులను సవరించాలని సిపిఎం పార్టీ షాద్ నగర్ డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీను నాయక్ ఫరూక్నగర్ మండల పరిషత్ అధికారికి ఎంపీడీవో కు వార్డుల సమస్యలు ఇతర సమస్యలకు సంబంధించిన వినతి పత్రాన్ని అందజేశారు శనివారం నాడు అన్ని రాజకీయ పార్టీలతో ఎంపీడీవో కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా శ్రీను నాయక్ మరియు ఇతర పార్టీల నాయకులు బిఎస్పి పార్టీ జిల్లా అధ్యక్షులు దొడ్డి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి. టిడిపి పార్టీ మాజీ ఎంపీపీ చల్లా వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు కలిసి ఓటరు జాబితా శాస్త్రీయబద్ధంగా లేదని వార్డుల విభజన ఒక క్రమ పద్ధతిలో అమర్చి మ్యాపు వేయాలని మరియు వీటి సవరణకు ఓటర్ లిస్టు గడువుని పెంచాలని ఒకే వార్డులో ఒకే మనిషికి రెండు ఓట్లను తొలగించాలని చనిపోయిన ఓట్లను తొలగించాలని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎంపీడీవోను కోరారు అదే విధంగా సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీను నాయక్ మాట్లాడుతూ ఫరూక్నగర్ మండలంలోని కడియాల కుంట తండా గ్రామంలో వార్డులు విభజన శాస్త్రీయంగా గ్రామంలో వార్డుల విభజన అధికార పార్టీ నాయకులు తమకు అనుకూలంగా తమ స్వలాభం కోసం గ్రామంలో తమకు మద్దతిచ్చే ప్రజల ఓటర్ లిస్ట్ ను తయారు చేశారు ఇది సరైన పద్ధతి కాదు ఇట్టి విషయంపై ఉన్నత అధికారులు విచారణ జరిపి గ్రామంలో వార్డుల విభజన పారదర్శకంగా చేయాలని తమరిని కోరుతా ఉన్నాం అదేవిధంగా తండాలు గ్రామపంచాయతీగా ఏర్పడి మొదటిసారి ఫరూక్నగర్ మండలం కడియాల కుంట తండా గ్రామంలో ఎన్నికలు లేకుండా ఏకగ్రీవంగా కాబట్టి వార్డుల విభజన సక్రమంగా జరగలేదు కాబట్టి తండాలో ఒకటి రెండు మూడు వార్డులు విభజనలో అధికార పార్టీ నాయకులు తమకు అనుకూలంగా ఉన్న ప్రజల పేర్లే ఓటరు లిస్టు గా మారింది అదేవిధంగా ఒక వ్యక్తికి ఒకే గ్రామంలో ఒకే వ్యక్తికి రెండు ఓట్లు మూడు ఓట్లు ఉన్నాయి కాబట్టి ఇట్టి విషయంపై ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాం అదేవిధంగా గత ప్రభుత్వం తండాలను గ్రామ పంచాయతీలుగా చేసింది కానీ గ్రామంలో వార్డుల విభజన సక్రమంగా చేయలేదు కాబట్టి షాద్నగర్ నియోజకవర్గం లో తండాలు గ్రామపంచాయతీ అయిన తండాలలో వార్డులు విభజన రెవెన్యూ పంచాయతీ రాజ్ మరియు బిఎల్ఓ సహకారంతో పారదర్శకంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తమరిని మనవి చేస్తున్నాం..

# విద్యాసాగర్ రావుతో విమోచన దినోత్సవ ఉత్సవ కమిటీ భేటీ



మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావుతో విమోచన దినోత్సవ ఉత్సవ కమిటీ ప్రతినిధులు హైదరాబాద్‌లో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో కమిటీ చైర్మన్ అంజిరెడ్డి, కన్వీనర్ శ్రీ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, గోలి మధుసూదన్ రెడ్డి, విక్రం పాల్గొన్నారు. ప్రతినిధులు మాట్లాడుతూ 17వ సెప్టెంబర్ విమోచన దినోత్సవాన్ని బీజేపీ 1998 నుంచే ప్రజా పోరాటంగా కొనసాగిస్తోందని గుర్తు చేశారు. అయితే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా టీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎంఐఎం భయంతో ఈ దినాన్ని అధికారికంగా ప్రకటించలేకపోయాయని, ప్రజలను మోసం చేస్తూ చరిత్రను వక్రీకరించాయని విమర్శించారు.నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ %-% "కేసీఆర్ ప్రభుత్వం జాతీయ సమైక్యత దినోత్సవం పేరిట, కాంగ్రెస్ ప్రజా పరిపాలన దినోత్సవం పేరిట చరిత్రను వక్రీకరించి నిజాం పాలన దౌర్జన్యాలను కప్పిపుచ్చాయి. ఇది తెలంగాణ ప్రజల త్యాగాలకు అవమానం. కానీ బీజేపీ మాత్రం నిరంతరంగా పోరాడింది %-% అరెస్టులు, జైలు శిక్షలు, గాయాలు అన్నీ భరించింది. ఆ పోరాటం ఫలితంగానే నేడు ప్రధాని నరేంద్ర మోదీ గారు 17వ సెప్టెంబర్‌ను అధికారిక విమోచన దినోత్సవంగా ప్రకటించారు

# అన్నదాత సుఖీభవ...

- గణనాధునికి ప్రత్యేక పూజలు..
- 22వ వార్డులో నర్సింలు ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం
- హాజరైన షాద్ నగర్ మున్సిపల్ మాజీ చైర్మెన్ అగ్గునూరి విశ్వం



షాద్ నగర్ మున్సిపల్ పరిధిలోని 22వ వార్డు రతన్ కాలనీలో శనివారం ఉత్సవ కమిటీ సభ్యులు నర్సింలు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపం దగ్గరకు కాంగ్రెస్ నాయకులు, షాద్ నగర్ మున్సిపల్ మాజీ చైర్మన్ అగ్గ నూరు విశ్వం,స్థానిక 22వ వార్డు మాజీ కౌన్సిలర్ నడికుడ సరిత యాదగిరి యాదవ్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ సభ్యులు వారిని సాదరంగా ఆహ్వానించి వారికి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం మండపం ముందు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అగ్గునూరి విశ్వం మాట్లాడుతూబీ భక్తిశ్రద్ధలతో స్వామివారిని కొలిస్తే కోరిన కోరిక నెరవేరుస్తారని, విఘ్నేశ్వరుడు తమ తల్లిదండ్రులే మొదటి గురువుగా భావించి లోకాలకే ఘన అధ్యక్షుడు అయ్యాడని, అది మనం మరవకూడదని, తెలిపారు. అన్నదాన నిర్వహించిన అనమోని నరసింహులు యాదవ్ కుటుంబ సభ్యులకు ఆ స్వామివారి ఆశీస్సులు ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యాదగిరి యాదవ్, బీరయ్య,వెంకటేష్, సీసీ కెమెరాల శ్రీనివాస్, అర్జున్, మల్లేష్ మేస్త్రి, కాలనీవాసులు డిజే బాల్రాజ్ ఆటో కుమార్,రాజు,బీమ్ బాయ్ చాపల శీను తదితరులు పాల్గొన్నారు..

# దొంగలు వస్తున్నారు జాగ్రత్త


**మాటల్లో మభ్యపెట్టి బంగారు ఆభరణాలు మాయం**

**మహబూబ్ నగర్ నుండి షాద్ నగర్ వైపు రాక**

**ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండండి**

**షాద్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్**

**దొంగతనానికి సంబంధించిన తాజా వీడియో విడుదల**



దొంగలు వస్తున్నారు.. నిజమే మీరు వింటున్నది. అమాయకుల వద్ద చాకచక్యంగా బంగారు నగలు కాజేసి వాటిని క్షణాల్లో దొంగిలిస్తున్న ఒక గ్యాంగ్ మహబూబ్ నగర్ వైపు నుండి షాద్ నగర్ వైపు వస్తోంది. పాలమూరు పట్టణంలో ఇప్పటికే ఆరు తులాల వరకు బంగారు నగలు కాజేసిన ఘటన వీడియోను షాద్ నగర్ పోలీసులు మీడియాకు విడుదల చేశారు. ముఖ్యంగా అమాయకుల మెడలో ఉన్న బంగారం చూసి దొంగలు ఉన్నారు మీరు అప్రమత్తం కావాలి అంటూ వారి వద్ద ఉన్న నగలను తీసి ఒక పేపర్లో చుట్టి లోపల పెట్టుకోండి అంటూనే వాటిని చాకచక్యంగా తస్కరిస్తారని షాద్ నగర్ సీఐ విజయ్ కుమార్ మీడియాకు వివరించారు. దీనికి సంబంధించిన వీడియోను కూడా వీడియోకు విడుదల చేశారు. మహబూబ్ నగర్ వద్ద రెండు ఘటనలు చోటుచేసుకున్నాయని ఒకరి వద్ద 4 తులాలు మరో వ్యక్తుల వద్ద 2 తులాలు ఆభరణాలు కాజేశారని వారు కొంత తమిళ యాసలో తెలుగు మాట్లాడతారని ప్రజలకు వీరు ఎక్కడైనా తారసపడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని లేదా వారి నుండి అప్రమత్తంగా ఉండాలని సిఐ విజయ్ కుమార్ మీడియా ద్వారా ప్రజలకు సూచించారు.

# తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోవాలి

**షాద్ నగర్ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు పి. వెంకట్రామ్ రెడ్డి**

**రాష్ట్ర అధ్యక్షుడు కే విద్యాసాగర్ ను కలుసుకున్న ఉద్యమకారులు**

**భవిష్యత్ కార్యాచరణ కోసం చర్చలు**





రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోవాలనే నిర్ణయాన్ని అమలుపరచే విధంగా తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం కృషియాల్సిన దిశగా అవసరం ఎంతైనా ఉందని షాద్ నగర్ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు పి. వెంకట్రామ్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ లోని తెలంగాణ ఉద్యమకాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కే విద్యాసాగర్ ను ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికపై చర్చించారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో అధ్యక్షులు పి వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోవాలని, ఉద్యమకారులు స్వరాష్ట్రం కోసం తమ జీవితాలను, సమయాన్ని, ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ సాధించారని తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల సమస్యలు పరిష్కారించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన ఉద్యమకారుల చైతన్యానికి ఉద్యమకారుల సంక్షేమ సంఘం శ్రీకారం చుట్టిందని ప్రభుత్వపరంగా ఆయా సమస్యలకు పరిష్కారం సాధించుకునేందుకు పెద్ద ఎత్తున క్రిష్టియాల్సిన అవసరం ఉందన్న విషయాలను చర్చలో పెట్టినట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఉద్యమకారులకు తీవ్రమైన నిర్లక్ష్యం జరిగిందని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వమే ఉద్యమకారులను ఆదుకుంటుందన్న ధీమాను అయిన వ్యక్తం చేశారు.

# రేపు శ్రీ లక్ష్మీ బాలాజీ టౌన్ షిప్ ప్రారంభం

**ముఖ్యఅతిథిగా హాజరుకానున్న ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్, ప్రకాష్ గౌడ్**

**విశిష్ట అతిథిగా సినిమా నటి "రాశి" రాక**




శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలోని అభివృద్ధి చెందుతున్న షాద్ నగర్ పట్టణంలో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించబోతున్న "శ్రీ లక్ష్మీ బాలాజీ టౌన్‌షిప్" వెంచర్ రేపు ఆదివారం ప్రారంభం కానుంది. ఈ టౌన్‌షిప్ లో డిటిసిపి మరియు రేరా అప్రూవల్ తో పాటు, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా అన్ని ఆధునిక సౌకర్యాలతో రూపొందించబడిందనీ వెంచర్ నిర్వాహకులు పేర్కొన్నారు.ప్రాజెక్ట్‌లో విస్తృతమైన రోడ్లు, డ్రైనేజ్ సిస్టమ్, పార్కులు, అవెన్యూ ప్లాంటేషన్, క్లబ్ హౌస్, చిల్డ్రన్స్ ప్లే ఏరియా వంటి సౌకర్యాలు అందుబాటులో ఉండనున్నాయనీ, ప్రాజెక్ట్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాశ్ గౌడ్ మరియు ప్రముఖ సినీ నటి రాశి హాజరై ఈ కార్యక్రమాన్ని శోభాయమానంగా చేయనున్నారనీ వారు పేర్కొన్నారు. "షాద్ నగర్ టౌన్ లో రియల్ ఎస్టేట్ రంగంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతం. భవిష్యత్తులో మంచి రాబడి ఆశించే పెట్టుబడిదారులకు ఇది ఒక అద్భుతమైన అవకాశం" అని కంపెనీ ప్రతినిధులు మీడియాకు తెలిపారు..

# యూత్ కాంగ్రెస్ శ్రీనాథ్‌కు జన్మదిన శుభాకాంక్షలు


**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరన్న**

**ఎమ్మెల్యే ఆశీర్వాదం తీసుకున్న యువ నాయకుడు**



యూత్ కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పిప్పల్ల శ్రీనాథ్ కు జన్మ దిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే అదే విధంగా కేక్ కటింగ్ చేసి శాలువాతో సన్మానం చేయడం జరిగింది. యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది..

# పాపిరెడ్డి నగర్‌లో ప్రత్యేక పూజలు చేసిన చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** పాపిరెడ్డి నగర్ లోని రోడ్డు నంబర్ 11 సి బ్లాక్ రోడ్డులో స్థానికులు ఏర్పాటు చేసిన వినాయక మండపము వద్దకు ముఖ్య అతిథులుగా పాపి రెడ్డి నగర్ కాంటెస్టడు అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీధర్ రెడ్డి ఇతర నాయకులు వినాయక మండప పెద్దలతో కలిసి విఘ్నేశ్వర స్వామి వారి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఆ దేవ దేవుడు విఘ్నేశ్వర స్వామినీ ప్రజలు అందరు చల్లగా ఆయురారోగ్యాలతో వుండలనీ కోరుకున్నారు. సీనియర్ నాయకులు గడ్డం రాజేశ్వర రెడ్డి,దొడ్ల రామిరెడ్డి,మాయ రాజయ్య, చిట్టి రెడ్డి గోపాల్ రెడ్డి,తడికల రాజి రెడ్డి,మాయ బాలనర్సయ్య, తిరుపతి రెడ్డి,మల్లేశ్ యాదవ్,వంగూరి శరత్ రెడ్డి,మహేందర్ రెడ్డి,స్వామి,మల్ల రెడ్డి,కె వెంకట్ రెడ్డి,శ్రవణ్ గుప్త,గుమ్మాల దామోదర్ రెడ్డి,దొడ్ల సాయి రెడ్డి,రమేష్, సి వీ రమణా రెడ్డి,కూర జగదీశ్వర్,సాయి నాథ్ రెడ్డి,మహేష్,బట్టు నర్సింహ రెడ్డి,వీరచారీ,సత్యనారాయణ రెడ్డి, రవి,నరసింహ, లక్ష్మణ్,చెన్న కేశవరెడ్డి,శ్రీను మేస్త్రి,ప్రభాకర్,శ్రీకాంత్,మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
ఆదివారం, 31 ఆగస్టు 2025



# మలయాళ స్వామి ఆశ్రమ ఆస్తులను కాపాడండి

**షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే "బక్కని నర్సింలు" డిమాండ్**

**ఆర్డీవో, ఎమ్మార్వో, మున్సిపల్, పోలీస్ అధికారులకు ఫిర్యాదు**

**ఆశ్రమం ఆస్తులు అమ్మకుండా నిషేధం విధించండి**


**ఇప్పటికే అమ్మిన ఆస్తులను స్వాధీనం చేసుకోండి**

**ఆశ్రమ స్వామీజీ దయానందపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి**

**చించోడు, నందిగామ, షాద్ నగర్ తిరుమల కాలనీ ఆస్తులు ఏమయ్యాయి**

**కోట్లాది రూపాయల ఆస్తికి పేరు మార్పిడికి ఎందుకు పెట్టారు..**

**ఆశ్రమానికి వచ్చిన విరాళాలు బ్యాంకు ఖాతాల నిధులు ఏమయ్యాయి..**



ధర్మ కార్యక్రమాలు నడపాలి, అనాధలకు ఆసరా కావాలి, వారిని ఆదుకోవాలి ధర్మబద్ధంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ఆశ్రమం వెలుగొందాలని ఎందరో మహానుభావులు కృషి చేస్తే ఆశ్రమ స్వామీజీ మాత్రం స్వార్థంతో ఆస్తులను తెగ నమ్ముతూ, భవిష్యత్తులో మరిన్ని ఆశ్రమ ఆస్తులను మాయం చేసేందుకు కుట్ర పన్నుతున్నారని ఈ అక్రమాలపై సంబంధిత అధికారులు వెంటనే విచారణ జరిపాలని, ఇదివరకే అమ్మిన ఆస్తులను స్వాధీనం చేసుకోవాలని, ఇకపై భవిష్యత్తులో ఆశ్రమ ఆస్తులను విక్రయించకుండా గట్టి చర్యలు తీసుకోవాలని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని శ్రీ మలయాళ స్వామి ఆశ్రమ నిర్వాహకుడు దయానంద పై స్థానిక ఆర్డిఓ, పోలీస్, మున్సిపల్, ఎమ్మార్వో కార్యాలయాల్లో లిఖితపూర్వక ఫిర్యాదు చేసిన ప్రతులను ఆయన మీడియాకు విడుదల చేశారు. అనేక ఆధారాలతో అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగిందని బక్కని తెలిపారు. విలువైన మలయాళ స్వామి ఆశ్రమ ఆస్తులను కాపాడేందుకు అధికారులు చొరవ చూపాలని దీనిపై పూర్తిస్థాయిలో కార్యక్రమాలు రూపొందించినట్లు ఆయన తెలిపారు. మలయాళ స్వామి ఆశ్రమం కోసం దానము ఇచ్చిన భూముల విషయంలో అమ్మకాలు, కొనుగోలు చాలా నేరమని బక్కని స్పష్టం చేశారు. అమ్మిన ఆస్తులను పేరు మార్పిడి జరిగిన ఆస్తులను ఆశ్రమం పేరిట ఉన్న వాటిని మళ్ళీ వెనక్కి తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అక్రమాలకు పాల్పడిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో డిమాండ్ చేశారు. అదేవిధంగా బ్యాంకు లావాదేవీలు మరియు దానధర్మాల రూపంలో వచ్చిన డబ్బులు లెక్కలు తేల్చాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ముఖ్యంగా ఫరూక్ నగర్ మండలం చించోడు గ్రామంలో 987, 988, 1038 సర్వే నెంబర్లలో గల 7 ఎకరాల 34 భూములు ఏమయ్యాయని ఆయన ఫిర్యాదులో ప్రశ్నించారు.అదేవిధంగా నందిగామ ప్రాంతంలో సర్వేనెంబర్ 1603, 1607 లలో దానం పొందిన భూములు ఎక్కడ ఉన్నాయని పేర్కొన్నారు. అదేవిధంగా షాద్ నగర్ పట్టణంలోని తిరుమల కాలనీలో 18-62 ఇంటి ఆస్తి ఏమైందని ఇందులో పేర్కొన్నారు. అలాగే సాంబశివ కాలనీలో కోట్ల రూపాయలు దానం ఇచ్చిన పలబట్ల వజ్ర లింగం 18-521 ఆశ్రమం పేరు ఉన్న కోట్ల రూపాయల భూమిని పేరు మార్పిడికి ఎందుకోసం అర్జీ పెట్టుకున్నారని నిర్వాహకుడు దయానంద తీరుపై అధికారులకు ఫిర్యాదు చేశారు. అన్ని అక్రమాలపై సంబంధిత అధికారులు విచారణ జరపాలని ఇతనిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరారు. ఆశ్రమంలో ధర్మపరమైన కార్యక్రమాలను నడపాలని అనాధలకు ఆసరాగా అండగా నిలవాలని అనాధాలను చేరదీయాలని అనేక నిబంధనలు ఉన్నప్పటికీ వీటిని తుంగలో తొక్కి కేవలం బంధు ప్రీతితో ఆశ్రమ ఆస్తులను గోల్మాల్ చేస్తున్న వ్యవహారంపై పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు.

# కొండాపూర్, సదాశివపేట పోలీసు స్టేషన్లను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ..

**పెండింగ్ కేసులు, స్టేషన్ రికార్డుల పరిశీలన..**

**రోడ్డు అక్కిడెంట్స్, దొంగతనాలకు సంబందించి ప్రోన్ ఏరియా లను గుర్తించాలి..**

**నేరాల నియంత్రణ, నేర చేదనలో ఉపయోగపడే సిసికెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలి..**

**ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా చెరువులు, కుంటల వద్ద ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి.. ఎస్పీపరితోష్ పంకజ్**





**సంగారెడ్డి జిల్లా ఆగస్టు 30 తెలుగు వెలుగు ప్రతినిధి:** ఈ రోజు తేది: 30.08.2025 నాడు కొండాపూర్,సదాశివపేట పోలీసు స్టేషన్లను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, రికార్డుల మెయింటెనెన్స్ ను పరిశీలించారు. అనంతరం అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు, స్టేషన్ రికార్డ్లను తనిఖీ చేస్తూ.., లాంగ్ పెండింగ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ ను త్వరితగతిన పూర్తి చేయాలని, ఇన్వెస్టిగేషన్ లో ఎలాంటి సందేహాలున్న ఇన్వెస్టిగేషన్ సపోర్ట్ సెంటర్ సేవలను వినియోగించుకోవాలని ఎస్.హెచ్.ఓ కు సూచించారు. పోలీసు స్టేషన్ కు వచ్చిన వారితో మర్యాదగా మాట్లాడాలని వారిసమస్యను ఓపికగా విని సత్వర న్యాయానికి కృషి చేయాలని ఎస్.హెచ్.ఓ లకు సూచించడం జరిగింది. సమస్యలతో స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదిదారులతో మాట్లాడుతూ.. వారిసమస్యను అడిగి తెలుసుకున్నారు. బ్ల్యూ కోల్ట్స్, పెట్రోకార్ సిబ్బంది తమకు కేటాయించిన ఏరియాలో గస్తీకాస్తూ, అనుమానిత వ్యక్తుల నుండి "పాపిలోన్" డివైస్ ను వినియోగించి, ఫింగర్ ప్రింట్స్ సేకరించాలని, రౌడీ, కేడీ, సస్పెక్ట్ లను చెక్ చేయాలన్నారు. సిబ్బంది తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తిస్తూ.. ఆయా వర్టికల్ విభాగాలలో ఉత్తమ ప్రతిభ చూపి జిల్లాను ముందు వరుసలో నిలపడానికి కృషి చేయాలని అన్నారు.భారీ వర్షాల దృష్ట్యా అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, తమ ఏరియాలో గల చెరువులు, కుంటల ఆనకట్టలు ప్రమాదఅంచున ఉన్నట్లయితే ప్రమాద సూచిక బోర్డు లను ఏర్పాటు చేయాలని అన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు, ఈద్ మిలాడ్ ఉన్ నబీ పండగలు ఏకకాలంలో వస్తుండటంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన బందోబస్తు ఏర్పాట్లను చేసుకోవాలని ఎస్. హెచ్. ఓ లకు సూచనలు చేశారు. మన చుట్టూ జరుగుతున్న ఆన్లైన్ మోసాలు, బెట్టింగ్స్, బెట్టింగ్ యాప్స్, రోడ్డు ప్రమాదాల గురించి కమ్యూనిటీ పోలీసింగ్ ప్రోగ్రామ్స్ ద్వారా జిల్లా ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, నేరాల నివారణకు, జరిగిన నేరాలను చేధించడానికి కీలకంగా ఉపయోగపడే సిసి కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ.. సిసి కెమెరాల ఏర్పాటు చేసుకునే విధంగా చూడాలన్నారు.ఈ సందర్భనలో సదాశివపేట ఇన్స్పెక్టర్ డి.వెంకటేశ్, కొండాపూర్ ఇన్స్పెక్టర్ సుమన్, ఎస్ఐ సోమేశ్వరి ఉన్నారు.

# పేద విద్యార్థుల చదువు దూరం చేసే కుట్ర





**● ఇక్కడ నుండి తరలిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. ● ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ స్పష్టం.**

కొన్ని చిన్న సాకులు చూపిస్తూ కొందుర్గు మండల కేంద్రంలో ఉన్న గురుకుల బాలుర పాఠశాలను తరలించే కుట్రను మానుకోవాలని ప్రజాసంఘాలు గళమెత్తాయి. కొందుర్గు మండల కేంద్రంలో రోడ్డుకు అడ్డంగా బేటాయించి ఇక్కడ నుండి తరలించవద్దని నిరసన తెలిపారు.ఇప్పటికే విద్యలో చాలా వెనుకబడిపోయిందని, ఇక్కడి నుండి తమ ప్రాంతాలకు కాకుండా వేరే ప్రాంతాలకు తరలిస్తే పేద విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటారని విద్యార్థి సంఘాలు ఆందోళన వ్యక్తం చేశారు. నిరసన కార్యక్రమంతో ట్రాఫిక్ సమస్య తలెత్తడంతో పోలీసులు జోక్యం చేసుకొని నిరసన కార్యక్రమాన్ని అడ్డుకున్నారు. ప్రజాసంఘాల నాయకులు, విద్యాసంస్థల పట్ల ఆసక్తి కలిగిన స్థానికులు మాట్లాడుతూ ...స్వార్థపరులు సృష్టించిన చిన్న చిన్న సమస్యలను బూచిగా చూపించి గురుకుల బాలుర పాఠశాలను తరలించే ప్రయత్నం జరుగుతోంది. ఇది పేద విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసే చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు.విద్యార్థులు దూరప్రాంతాలకు వెళ్ళాల్సిన పరిస్థితి ఏర్పడితే వారి చదువుపై ప్రభావం పడుతుందని, బలహీన వర్గాల పిల్లలకు ఇది తీవ్ర అన్యాయం అవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ లక్ష్యం విద్యను అందరికీ చేరవేయడం.కానీ ఇక్కడ జరుగుతున్న ప్రయత్నాలు ఆ లక్ష్యానికి విరుద్ధంగా ఉన్నాయి. ఉన్న సౌకర్యాలను మరింత అభివృద్ధి పరచాలి కానీ పాఠశాలను తరలించడం అనవసరమని స్పష్టం చేశారు.ఈ నేపథ్యంలో ప్రజాసంఘాల ఐక్యత ఆధ్వర్యంలో రేపు కొందుర్గు మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహి ంచనున్నట్లు వెల్లడించారు. పాఠశాలను తరలించే కుట్రను తక్షణమే విరమించుకోవాలని, లేకపోతే ప్రజలు తీవ్ర ఆందోళనకు దిగాల్సి వస్తుందని హెచ్చరించారు.ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాశ్ నాయక్ మాట్లాడుతూ....గురుకుల బాలుర పాఠశాలను ఇక్కడి నుండి తరలిస్తే తీవ్ర పరిణామాలు తప్పవు. ఈ ప్రాంతం ముందే వెనుకబడింది. విద్యా వ్యవస్థలను బలోపేతం చేయాల్సిన అధికారులే, విద్యను దూరప్రాంతాలకు తరలించడం ద్వారా ప్రజలను ఇబ్బందులకు గురి చేయకూడదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజల ఆకాంక్షలు, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని గురుకుల బాలుర పాఠశాలను మండల కేంద్రంలోనే కొనసాగించాలంటూ ఏకగ్రీవంగా డిమాండ్ చేశారు. దర్శన్, నిరటి రాజు , శివ మణికంఠ, సంతోష్, ఫయాజ్, సంతోష్ నాయక్, రమేష్ శంకర్, గణేష్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలానగర్లో అన్నప్రసాద పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ కాండూరి...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలానగర్ డివిజన్ లోని పలు వినాయక మండపాలలో మాజీ కార్పొరేటర్ తాండూరి నరేంద్ర ఆచార్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మండప నిర్వాహకులు నరేంద్ర ఆచారిని చాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కమిటీ సభ్యులు బస్తీ వాసులు ఆంజనేయులు గౌడ్,సాయి గౌడ్,లచ్చా గౌడ్, రవి కృష్ణ,కోటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద నగర్ డివిజన్లో పూజలు చేసిన కార్పొరేటర్ రోజా దేవి..



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని వివేకానంద నగర్ డివిజన్ లోని మాధవరం కాలనీ సంపద ఎంక్లేవ్ అపార్ట్మెంట్, కమల ప్రసన్న నగర్ లో ఏర్పాటు చేసినటువంటి వినాయక మండపాల వద్దా కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులతో కలసి పూజలు చేసి అన్న ప్రసాద కార్యక్రమములో పాల్గొన్నారు.

## వినాయక మండపాల వద్ద పూజలు చేసిన మాజీ కార్పొరేటర్ పగడాల బాబురావు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బాలాజీ నగర్ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీల వద్ద ఏర్పాటుచేసిన వినాయక మండపాల వద్ద మాజీ కార్పొరేటర్ పగడాల బాబురావు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో నిర్వహించిన అన్న ప్రసాద కార్యక్రమంలో బాబు రావు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ బాలాజీ నగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి వెంకటేష్, నాయకులు బ్యాంకు మల్లేష్, రమణ, జశ్వంత్ ,రవీందర్ రెడ్డి, సుశీల్, భాస్కర్, లలిత భక్తులు, వినాయక కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ మున్సిపల్ పరిధిలోని రైతులు నాలాకు అడ్డుకట్ట

**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి ఆగస్టు 30:** బాబానగర్ ( రంజోల్ ) కొంతమంది రైతులు నాలాకు అడ్డుకట్ట వేసిన మట్టిని ఇరిగేషన్ అధికారులు, మండల సర్వేయర్, మునిసిపల్ సిబ్బంది తొలగించారు. నాలా నీటిని అడ్డుకట్ట వేయడంతో అండర్ పాస్ లో నీరు నిలిచి రాకపోకలకు ఇబ్బంది గా మారింది. దీంతో బాబానగర్ ప్రజలు అధికారుల వెంట ఉండి నాలా నుండి నీరు సజావుగా వెళ్లేందుకు చర్యలు తీసుకోవాలని అభ్యర్థించడంతో శనివారం నాడు నిలిచిన నీటిని ప్రధాన కాలువకు తరలించారు. ఈ కార్యక్రమం లో సర్వేయర్ శశికాంత్, ఇరిగేషన్ అధికారులు జానకిరామ్, రఘు, రంజోల్ వార్డ్ ప్రజలు పాల్గొన్నారు



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# స్వామి వివేకానంద విగ్రహ ప్రతిష్టపానకు భూమి పూజ



**తెలుగు వెలుగు ప్రతినిధి( ఏర్గట్ల, మండల)** ఏర్గట్ల మండలకేంద్రము ఏర్గట్ల లోని హైస్కూల్ లో గ్రామ యువజన సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో స్వామి వివేకానంద విగ్రహ ప్రతిష్ఠాపన భూమి పూజను ప్రధానోపాద్యాలు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, యువజన సంఘాల అధ్యక్షులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్వామి వివేకానంద స్మృతి, ఆలోచన, ఆశయాలు తెలుసుకుని ఆచారించాలన అయన చరిత్రను, గొప్పతనాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని అన్నారు. భారత దేశాన్ని ప్రేమించి భారత దేశము మళ్లీ తన ప్రాచీన ఔన్నత్యాన్ని పొందాలని ఆశించినవారిలో ముఖ్యులు స్వామి వివేకానంద. ప్రాశ్చత్య దేశాలలోకి అడుగుపెట్టిన మొదటి హిందూ సన్యాసి అని అన్నారు. హిందుత్వా బోధనలు ప్రజలకు చేశారని, భారత యువతకు దిశానిర్దేశం చేశారని, ముప్పై తొమ్మిది వయసులోనే మరణించాడని అన్నారు. 1984 సంవత్సరములో భారత ప్రభుత్వం జనవరి 12 వ తేదీన అయన జన్మదినం రోజుననే జాతీయ యువజన దినోత్సవం ప్రకటించిందని అన్నారు. గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు, క్యాషియర్, కమిటీ సభ్యులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా సిబ్బంది, గ్రామ యూత్ సంఘాలు రాయల్ గాయ్స్ యూత్,నవ చైతన్య యూత్, యువసేన యూత్ ,ఆదర్శ యూత్, సహృదయ యూత్, హిందూ పరివార్ యూత్,క్రేజీ బాయ్స్ యూత్, యంగ్ ఫైర్స్ యూత్,సూపర్ గయ్స్ యూత్, ముదిరాజ్ యూత్ , రెడ్ బుల్స్ యూత్,శివాజీ గయ్స్ యూత్,కింగ్స్ యూత్, రాయల్ ఫ్రెండ్స్ యూత్,గంగపుత్ర యూత్, రుద్రసేన యూత్,రాయల్ టైగర్స్ యూత్,కింగ్స్ యూత్ మరియు యూత్ సభ్యులు, గ్రామ ప్రజలు, తదితరులు, పాల్గొన్నారు.

# “స్ఫూర్తి” మహాసభలో ఎమ్మెల్యే “నల్లమిల్లి”,ఎంపీ పురంధేశ్వరి







**తెలుగు - వెలుగు, తూ గో జిల్లా బ్యూరో (అనపర్తి):**సంచార జాతుల వికాసం కొరకు విజయవాడలో బిజెపి ఆధ్వర్యంలో సంచార విముక్తి-అర్ధ సంచార విముక్తి దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన “స్ఫూర్తి”మహాసభలో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి పాల్గొనడం జరిగింది.అంతేకాక బిజెపి జాతీయ సహ సంఘటన ప్రధాన కార్యదర్శి శివ ప్రకాష్, ఏపీ బీజేపీ అధ్యక్షులు పివిఎన్ మాధవ్, రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ జి మహాసభలో పాల్గొనగా వివిధ ప్రాంతాల నుండి వివిధ జాతులకు చెందిన సంబంధించిన సంచాలకులు పాల్గొనడంతో పాటు వారి సాంస్కృతిక ప్రదర్శనలు ప్రదర్శించడం జరిగింది.ఇంకా కార్యక్రమంలో పలువురు బిజెపి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, బిజెపి రాష్ట్ర,జిల్లాల స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెడికవర్‌లో అరుదైన వ్యాధి నిర్ధారణ, చికిత్స విజయవంతం



**హన్మకొండ ఆగస్టు 30:** వరంగల్ మెడికవర్ ఆసుపత్రి వైద్యులు ఒక అరుదైన, ప్రాణాపాయమైన వ్యాధి హీమోఫాగోసిటిక్ లింఫోహిస్టియో సైటోసిస్ (హెచ్ ఎల్ హెచ్) ను విజయవంతంగా గుర్తించారు. ఈ కేసు ఎప్స్టీన్ -బార్ వైరస్ (ఈబివి) కారణంగా ప్రేరేపించబడింది. హెచ్ ఎల్ హెచ్ అనేది రోగ నిరోధక వ్యవస్థలో తీవ్రమైన ప్రతి చర్యతో కూడిన ప్రమాదకర పరిస్థితి. ఈబివి సోకిన తర్వాత రోగ నిరోధక కణాలు అదుపు తప్పి అధిక సైటోకైన్స్ ఉత్పత్తి చేస్తాయి. ప్రపంచ వ్యాప్తంగా ఇది చాలా అరుదుగా కనిపించే వ్యాధి, ప్రతి సంవత్సరం సుమారు మిలియన్ మందిలో 1.2 కేసులు మాత్రమే గుర్తించ బడుతున్నాయి. రోగి 26 ఏళ్ల గృహిణి, రెండు వారాలుగా తీవ్ర జ్వరం, బలహీనత, కడుపు నొప్పి, శ్వాస కోసంలో ఇబ్బందుల తో ఆసుపత్రిలో చేరారు. పరీక్షల్లో ప్లేట్లెట్లు 45,000/ మ్యూఎల్ వరకు తగ్గడం, లివర్ ఎంజైమ్స్ పెరగడం, ఫెరిటిన్ స్థాయి 2000 ఎన్ జి/ఏం ఎల్ కంటే ఎక్కువగా ఉండడం, ట్రైగ్లిజరైడ్స్: 6000 ఏంజి/ డీఎల్, ఫైబ్రినోజెన్: 120 ఏంజి/ డీఎల్, బోన్ మారో బయాప్సీ మరియు ఈబీవి ఐజిఏం పాజిటివ్ అని తేలింది. తదుపరి పరిశీలనలో ఈ కేసు ఈబివి- ట్రిగ్గర్డ్ సెకండరీ హెచ్ ఎల్ హెచ్ అని నిర్ధారించారు. వైద్య బృందం వెంటనే హెచ్ ఎల్ హెచ్ ప్రోటోకాల్ ఆధారంగా IV డెక్సా మెథాసోన్ చికిత్స ప్రారంభించి, అత్యవసర వైద్య సహాయం అందించింది. ఈ కేసు చాలా క్లిష్టమైనది. ఆలస్యమైతే ప్రాణాపాయం తప్పదు. సమయానికి నిర్ధారణ చేసి సరైన చికిత్స ఇవ్వడం వల్ల రోగిని స్థిర పరచగలిగాం అని డా. ఏ. వెంకటేశ్వర్ రావు, కన్సల్టెంట్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట అండ్ హెపటాలజిస్ట్ పేర్కొన్నారు.

# నేబూలా ఆవాస్ గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్మెంట్ వాసులకు అండగా ఉంటాం...

## ● మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్







**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ఫ్లాట్లు బుక్ చేసుకున్న 400 మందికి పొజిషన్ ఇవ్వకపోవడం విడ్డూరమని, నేబూలా ఆవాస్ గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్మెంట్ వాసులకు అండగా ఉంటామనీ మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ భరోసా ఇచ్చారు. మియాపూర్ లోని నేబూలా ఆవాస్ గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్మెంట్స్ బొల్లారం రోడ్డులో స్పెస్విక నిర్మాణ సంస్థ వారు చేపట్టిన నేబూలా ఆవాస్ గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్మెంట్స్ లో 2016 సంవత్సరంలోనే సుమారు 400 కుటుంబాలు ఫ్లాట్లు బుక్ చేసుకుని పూర్తి చెల్లింపులు చేశారు. అయితే నేటికీ వారికి పొజిషన్ ఇవ్వకపోగా, ప్రశ్నించిన బాధితులపై పెనాల్టీల పేరుతో డబ్బులు వసూలు చేస్తూ నాణ్యత లోపంతో నిర్మాణాలు చేపడుతూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ వచ్చారు.కంపెనీ ఆగడాలను తట్టుకోలేక బాధితులు నేబూలా ఆవాస్ అపార్ట్మెంట్స్ వద్ద పెద్దఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాధితుల విజ్ఞప్తిపై బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అంశాన్ని స్థానిక ఎంపీ ఈటల రాజేందర్ దృష్టికి తీసుకెళ్లారు. మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ శనివారం సాయంత్రం ఆందోళన చేస్తున్న బాధితుల దగ్గరకు విచ్చేసి నిరసనలో పాల్గొన్నారు. నిర్మాణ సంస్థ చేస్తున్న మోసపూరిత చర్యలను తక్షణమే నిలిపివేయాలని, లేదంటే బాధితులకు న్యాయం జరిగేంత వరకు తాము అండగా ఉంటూ పోరాడుతామని ఆయన స్పష్టం చేశారు.ఈ నిరసన ఫలితంగా నిర్మాణ సంస్థ ప్రతినిధులు స్పందించి సమస్యను పరిష్కరిస్తామని, కొద్ది రోజులు గడువు కావాలని కోరారు. దీనితో బాధితులకు కొంత ఊరట లభించడంతో తమ సమస్యలు తెలుసుకొని నిరసనలో పాల్గొన్నందుకు బాధిత కుటుంబాలు మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ కి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా (అర్బన్) కన్వీనర్ ఎస్ మల్లారెడ్డి, స్థానిక బిజెపి నాయకులు, నేబులా బాధితులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నాల్గవ రోజు గణపతి ఉత్సవాలు




**తెలుగు - వెలుగు, తూ గో జిల్లా బ్యూరో (అనపర్తి, రాజమహేంద్రవరం):** వినాయక చవితి ఉత్సవాలు పురస్కరించుకుని నియోజకవర్గ కేంద్రం అనపర్తి, తూర్పుగోదావరి జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో నాల్గవ రోజు శనివారం కూడా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భారతీయుల అతి ముఖ్య పండగల్లో వినాయక చవితి ఒకటి. తొమ్మిది రోజులపాటు గణపతి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించడం, భక్తులు పెద్ద ఎత్తున వినాయకుడిని దర్శించుకోవడం జరుగుతుంది.వినాయక ఆలయాలన్ని విద్యుత్ దీపాలంకరణలతో కళకళలాడుతున్నాయి.

# స్వయం కృషితో ఎదిగిన గౌతమ్ రెడ్డి: మాజీ ఎమ్మెల్యే “సత్తి”

**తెలుగు - వెలుగు, తూ గో జిల్లా బ్యూరో (అనపర్తి):** ప్రశ్నలకు సమాధానం చెప్పలేక వ్యక్తిత్వ హననానికి పాల్పడడం దిగజారుడుతనమని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి విమర్శించారు. శనివారం మాజీ ఎమ్మెల్యే సత్తి మాట్లాడుతూ మా అబ్బాయి గౌతమ్ రెడ్డి స్వయంకృషితో ఎదిగాడని తెలిపారు. డాక్టర్ గౌతమ్ రెడ్డి వ్యక్తిగత ఫోటోలను వాడి అవాకులు చవాకులు మాట్లాడించడం తగదని హితవు పలికారు.నేనడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేక క్రికెట్ బుకీలు తో సమాధానం చెప్పిస్తున్నారంటూ ఎమ్మెల్యే పై మాజీ ఎమ్మెల్యే తీవ్ర వ్యాఖ్యలు చేశారు.



# నీట మునిగిన పంటలను పరిశీలించిన బిజెపి నాయకులు



**తెలుగు వెలుగు ప్రతినిధి(ఏర్గట్ల మండలం )**ఏర్గట్ల మండలంలోని పెద్ద వాగు శివారులో గల తొర్తి గ్రామ రైతుల పంట పొలాలు నీట మునగాడంతో బిజెపి కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు తిరుపతి రెడ్డి,బిజెపి జిల్లా జనరల్ సెక్రెటరీ నిమ్మల శ్రీనివాస్ పరిశీలించి రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వెంటనే ఎకరానికి 50 వేల పంట నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేసారు వారి వెంట ఏర్గట్ల మండల బిజెపి పార్టీ ప్రెసిడెంట్ నాయకుడు గంగాధర్, రైతు సంఘం నాయకులు, రైతులు, తదితరులు, ఉన్నారు.

# కెటిఆర్ పర్యటన విజయవంతం చేయాలి

## నియోజకవర్గ సమావేశంలో రేగా పిలుపు



**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కెటిఆర్ పర్యటన ఉన్న నేపధ్యంలో నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేటలో శనివారం బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. పార్టీ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అధ్యక్షతన స్థానిక శ్రీ సత్యసాయి కల్యాణ మండపంలో జరిగిన ఈ సమావేశంలో పాల్గొన్న బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగ కాంతారావు పాల్గొని మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సెప్టెంబర్ 10,11 తేదీలలో జరగనున్న కెటిఆర్ పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ పర్యటనలో భవిష్యత్‌లో పార్టీ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించి దిశా నిర్దేశం చేయడం జరుగుతుందని కావున అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఉద్యమకారుల, మహిళా నాయకులు, యువజన నాయకులు, సోషల్ మీడియా విభాగం, మైనార్టీ నాయకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# రవాణా మంత్రిని కలిసిన ఎమ్మెల్యే జారె

## - ఆర్‌టిసి బస్టాండ్‌ల అభివృద్ధికై వినతి



**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** హైదరాబాద్ పర్యటనలో ఉన్న అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తెలంగాణ రాష్ట్ర బిసి సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను శనివారం మర్యాదపూర్వకంగా కలిసారు. మంత్రి చాంబర్‌లో కలుసుకున్న జారె అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించేందుకు గాను, నియోజకవర్గ అభివృద్ధికై వినతిపత్రాన్ని అందజేశారు. ప్రధానంగా నియోజకవర్గంలోని దమ్మపేట, మందలపల్లి బస్టాండ్‌లను ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేయాలని అలాగే అశ్వారావుపేట పట్టణంలో మినీ బస్ డిపో ను ఏర్పాటు చేసి నిధులు మంజూరి చేయాలని మంత్రిని కోరారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
ఆదివారం,
31 ఆగస్టు 2025



# వార్డుల్లో ఓట్లు స్పష్టంగా లేవు

**గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు వార్డువైస్ ఓటర్ లిస్ట్ ఇవ్వాలి**

**అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు ఉన్నవారు గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓట్లు ఉండవా**


**ఓటర్ లిస్ట్ సవరణకు సమయం ఇవ్వాలి**

**పొలిటికల్ పార్టీల సమావేశంలో షాద్ నగర్ బిఎస్పీ నేత దొడ్డి శ్రీనివాస్ డిమాండ్**



గ్రామపంచాయతీ ఎన్నికలను నిర్వహించేందుకు తయారు చేస్తున్న ఓటర్ లిస్టు సవరణ మరియు అభ్యంతరాల కొరకు ఫరూక్ నగర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి(ఎంపీడీవో) బన్సీలాల్ గారి అధ్యక్షతన నిర్వహించిన రాజకీయ పార్టీల సమావేశంలో బీఎస్పీ , కాంగ్రెస్, బిజెపి , బిఆర్ఎస్ , సిపిఎం, తెలుగుదేశం, తదితర పార్టీల ప్రతినిధులు హాజరై సమావేశంలో పాల్గొని గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఓటర్ లిస్ట్ సవరణ విషయంలో పలు సూచనలు చేశాయి, ఈ సందర్భంగా బిఎస్పి నేత దొడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు వార్డువైస్ ఓటర్ లిస్టు ఉచితంగా అందజేయాలని , వార్డుల్లో ఓట్లు స్పష్టంగా లేవని, అసెంబ్లీ ,పార్లమెంటు ఎన్నికల్లో ఓటు వేసిన వయోజనులు గ్రామపంచాయతీ ఎన్నికల్లో వారి ఓట్లు గల్లంతై అసలు ఓటు ఉందా లేదా అనే అయోమయంలో ఉన్నారని తెలిపారు, ప్రజాస్వామ్యం బలోపేతానికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరునికి ఓటు హక్కు వినియోగించుకోవాలని , ఇప్పటికి కొంత మంది 18 సంవత్సరాలు నిండిన వారికి ఓటు హక్కు కల్పించడంలో బిఎల్ఓ విఫలమయ్యారని తెలిపారు, వెలిజర్ల, కమ్మదనం గ్రామాలలో ఓటర్ల లిస్టులో గందరగోళం పరిస్థితి అయోమయంలో ఉందని, ఒక్క దగ్గర ఉండాల్సిన ఓట్లు వేరొక చోట ఓట్లు ఉన్నాయని, పక్కవార్డులో ఓటేసిన ఓటరు తన వార్డులో అభివృద్ధి చేయమని గెలిచిన పక్క వార్డు ప్రతినిధిని అడగగలరా అని ప్రశ్నించారు, అందుకు ఉదాహరణగా అధికారులకు సాక్ష్యంగా చూయిస్తూ వెలిజర్ల గ్రామపంచాయతీ ఎనిమిదో వార్డ్ లో ఉండాల్సిన ఓటర్లు పదో వార్డులోకి తప్పుగా లిస్ట్ అయ్యాయని , పదవ వార్డ్ ఓటర్ లిస్ట్ లో ఓటర్ సంఖ్య 2331 నుండి 2348 వరకు ఓటర్లందరూ గతంలో ఏడో వార్డుకు చెందినవారని, ప్రస్తుతం ఆరో వార్డులోకి వెళితే, ఆ ఓటర్లు పక్క వార్డులోకి వెళ్లకుండా, ఏకంగా రెండు వార్తలు దాటుకొని పదో వార్డులోకి ఎలా జంప్ అయ్యారో తెలియజేయాలని అధికారులను డిమాండ్ చేశారు, ఇలా తప్పుల తడకగా ఉన్న ఓటర్ లిస్ట్ ను పెట్టుకొని , ఎన్నికలు నిర్వహించడం అసాధ్యమన్నారు, పంచాయతి సెక్రటరీలను బిఎల్ఓ లను ఆయా గ్రామంలో ఉన్న ప్రజలకు తరఫున పనిచేస్తున్న రాజకీయ పార్టీల నేతలతో సమావేశం అయ్యుంటే ఈ ఓటర్ లిస్టు లో తప్పులు జరుగుండేవి కావని తెలిపారు, ఇప్పటికైనా ఓటర్ లిస్టును సరిచేసి, గ్రామపంచాయతీ ఎన్నికలు సజావుగా జరగడానికి ఓటర్ల సవరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని కోరారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చల్ల శ్రీకాంత్ రెడ్డి, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు దొడల వెంకటేష్ యాదవ్, సిపిఎం పార్టీ నాయకులు శీను నాయక్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాట్లవత్ లక్ష్మణ్ నాయక్, బిఎస్పీ ఫరూక్ నగర్ మండల అధ్యక్షులు శివగల ఆంజనేయులు, తెలుగుదేశం పార్టీ నాయకులు చల్ల వెంకటేశ్వర్ రెడ్డి, ఎంపీఓ జయంత్ రెడ్డి, సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వారసుల పై విమర్శల టార్గెట్ - తారా స్థాయిలో వ్యక్తి గత విమర్శలు





**తెలుగు-వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి)(స్పెషల్ న్యూస్):** అనపర్తి రాజకీయాలు కొత్త పుంతలు తొక్కుతోంది.2014 నుండి 2019 వరకు అప్పటి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అప్పటి ప్రతిపక్ష నేత డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి మధ్య రాజకీయ విమర్శలు మొదలయ్యాయి .తర్వాతర్వాత అవి వ్యక్తి గత విమర్శలకు దారితీసింది.ఇంత హెూరాహెూరీగా సాగిన విమర్శల యుద్ధం రానురానూ భార్యల పై విమర్శలు చేసుకునే స్థాయికి చేరుకున్న సంగతి విదితమే.దీంతో విమర్శలు అనపర్తి నియోజకవర్గంలో తారా స్థాయికి చేరాయి.కాలం ఎప్పుడూ ఒక విధంగానే ఒకరికి అనుకూలంగానే సాగదు అనే ఉదాహరణకు తగ్గట్టుగా 2019 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అప్పటి వరకూ ప్రతిపక్ష పార్టీలో ఉన్న సూర్యనారాయణ రెడ్డి ఎమ్మెల్యే గా గెలవడం చకచకా జరిగిపోయింది.కొంత గ్యాప్ తర్వాత మళ్ళీ మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్య నారాయణ రెడ్డి మధ్య విమర్శలకు హద్దూ అదుపు లేకుండా అనేక విమర్శలు ఇద్దరి మధ్య చోటు చేసుకోవడంతో తమ భార్యలను సైతం రాజకీయాల్లోకి లాగి విమర్శలు చేసుకోవడం జరిగింది. దీంతో అనపర్తి రాజకీయ చరిత్రలో విమర్శలు సంచలనానికి దారితీసాయి. ఈ అవినీతి విమర్శలు కాస్త బిక్కవోలు లక్ష్మీ గణపతి ఆలయంలో సత్య ప్రమాణం చేయడం వరకు వెళ్లడంతో రాష్ట్ర రాజకీయాలను ఒక కుదుపు కుదిపేసింది అనడంలో ఎటువంటి సందేహమూ, ఆశ్చర్యం లేదు.మనం ముందు అనుకున్నట్టుగానే కాలమంతా ఒక్కరిదే కాదన్నట్టు మళ్లీ 2024లో ప్రతిపక్షంలో ఉన్న మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అనివార్య కారణాలతో బిజెపి తరఫున పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలవడం ఎమ్మెల్యేగా ఉన్న డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఓడిపోవడంతో మాజీ ఎమ్మెల్యే కావడం జరిగింది.ఇదంతా రాజకీయాల్లో సర్వసాధారణమే.కానీ మళ్లీ మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మధ్య వ్యక్తిగత విమర్శలతో పాటు ఇప్పుడు వారసులు, టిడిపి యువ నేత నల్లమిల్లి మనోజ్ రెడ్డి (ఎమ్మెల్యే కుమారుడు), డాక్టర్ సత్తి గౌతమ్ రెడ్డి (రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు) (మాజీ ఎమ్మెల్యే కుమారుడు)పై రెండు పార్టీలు విమర్శలు చేసుకోవడం అనపర్తి రాజకీయం మరింత ఆసక్తి,దుమారం రేకెత్తిస్తుంది. ఇప్పుడు వారసులపై ఒకింత ఆసక్తి కలిగించే విధంగానే విమర్శలు చేసుకోవడం వ్యక్తిగత విషయాలు ఎత్తుకోవడం ఇప్పుడు సంచలనం సృష్టిస్తున్నాయి అనడంలో ఎటువంటి సందేహమూ లేదని నియోజకవర్గంలో గుసగుసలు చక్కర్లు కొడుతున్నాయి.

# నిఘా వ్యవస్థతో సురక్షితం: శంషాబాద్ డిసిపి రాజేష్



**రూ. 3.50 లక్షల విలువైన సిసి కెమెరాలను ప్రారంభించిన పోలీసులు**

**నిఘా నీడలో కంసాన్ పల్లి**


**గ్రామంలో అక్రమాలు అరికట్టడమే లక్ష్యం: మాజీ ఎంపీపీ నరేందర్ రెడ్డి**

**కార్యక్రమానికి హాజరైన ఏసీపి లక్ష్మీనారాయణ, సిఐ విజయ్ కుమార్, రూరల్ సీఐ నర్సయ్య**



సొంత ఖర్చులతో దాదాపు 3 లక్షల 50వేలు రూపాయలతో తన సొంత గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన ఫరూక్ నగర్ మాజీ వైస్ ఎంపీపీ నరేందర్ రెడ్డి సామాజిక సేవలను పోలీస్ శాఖ అభినందించింది. శనివారం మండలంలోని కంసాన్ పల్లి గ్రామానికి పండుగ రోజుగా చెప్పుకోవచ్చనీ డిసిపి రాజేష్ తెలిపారు. షాద్ నగర్ నియోజక వర్గం గ్రామాలలో ఏ నాయకుడు చేయనటువంటి సాహసం కంసాన్పల్లి ముద్దుబిడ్డ బసిరెడ్డి నరేందర్ రెడ్డి చేయడం శుభసూచకం అని పలువురు కొనియారు. గ్రామంలో సొంత ఖర్చులతో దాదాపుగా 3,50,000 రూపాయల వరకు నిధులు వెచ్చించి గ్రామం మొత్తంలో 32 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం కాకుండా దాని పూర్తి బాధ్యత తానే ముందుండి చూసుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది. అధికారం లేకపోయినా గ్రామం మీద మమకారంతో ఎంతటి అభివృద్ధికైనా వెనకాడకుండా గ్రామ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళ్తూ గ్రామాన్ని షాద్ నగర్ నియోజకవర్గంలో కంసాన్పల్లి గ్రామాన్ని ముందు ఉంచడం జరుగుతుంది కాబట్టి ఇట్లాంటి నాయకుడు దొరకడం కంసాన్పల్లి గ్రామం చేసుకున్నటువంటి అదృష్టంగా చెప్పుకోవచ్చు ఈ యొక్క సీసీ కెమెరాలు ఓపెన్ చేయడానికి ముఖ్యఅతిథిగా డిసిపి రాజేష్ విచ్చేయడం జరిగింది. రాజేశ్ మాట్లాడుతూ కంసాన్పల్లి గ్రామంలో ఇకపై ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అక్రమాలు దోపిడీలని అరికట్టే విధంగా పోలీసు వాళ్లకు సహకరిస్తూ తన సొంత నిధులతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించిన నరేందర్ రెడ్డి గారిని అభినందించడం జరిగింది. అలాగే గ్రామ ప్రజలకు యువకులకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో షాద్నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ, సిఐ విజయ్, రూరల్ సీఐ నర్సయ్య, ఎస్సై శరత్, పెద్దలు శేఖర్, రాములు నాయక్, వహాబ్, వార్డు మెంబర్లు బాలవర్ధన్ రెడ్డి , చింతకింది నర్సింలు, వెంకటయ్య, యాదయ్య, తుపాకుల తిరుపతయ్య, కాకరజాల మల్లేష్, బాల్రాజ్, రామకృష్ణారెడ్డి, ప్రవీణ్, ప్రశాంత్ రెడ్డి, తోట రమేష్, రామస్వామి, విజయ్, అజయ్, సాయి, చెన్నయ్య ,కారోబార్ నరసింహులు, కాకజాల కృష్ణయ్య, జి నర్సింలు ,బి రాజు, ఆవ వెంకటేష్, యాదయ్య, అంజయ్య ,చంద్రశేఖర్, నర్సింలు గౌడ్ ,ఎం చెన్నయ్య, బైండ్ల శివ, మిద్దె కృష్ణయ్య, జి రాజు, ఏ నర్సింలు, డాక్టర్ యాదయ్య, డాక్టర్ రవి తదితరులు పాల్గొన్నారు..

# విఘ్నాలను తొలగించి విజయమార్గం చూపే దేవుడు విగ్నేశ్వరుడు: వడ్డేపల్లి రాజేశ్వరరావు





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** మేడ్చల్ మల్కాజ్గిరి (అర్బన్) జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు చంద్రప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణేష్ మహారాజ్ నిమజ్జనోత్సవానికి బయలుదేరిన సందర్భంగా వారి ఆహ్వానం మేరకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ముందుగా గణనాథుని దర్శించుకుని, పూజ కార్యక్రమాలలో పాల్గొన్న అనంతరం, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ “గణపయ్య అనేది విఘ్నాలను తొలగించి విజయమార్గం చూపించే దేవుడని ప్రతి సంవత్సరం జరిగే గణేశ్ ఉత్సవాలు సామాజిక ఐక్యత, సాంస్కృతిక చైతన్యానికి ప్రతీకలు అన్నారు. యువత ఇలాంటి భక్తి కార్యక్రమాలలో పాల్గొని సమాజానికి సేవ చేయాలని పిలుపునిచ్చారు.

# మాజీ మంత్రి జహీరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఏ చంద్రశేఖర్‌కు గౌడ సంఘం నాయకుల సన్మానం



**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి ఆగస్టు 30:** శనివారం మధ్యాహ్నం జహీరాబాద్ పార్టీ క్యాంపు కార్యాలయంలో జహీరాబాద్ నియోజకవర్గం చెందిన పలువురు గౌడ సంఘం నాయకులు మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్ కు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కండెం నర్సింలు, గౌడ సంఘం అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్ ,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నరేష్ గౌడ్,మురళి కృష్ణ గౌడ్,విట్టల్ గౌడ్ శ్రీనివాస్ గౌడ్,రంగయ్య గౌడ్,లక్ష్మయ్య,వాసు గౌడ్, మధుశేఖర్ గౌడ్ రాజు గౌడ్ అశోక్ గౌడ్,శేఖర్ గౌడ్, నందు గౌడ్,కంది శ్రీనివాస్ గౌడ్, బక్కయ్య గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# అల్గోల్ రోడ్డు మరమ్మత్తు పనులు ప్రారంభం

**● మరమ్మత్తుల కొరకు కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేట్ చైర్మన్ యన్.గిరిధర్‌రెడ్డి ● తక్షణమే రోడ్డు మరమ్మత్తు పనులు ప్రారంభం.**



**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి ఆగస్టు 30 :** జహీరాబాద్ బై పాస్ అల్గోల్ చౌరస్తా నుండి అల్లానా కర్మాగారం మీదుగా పాడై ఉన్న ప్రధాన రహదారిని శుక్రవారం రోజున తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి పరిశీలించారు.గుంతలతో ఉన్న రహదారిని చూసి వెంటనే ఆర్ అండ్ బి %ాజ% తో మాట్లాడి వెంటనే మరమ్మతుల పనులు చేపట్టాలని ఆదేశించడంతో మరమ్మతుల పనులు శనివారం ప్రారంభమయ్యాయి.ఇట్టి మరమ్మతుల కోరకు కృషి చేసిన తెలంగాణ సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్‌రెడ్డి కి స్థానికలు కృతజ్ఞతలు తెలయజేశారు.తక్షణమే రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభం కావడం పట్ల స్థానికులు,ప్రయాణికులు సంతోష వ్యక్తం చేశారు.



ఆదివారం,
31 ఆగస్టు 2025

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# మోట్నూతల పల్లిలో ఘనంగా గణేష్ ఉత్సవాలు



**పులివెందుల రూరల్ ఆగస్టు 30:-** మోట్నూతల పల్లి లో పెద్దల,అందరి సహాయసహకారాలతో గణేష్ మహారాజ్ నవరాత్రి ఉస్తావాలలో బాగంగా 3 రోజులపాటుగణేసుమహారాజ్ సన్నిధిలో అత్యంత భక్తిశ్రద్దలతో, ఉరకలు వేసే ఉత్సాహంతో, "బోలో గణేష్ మహారాజ్ కి జై", "గణపతి బొప్ప మూరియా" అంటూ చిందులతో,పసందైన నైవేద్యాలను సమర్పిస్తూ దీప, దూప, కర్పూరహారతులతో, కుంకుమ, చందన, తంబులాలతో గణనాయకుని ఆరాదించి చల్లని ఏటినీటిలో నిమజ్జనం చేయడం జరిగింది. ఉత్సవ కమిటీ కి సహకరించిన మోటునూతలపల్లి గ్రామ ప్రజలకు పేరు పేరు కమిటీ వారి ధన్యవాదములు అని అన్నారు ముఖ్యంగా చిన్నపిల్లల యొక్కడ్రమ్స్ వాద్యాలు ఆటపాటలు చాలా అలరించాయి అని అన్నారు ఉదయం పూజ మంత్యోచ్చారనతో విగ్రహానికి ఉధ్వాసన చేయడం అరిగిందిమధ్యాహ్నం 2 గంటల సమయంలో "ఉట్టికొట్టుట" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్త్రీ, పురుషులు విడి విడి గా పాల్గొనడం జరిగింది.అనంతరం లడ్డువేళం పాట నిర్వహించారు. కమిటీ పాట 1రూ మొదలుపెట్టారు.గ్రామ ప్రజలు అంచలంచలుగా వేలంపాట పాడారు. చివరికి గండి. అర్జున్ యాదవ్ వేలంపాటలో 22000 ? లకు లడ్డు ప్రసాదాన్ని దక్కించుకున్నారు. ఈ మొత్తం రేపటి సంవత్సరం పండుగకు 10 రోజులు ముందు కమిటీకి అందజేయాలనీ గ్రామప్రజలు నిర్ణయించారు అదేవిధంగా పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# నవంబర్ లోపు కమాండ్ కంట్రోల్ సెంటర్ పనులు పూర్తి కావాలి

**• స్మార్ట్ సిటీ ఎం.డి., కమిషనర్ ఎన్.మౌర్య**




**తిరుపతి ఆగస్ట్ 30:-**నవంబర్ నెలలోపు ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ పనులను పూర్తిస్థాయిలో అందుబాటులోనికి తీసుకురా వాలని స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. తిరుపతి స్మార్ట్ సిటీ మిషన్ ద్వారా చేపట్టిన ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ పనుల పురోగతిపై శనివారం మేనేజింగ్ డైరెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలోని అన్ని ప్రధాన ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. సెప్టెంబర్ చివరిలోపు తాత్కాలిక కమాండ్ కంట్రోల్ సెంటర్ పనులు పూర్తి కావాలని సంబంధిత ఏజెన్సీ అధికారులను ఆదేశించారు. అక్టోబర్ రెండవ వారంలో గో లైవ్ ప్రారంభం కావాలని, నవంబర్ నెలాఖరుకు అన్ని పనులు పూర్తి చేసి, అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించినారు. ఈ సమీక్షా సమావేశం సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, ఈ.ఈ. రవి, డి.ఈ. రాజు, మరియు ఏజెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# వెంకటాపురం గ్రామంలో కౌన్సిలర్ ఆలమూరి విజయకుమార్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**పులివెందుల ఆగస్ట్ 30:-** వినాయక చవితి సందర్భంగా పులివెందులలో అంగరంగ వైభవంగా నవరాత్రులను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా పలు వినాయక చవితి మండపాల దగ్గర భోజనం సౌకర్యాలను కల్పించారు. ఈనేపథ్యంలోనే వెంకటాపురం గ్రామంలోని మహాగణపతి మండపం దగ్గర 14 కౌన్సిలర్ ఆలమూరి విజయకుమార్ నాయుడు .. పసందైన రుచికరమైన అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు .. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున గ్రామ ప్రజలతోపాటు పక్క గ్రామాల నుంచి భక్తులు వచ్చి అన్న ప్రసాదాలను స్వీకరించారు భోజన కార్యక్రమం అనంతరం రుచికరమైన పలు రకాల రుచులతో కూడిన వంటకాలు బాగున్నాయి అన్నారు

# రాగి చెట్టు వేప చెట్టులకు కళ్యాణం

**• అన్నదాన కార్యక్రమంలో వైయస్ మనోహర్ రెడ్డి**

**పులివెందుల ఆగస్ట్ 30:-**పులివెందుల పట్టణంలోని స్థానిక గాడి చర్ల వారి వీధిలో వెలసిన రాగి చెట్టు వేప చెట్టు లకు శనివారం కళ్యాణం నిర్వహించారు. ఎడాల సుబ్రహ్మణ్యం దంపతుల, భక్తుల ఆధ్వర్యంలో నిర్వహించిన కళ్యాణాన్ని అర్చకులు కృష్ణ రాజేష్ శర్మ శాస్త్రయుక్తంగా నిర్వహించారు. మునిసిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, అంకాలమ్మ ఆలయ చైర్మన్ నాగేంద్రప్రసాద్ లు హాజరై కళ్యాణాన్ని తిలకించారు. అనంతరం అర్చకులు వారిని శాలువాలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం వినాయకుని మండపంలో అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. వరసిద్ధి వినాయక భక్తమండలి, యువజన మండలి సభ్యులు పాల్గొన్నారు.



# చట్టాలపై పూర్తిస్థాయిలో అవగాహనాలు కలిగి ఉండాలి

**న్యూ మాడ్యూల్ లీగల్ సర్వీసెస్ క్యాంప్"**




**కర్నూలు ఆగస్టు 30:-** చట్టాలపై పూర్తిస్థాయిలో అవగాహనాలు కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి అన్నారు. శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల మేరకు, జి. కబర్ధి, అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కర్నూలు వారి సూచనల మేరకు బి. లీలా వెంకట శేషాద్రి, సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, ఓర్వకల్ పొదుపు భవన్లో నల్సా పథకములపై "న్యూ మాడ్యూల్ లీగల్ సర్వీసెస్ క్యాంపు" నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న అఘాయిత్యాలు, ఆకృత్యాలు, బాల్యవివాహాలు, దళిత గిరిజనులపై అత్యాచారాలు, కుల దూషనలు, దాడులను అరికట్టాలంటే చట్టాలపై అవగాహన పెంచుకోవాలని కోరారు. బాల్య వివాహాలు జరగకుండా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. బాల్య వివాహాలు చేస్తే తల్లిదండ్రులపై, ప్రోత్సాహకులపై కేసులు నమోదు చేస్తామన్నారు. నల్సా( గిరిజన హక్కుల రక్షణ మరియు అమలు) పథకం, 2015,నల్సా (సంవాద్-అట్టడుగు వర్గాలకు చెందిన, బలహీన వర్గాలకు చెందిన సంచార తెగలకు న్యాయం పొందే అవకాశాన్ని బలోపేతం చేయడం)పథకం, 2025, నల్సా (ఆశా-పిల్లల కోసం పిల్లల-స్నేహపూర్వక చట్టపరమైన సేవలు-బాల్య వివాహలను నిర్మూలించడం-2025 , నల్సా (జాగృతి - గ్రాస్ రూట్స్ సమాచారం మరియు పారదర్శకత చొరవ కోసం న్యాయం అవగాహన) పథకం 2025 లను వివరించారు.ఉచిత న్యాయ సహాయము, విద్యాహక్కు, 1098 హెల్ప్ లైన్, మహిళా హెల్ప్ లైన్ నంబర్ 181, న్యాయ సహాయం కోసం హెల్ప్‌లైన్ - 15100, చైల్డ్ లైన్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, దివ్యాంగజన్ హెల్ప్ లైన్ నెంబర్ 14456 మొదలు అంశాలను తెలియజేశారు. గౌరవ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కర్నూలు వారు,డిస్టిక్ ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ వారు, వైద్య ఆరోగ్యశాఖ వారు, కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ వారు స్టాల్స్ లను ఏర్పాటు చేయడం జరిగినది. స్టాల్ ల ప్రాముఖ్యతను తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ పి. నిర్మల, సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ బి. రాధిక, అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ హుస్సేనయ్య, సీనియర్ న్యాయవాది జయరాజ్,మానసిక నిపుణులు డాక్టర్ సుమంత్, డిస్ట్రిక్ట్ ఇమ్యూనైజేషన్ ఆఫీసర్ నాగప్రసాద్, ఓర్వకల్ ఎంపీడీవో శ్రీనివాసులు , ఓర్వకల్ డిప్యూటీ తసీల్దార్ సతీష్ , ఓర్వకల్ యస్ ఐ సునీల్ కుమార్, ఓర్వకల్ మండల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఓంకార్ యాదవ్,డిస్ట్రిక్ట్ చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ శారద, కర్నూలు ఐసిడిఎస్ సిడిపిఓ అనురాధ, నన్నూరు హెల్త్ సెంటర్ డాక్టర్ కరుణ, ఓర్వకల్ ఏపి ఎమ్ లు శ్రీనివాసులు వెంకటరామిరెడ్డి, పురోహితులు పాస్టర్లు, కాజీలు మరియు వెలుగు,అంగన్వాడీ కార్యకర్తలు,ఆశ వర్కర్లు, సచివాలయం మహిళా పోలీసులు, మహిళలు పాల్గొన్నారు.

# క్షయవ్యాధి నివారణ మన అందరి బాధ్యత



**వైద్యాధికారి రాహుల్ టీబీ సీనియర్ సూపర్వైజర్ కరీముల్లా**

**ప్యాపిలి, ఆగస్ట్ 30:** క్షయవ్యాధి నివారణ మన అందరి బాధ్యత అని వైద్యాధికారి రాహుల్, టీబి సీనియర్ సూపర్వైజర్ కరీముల్లా అన్నారు.స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల మరియు జూనియర్ కళాశాల నందు టి.బి.ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి, విద్యార్థినిలు, క్షయ వ్యాధి పట్ల శ్రద్ధ వహించాలన్నారు. టి. బి. వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స చేయడం, క్షయ వ్యాధి వ్యాప్తిని నిరోధించడం, క్షయ




వ్యాధి వలన కలిగే మరణాలను తగ్గించడం, భారతదేశంలో క్షయ వ్యాధిని నిర్మూలించడం లక్ష్యంగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి అని తెలిపారు.టీబీ ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తోందని, ఈ చిన్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లినప్పటికీ దానిపై నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. వారానికి మించి దగ్గు, ఆయాసం, నీరసం ఉండే ప్రతీ ఒక్కరు టీబీ పరీక్ష చేయించుకోవాలన్నారు. టీబీని ముందస్తుగా గుర్తించి ఏడాది పాటు మందులు వాడితే అది పూర్తిగా తగ్గే అవకాశం ఉందన్నారు. కానీ చాలా మంది సగం వరకు మాత్రమే మందులు వాడుతున్నారని, అలాంటి వారికి మళ్లీ వచ్చే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో టీబీ మందులు ఉచితంగా ఇస్తున్నారని, దీంతో పాటు పౌష్టికాహారం తీసుకునేందుకు ప్రతీ నెల రూ.1000 ప్రభుత్వం ఇస్తుందన్నారు. అంతకుముందు టీబీపై ప్రజలను చైతన్యవంతులను చేసేందుకు కృషి చేద్దామన్నారుఈ కార్యక్రమంలో సీనియర్ ల్యాబ్ సూపర్వైజర్ ఉపేంద్ర , ప్రిన్సిపల్ ప్రియాంక సిబ్బంది,జూనియర్ కళాశాల సిబ్బంది, ఆరోగ్య శాఖ ఏఎన్ఎం రామా దేవి, ఆశాలు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం

**• బిజెపి పరకాల పట్టణ శాఖ అధ్యక్షులు గాజుల నిరంజన్**

**పరకాల, ఆగస్ట్ 30:** భారతీయ జనతా పార్టీ పరకాల పట్టణ శాఖ అధ్యక్షులు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో పాత ఏటీఎం సెంటర్ వద్ద కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. గురువారం రోజున బీహార్ యాత్రలో సభా వేదికపై నుంచి ప్రధాని నరేంద్ర మోడీ మాతృమూర్తిని దూషించడంపై బిజెపి మండిపడింది. ఈ సందర్భంగా నిరంజన్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ప్రపంచవ్యాప్తంగా వస్తున్న ఆదరణను జీర్ణించుకోలేని కాంగ్రెస్ పార్టీ దిగజారుడు మాటలు




మాట్లాడుతుందన్నారు. బీహార్ ఎన్నికలలో ఓడిపోతున్నామని భయంతో మోడీ తల్లిపై దూషణ నేపథ్యంలో రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ రాజకీయాలు అట్టడుగు స్థాయికి పడిపోయాయని అన్నారు. ఒక పేద తల్లి కుమారుడు 11 ఏళ్లుగా ప్రధాని పీఠంపై ఉండడాన్ని కాంగ్రెస్ జీర్ణం చేసుకోలేక పోతుందన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ ప్రధాన కార్యదర్శి సంఘ పురుషోత్తం, పరకాల రూరల్ అధ్యక్షులు కాసగాని రాజ్ కుమార్, నాయకులు కుక్కల విజయ్ కుమార్, మారేడుగొండ భాస్కరాచారి, పల్లెబోయిన రామన్న, పావు శెట్టి శ్రీనివాస్, నాగెల్లి రంజిత్, దార్న సునీల్, ఆకుల రాంబాబు, గోనెల నరసింహ, నాగరాజు,కక్కు రాజు, సారంగ నరేష్, సాదా మధుకర్, గాజుల రంజిత్, దామసతీష్, జన గాని రాజు, రాజేందర్ పాల్గొన్నారు.

# చెరువును తలపిస్తున్న అడవి రంగాపురం గ్రామం

**- రోడ్లపై బురద నీరు నిలిచినా.. పట్టించుకోని అధికారులు**

**- ఎంసిపిఐ (యు) దుగ్గొండి మండల కార్యదర్శి సింగతి మల్లికార్జున్**

**నర్సంపేట, ఆగస్ట్ 30:** అధిక వర్షాల కారణంగా దుగ్గొండి మండలంలోని అడవిరంగాపురం గ్రామంలో గ్రామ ప్రధాన వీధులలో నీరు నిలిచి ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతుందని, తద్వారా దోమలు ఇతర క్రిమి కీటకాలు విపరీతంగా పెరిగి గ్రామంలోని ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురి అవుతున్నారని ఎంసిపిఐ(యు) దుగ్గొండి మండల కార్యదర్శి కామ్రేడ్ సింగతి మల్లికార్జున్ అన్నారు. శనివారం ఎంసిపిఐ (యు) బృందం గ్రామ సస్యలను అడిగి తెలుసుకోవడానికి గ్రామంలో సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి సింగతి మల్లికార్జున్ మాట్లాడుతూ. గ్రామంలోని నిలువ నీడలేని పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, అర్హులందరికీ కొత్త పెన్షన్లను నేటి వరకు మంజూరు చేయకపోవడం బాధాకరమని, వారిని మండల వ్యాప్తంగా దరఖాస్తు చేసుకున్న వృద్ధులకు, వికలాంగులకు వెంటనే మంజూరు చేయాలని అన్నారు. గ్రామంలో పరిశుభ్రత లోపించిందని, గ్రామంలో చెత్త చెదారం పేరుకుపోయిందని, కనీసం బ్లీచింగ్ పౌడర్ ను కూడా ఫాగింగ్ చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను చెప్పుకోవడానికి కనీసం గ్రామ కార్యదర్శి కూడా అందుబాటులో ఉండడం లేదని, ఇది బాధ్యత రాహిత్యమని అన్నారు.



వెంటనే సంబంధిత అధికారులు స్పందించి, తగినన్ని నిధులను తక్షణమే మంజూరు చేసి గ్రామంలో డ్రైనేజీ సిస్టమును ఏర్పాటు చేయాలని, గ్రామంలో రోడ్లకు ఇరువైపులా మరియు ఇండ్లలోని బావులలో బ్లీచింగ్ పౌడర్ను చల్లించాలని, రోడ్లపై నీరు బురద నిలవకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బుడిమే సురేందర్, కుమారస్వామి, గాంధీ, ఓంకార్, సతీష్,సింగతి కిరణ్, అంకటి రణధీర్ తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
ఆదివారం,
31 ఆగస్టు 2025



# అధికారులు అంకిత భావంతో పనిచేయాలి

**● వైఎస్ఆర్ కడప జిల్లా కలెక్టర్ డా శ్రీధర్ చెరుకూరి ● జెడ్పి చైర్మన్ రాంగోవింద రెడ్డి అధ్యక్షతన వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాల ఉమ్మడి జడ్పి సర్వసభ్య సమావేశం**




**కడప ఆగస్టు 30 :-** ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని అభివృద్ధి కార్యక్రమాలను కార్యదీక్షతో, అంకిత భావంతో పూర్చి చేసి.. ప్రజలకు ఎలాంటి కొరత లేకుండా చూడాలని.. వైఎస్ఆర్ కడప జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. శనివారం ఉదయం స్థానిక జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో.. జెడ్పి చైర్మన్ రాంగోవిందరెడ్డి అధ్యక్షతన వైఎస్ఆర్ కడప, అన్నమయ్య ఉమ్మడి జిల్లాల జడ్పి సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సర్వసభ్య సమావేశానికి.. వైఎస్ఆర్ జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు, రాష్ట్ర ప్రభుత్వ విప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే సి. ఆదినారాయణ రెడ్డి, జెడ్పి సీఈవో ఓబులమ్మ, ఎమ్మెల్సీలు రాంగోపాల్ రెడ్డి, పి. రామసుబ్బా రెడ్డి, రామచంద్రా రెడ్డి, కమలాపురం, ప్రొద్దుటూరు ఎమ్మెల్యేలు కృష్ణ చైతన్య రెడ్డి, నంద్యాల వరదరాజుల రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ జయప్రకాష్, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు. కార్యక్రమంలో ముందుగా.. పులివెందుల, ఒంటిమిట్ట నూతన జెడ్పిటిసీ సభ్యులుగా ఎన్నికైన మారెడ్డి లతారెడ్డి, అద్దలూరు ముద్దు కృష్ణారెడ్డి లు ప్రమాణ స్వీకారం చేశారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అన్ని విధాలా మంచి చేసేందుకే అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. ప్రజలకు సంతృప్తి కరమైన కనీస, మౌలిక సదుపాయాలను కల్పించే దిశగా సమస్యలు లేని జిల్లాగా తీర్చిద్దేందుకు జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు కృషి చేయాలన్నారు. ఇప్పటి వరకు చేపట్టిన అన్ని అభివృద్ధి పలనులను, గతంలో చేపట్టి ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న పనులను కుడా ప్రణాళిక ప్రకారం పూర్తిచేసేలా చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. అలాగే ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో అధికారులతో పాటు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో పనిచేయాలన్నారు. జిల్లాలో ఎలాంటి ఎరువుల కొరత లేదని ఖరీఫ్ ప్రారంభంలోనే 12 వేల మెట్రిక్ టన్నులు పంపిణీ చేసామన్నారు. ఇంకనూ సీజన్ అవసరానికి సరిపడా ఇండెంట్ పెట్టడం జరిగిందన్నారు. ఆర్.ఎస్.కే. లు, డీలర్ల వద్ద యూరియా అందుబాటులో ఉంది. విడతల వారీగా పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. జిల్లా ఆర్,బి సంబంధిత శాఖలలో ప్రభుత్వ ధనాన్ని అక్రమంగా సొంతానికి వాడుకుంటున్నట్లు ఆరోపణలు వచ్చిన అధికారులపై కచ్చితంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వికలాంగ పెన్షన్లలో అనర్హులకు తొలగించే ప్రక్రియలో.. సదరం బోర్డు ద్వారా రీ వెరిఫికేషన్ చేపట్టి నిజంగా అర్హతలు ఉన్న వారికి న్యాయం జరిగేలా చేస్తామన్నారు. నిజంగా అర్హతలు ఉండి నష్టపోతున్నాము అని భావించేవారు.. చాలామంది అప్పీలు వేయడం జరిగిందని.. విచారణ పూర్తి అయ్యేవరకు పెన్షన్ అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. సర్వసభ్య సమావేశంలో సభ్యులు లేవనెత్తిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. సర్వసభ సమావేశంలో సభ్యులు లేవనెత్తిన అంశాలను.. పరిశీలించి వచ్చే సమావేశం నాటికి అన్ని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. జిల్లా యంత్రాంగం, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి వైఎస్సార్ కడప జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు. అంతకుముందు అజెండా అంశాల వారీగా వివిధ శాఖల అధికారులు ప్రగతి నివేదికను సమర్పించగా.. పలువురు సభ్యులు లేవనెత్తిన అంశాలపై అధికారులు సమాధానాలిచ్చారుచక్రాయపేట మండలంలో వర్షపాతం తక్కువగా ఉందని, కరువు మండలంగా ప్రకటించాలని, ఈ ప్రాంతంలో పంటలకు యూరియా అవసరం. చాలా ఉందని, వెంటనే పంపిణీ చేయాలని.. ఆ మండల జడ్పిటిసి సంభ్యులు కోరారు. కాంట్రాక్టర్లు చేసిన పనులకు బిల్లు అందక నానా అవస్థలు పడుతున్నారని.. ప్రభుత్వం నుండి బిల్లులు విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని పలువురు జెడ్పిటిసీ సభ్యులు సభాధ్యక్షుల దృష్టికి తీసుకువచ్చారు. జాయింట్ ఎల్.పి.ఎం. రికార్డుల విషయంలో రెవెన్యూ వారి తప్పిదాల వల్ల చాలా మంది రైతు కుటుంబాలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను కోల్పోతున్నారని.. ఈ విషయంపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కు తెలియజేసారు. జెడ్పి చైర్మన్ రామ్ గోవింద్ రెడ్డి అలాగే.. ఎకరాకు ప్రభుత్వం అందిస్తున్న 100 కేజీల సబ్సిడీ యూరియా ఏ మాత్రం సరిపోవడం లేదని.. 200 కేజీల యూరియా సరఫరా చేయాలని.. సభా ముఖంగా తెలిపారు. ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలోని ఆర్బికే ఫెసిలిటేషన్ సెంటర్ కు ఇప్పటికీ పాత బోర్డుతోనే.. వైఎస్ఆర్ ఆర్బికే ఫెసిలిటేషన్ సెంటర్ అని.. వుండడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ రామ చంద్రారెడ్డి మాట్లాడుతూ.. కడప నగర పరిసరాల్లో కూడా పలు చెరువులు ఉన్నాయని.. కొంతమంది ఆక్రమణ దారులు కబ్జాలకు పాల్పడుతున్నారని, ఊటుకురు చెరువులో ఒక ఆయిల్ మిల్ కూడా నిర్వహణలో ఉందని అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొంతమంది టీచర్లను 20 ఏళ్లుగా డిప్యుటేషన్ పైన డీఈవో కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నారని.. వారిని తరగతులకు



వెళ్లేలా చూడాలని కోరారు. ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడీ లు మాట్లాడుతూ.. రైతు సేవా కేంద్రాల్లో రైతులకు సంతృప్త స్థాయిలో సేవలు అందడం లేదని, క్షేత్ర స్థాయిలో అధికారులు గమనించాలని సభా దృష్టికి తెచ్చారు. అలాగే... అనర్హులైన పెన్షనర్లను లబ్ధిదారుల జాబితా నుండి తొలగించే ప్రక్రియ చేపట్టడంలో.. చాలామంది నిజమైన లబ్ధిదారులు నష్టపోతున్నారని తెలిపారు. ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాల్లో రైతులకు వ్యవసాయ సాగు, ఎరువుల యాజమాన్యంపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. అధిక మోతాదులో ఎరువులు వాడటం.. కూడా అనేక అనర్థాలకు దారితీస్తుందని, వ్యవసాయ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అలాగే.. సర్వసభ్య సమావేశంలో లేవనెత్తిన సమస్యలను.. తర్వాత జరిగే సర్వసభ్య సమావేశం లోపు.. పరిష్కారం చూపాలని అధికారులకు తెలిపారు. కమలాపురం ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ఎల్లటూరు, ఎర్రబల్లె రహదారుల పరిస్థితి సరిగా లేదని, ఆర్ ,బి అధికారులు దృష్టి సారించాలని తెలియజేసారు. చెన్నూరు పట్టంలో పెండింగ్ లో ఉన్న సర్వీస్ రోడ్డు సమస్యను తీర్చాలని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశానికి వైఎస్ఆర్ అన్నమయ్య జిల్లాల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు హాజరయ్యారు.

---

## ముత్యాల గణపతిని తయారుచేసిన కమిటీ బృందాన్ని ఘనంగా సన్మానించిన జై కిసాన్ ఫౌండేషన్



**ఉరవకొండ ఆగస్టు 30:-** పర్యావరణ అనుకూల వినాయకుడు ( అనేది వినాయక చవితి పండుగ సందర్భంగా పర్యావరణానికి హాని కలిగించని విధంగా వినాయకుడి విగ్రహాలను తయారు చేసి పూజించాలి..ప్రస్తుత పరిస్థితులలో చాలామంది కమిటీ నిర్వాహకులు రంగులు వినాయకుడిని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారుచేసిన ఎత్తైన వినాయకులను పెట్టి రంగ రంగ వైభవంగా పండగ చేసుకుంటున్నారు సరే సరే అయితే ఇది పర్యావరణానికి, జలచరాల ప్రాణాలకు, జల కాలుష్యానికి చాలా ప్రమాదాన్ని తెచ్చిపెడతాయి..కానీ ఉరవకొండ పట్టణంలో అయ్యప్ప స్వామి గుడి దగ్గర ఏర్పాటు చేసిన బాల గణపతి కమిటీ నిర్వాహకులు చాలా వినూత్నమైనటువంటి ఆలోచనతో పర్యావరణానికి హాని కలిగించకుండా "ముత్యాల గణపతి"ని తయారు చేసి అందర్నీ ఆకట్టుకుంటున్న దుకుగాను పర్యావరణహితంగా తయారు చేసినందుకు గాని బాల గణపతి కమిటీ నిర్వాహకులైనటువంటి కళాకారుడు శీనా,హరి, ఉదయ్, మోహన్,జయ, నరేష్ , వీరేష్ ఉరవకొండ మండల ఎంపీడీవో రవి ప్రసాద్ ,జై కిసాన్ ఫౌండేషన్ నాగమల్లి ఓబులేష్, వ్యాపారవేత్త బాలరాజు శాలువా కప్పి ఘనంగా సన్మానించారుఎంపీడీవో రవి ప్రసాద్ మాట్లాడుతూ పర్యావరణహిత వినాయకుడి కమిటీని సన్మానించి ప్రోత్సహించిన అందులకు జై కిసాన్ ఫౌండేషన్ నాగమల్లి ఓబులేష్ కు ధన్యవాదాలు తెలియజేసి కమిటీ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారునిస్వార్ధ మహిళా ప్రతినిధి సునీత,కుళ్లాయప్ప, వలి ఎన్జీవో కాలనీ మరియు అంబేద్కర్ నగరప్రజలు పాల్గొన్నారు

## వినాయకుని లడ్డూలు వేలం



**తొండూరు ఆగస్టు 30 :-** తొండూరు వినాయక చవితి పండుగ సంబరాలు మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా జరిగాయి. లడ్డూలు వేలంపాట నిర్వహించడం జరిగింది. ఈ వేలం పాటలో పలుచోట్ల వినాయకుని లడ్డు కోసం పోటీలు పడడం జరిగింది ఈ కార్యక్రమంలో జెండా వాణి దగ్గర నిర్వహించిన వినాయకుని లడ్డూను వేలంపాట నిర్వహించగా పవన్ కురం పవన్ కుమార్ 21 కైవసం చేసుకోవడం జరిగింది అలాగే పోస్ట్ ఆఫీస్ లైన్లో 52,000 వేలకు రాజమోహన్ రెడ్డికువేలకు రాజమోహన్ రెడ్డి ఈశ్వరమ్మ చెట్టు దగ్గర 53,000 లకు నారాయణరెడ్డి శివాలయంలో 33 వేలకు గురు లు వినాయకుడి లడ్డూను సొంతం చేసుకోవడం జరిగింది కొలువైన వినాయక విగ్రహాలను మధ్యాహ్నం మూడు గంటల నుండి నిమర్జనానికి తరలించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విగ్రహాలన్నీ తరలించి భక్తులు వినాయక విగ్రహాల నిమజ్జనం చేశారు. వినాయక విగ్రహాలు ఊరేగింపు సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు.

## చెరపకురా చెడేవు అనేరీతిలో కూటమి ప్రభుత్వం తీరు

**● వైఎస్ఆర్సిపి డాక్టర్ విభాగం అధ్యక్షులు డాక్టర్ నాగార్జున రెడ్డి**




**కడప ఆగస్టు 30 :-** తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ విశాఖపట్నం లో పార్టీల బలోపేతం చేసేందుకే లోకల్ సమ్మిట్ జరుగుతుంది తప్ప,ఏమి ఒరిగింది లేదని, కేవలం ప్రతిపక్ష పార్టీ వైస్సార్సీపి పై విషప్రచారాన్ని చేశారని వైస్సార్సీపి డాక్టర్ విభాగం అధ్యక్షులు డాక్టర్ నాగార్జున రెడ్డి మండిపడ్డారు. శనివారం వైస్సా ర్సీపి జిల్లా కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రుషి కొండపై నిర్మించిన వరల్డ్ క్లాస్ బిల్డింగ్ ప్రభుత్వ వివిధ కార్యకలాపాలకు వినియోగించేందుకు మాజి ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి కట్టిస్తే అందు లో సమ్మిట్ పెట్టుకొన్నారన్నారు. అందులో ఒక రూములో ఫాల్స్ సీలింగ్ కావాలనే ఉద్దేశ్య పూర్వకంగా డ్యామేజ్ చేసి కిందపడేలా చేసి ప్రజలలో జగన్ మోహన్ రెడ్డి గారి మంచి పాలన మీద బురద చల్లే ప్రయత్నం , ఆ ప్రయత్నం కూడా సరిగా నిర్వహించలేక చెరపకు రా చెడేవు అనేరీతిలో ఉంది అని మండి పడ్డారు. ఒక పాల్ సీలింగ్ పడి ఉందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు వైఎస్ఆర్సిపి పై బురదజల్లే కార్యక్రమం చేయడం ఎంత మాత్రం సమంజసం కాదన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి టి యు సి నగర అధ్యక్షులు నాగరాజు పాల్గొన్నారు.

## ఆలేరులో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం



**యాదాద్రి ఆగస్టు 30 :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ కేంద్రంలోని స్థానిక రహదారి బంగ్లాలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ ఆదేశానుసారంగా నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు బూషి మహేష్ మాదిగ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల ముందు చేవెళ్ల డిక్లరేషన్ సాక్షిగా ఇచ్చిన హామీ దళితులకు ఇందిరమ్మ ఇండ్ల విషయంలో 6 లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా ప్రభుత్వం గతంలో ఇచ్చిన అసైన్డ్ భూములు రియల్ ఎస్టేట్ కబ్జాదారుల పాలై పేదలను మరింత ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. ఇట్టి భూములను వెంటనే రెగ్యులరైస్ చేసి పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తు చేసుకున్న అర్హులకు వెంటనే ఫండ్ చెల్లించాలని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వం జనాభా నిష్పత్తి ప్రకారం మాదిగలకు సంక్షేమ పథకాలు అందే విధంగా చొరవ చూపాలని ప్రభుత్వాన్ని కోరారు. అంబేద్కర్ అభయ హస్తం క్రింద దళితులకు 10 లక్షల రూపాయలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమాల అమలుకై యాదాద్రి జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో ఎమ్మార్వో ఆఫీసుల ముందు రిలే నిరాహార దీక్షలు చేపట్టాలని పిలుపునిచ్చారు. యువసేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ క్యాసగళ్ళ రమేశ్ మాదిగ, రాష్ట్ర కార్యదర్శి భైరపాక నాగరాజు మాదిగ, ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ బొట్ల శ్రీనివాస్ మాదిగ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంఘీ స్వామి మాదిగ, జిల్లా అధికార ప్రతినిధి గుర్రం మహేందర్, ఆలేరు మండల అధ్యక్షులు బైరపాక సురేష్, మోట కొండూరు మండల అధ్యక్షులు వంగపల్లి చిరంజీవి, ఆత్మకూరు మండలాధ్యక్షులు బొట్ల అనిల్, కలకుంట్ల రమేష్, యాదగిరిగుట్ట మండలం ప్రధాన కార్యదర్శి కుమార్, బొట్ల పరమేష్, ముద్దేపాక కృష్ణ, రామచెర్ల సిద్ధులు, బోగారం మురళి, బొట్ల సురేష్, నల్ల తిరుమలేష్, ముద్దేపాక రత్నాకర్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడి దాతృత్వం



**ప్యాపిలి, ఆగస్టు 30 :** స్థానిక కిందికేరి ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న జి. హరినాధ రెడ్డి తన దాతృత్వంతో మరొక మంచి కార్యక్రమాన్ని చేపట్టారు. విద్యార్థుల అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తున్న ఆయన, ఈసారి పాఠశాల విద్యార్థులందరికీ గుర్తింపు కార్డులు అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలు కూడా ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ఇలాంటి సేవా కార్యక్రమాలు శ్లాఘనీయమని మండల విద్యాధికారులు, పాఠశాల సిబ్బంది అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు వెంకటేష్ నాయక్, విద్యార్థులు, ప్రధానోపాధ్యాయులు , మహేశ్వర్ రెడ్డి,ఎస్ఎంసి చైర్మన్ ప్రసాద్, ఉపాధ్యాయులు లక్ష్మీపురువర్ధిని పాల్గొన్నారు.

## గణేష్ ఉతచవ కమిటీ సభ్యులకు సలహాలు సూచనలు ఇచ్చిన ఎస్సై పిల్లల రాజు




**దంతాలపల్లి ఆగస్టు 30 :** దంతాలపల్లి మండలంలోని వివిధా గ్రామాలలో గణేష్ విగ్రహాలు పెట్టిన గణేష్ ఉతచవ కమిటీ సబ్యులతో శనివారం రోజు పోలీస్ స్టేషన్లో ఎస్సై రాజు తగు సలహాలు జాగ్రత్తలు,సూచనలు ఇవ్వడం జరిగింది. నిమార్జనం రోజు ఎలాంటి అవంచనీయ సంఘటనలు జరుగకుండా తీస్కోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలియజేయడం జరిగినది. ఈ సమావేశంలో ఎస్సై పిల్లల రాజు మాట్లాడుతూ హై సౌండ్ స్పీకర్స్, డీ జే బాక్స్ లు పెట్టరాధాని, నిమార్జన సమయంలో చెరువుల ధగ్గరలో తీస్కోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించినారు. ఇట్టి సమావేశంలో తహసీల్దార్ సునీల్ రెడ్డి ,ఎంపీడీఓ విజయ ,ఎలెక్ట్రికల్ AE ప్రవీణ్ కుమార్, పోలీస్ స్టేషన్ సిబ్బంధి పాల్గొన్నారు.

తెలంగాణ తెలుగు-వెలుగు తెలుగు జాతీయ దినపత్రిక
ప్రతిక్షణం ప్రజల పక్షం



# ప్రకృతి విధ్వంసానికి పరాకాష్ట !

ప్రకృతి విధ్వంసంపై ప్రజల్లో చైతన్యం కానరావడం లేదు. మన చేజేతులా ప్రకృతిని నాశనం చేస్తున్నాం. ఫలితం అనుభవిస్తున్నాం. మనం జీవించి ఉండగానే ఎన్నో విపత్తులను చూస్తున్నాం. ఎక్కడిక్కడ చెరువుల విధ్వంసం, ఆక్రమణలతో ఇప్పుడు ఇళ్లలోకి వరదనీరు వచ్చి చేరుతోంది.ఎందుకిలా జరిగిందో,జరుగుతుందో ఆలోచించడం లేదు. ఇల్లూవాకిలీ, పొలంగట్రా నీట మునిగాక ప్రభుత్వాలను నిందిస్తూ సాయం కోసం ఆశగా ఎదురుచూస్తున్నాం. ప్రతి గ్రామంలో వందల ఏళ్ల క్రిం ఉన్న చెరువులును గుట్టలను, వాగులను వంకలను మాయం చేస్తున్నాం. మనకు లాభం జరిగిందా లేదా అన్న కోణంలోనే ఆలోచన చేస్తున్నాం. అదుకే ప్రకృతి ప్రకోపించి మన ఇళ్లనే మనముందే ముంచేస్తోంది. అందుకు తాజా వర్షాలే నిదర్శనం. చెరువుఉల, వంకలు, వాగులు అలాగే ఉండివుంటే వచ్చిన నీరు వచ్చినట్లు మళ్లీ పోయేది. దానికి దారిలేకుండా చేసిన పాపానికి మనం ఫలితం అనుభవిం చాల్సిందే. తెలుగు రాష్ట్రాలతో పాటు ఉత్తరాది రాష్ట్రాలు జలప్రళయంతో విలవిల్లాడుతున్నాయి. నిజామాబాద్, మెదక్, కామారెడ్డి, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల్లో వరదలకు ప్రకృతి విధ్వంసం కారణమని గుర్తించాలి. ఇకపోతే క్లౌడ్ బరస్ట్‌తో కుంభవృష్టి కురుస్తోంది.ఉత్తరాదిలోని ఉత్తరాఖండ్ లోని రుదప్రయాగ్, చమోలీ జిల్లాల్లో కుంభవృష్టి అనేక గ్రామాలను ముంచెత్తుతోంది. ఉత్తరాఖండ్‌లో తాజాగా మరోసారి క్లౌడ్‌బర్స్ సభవించింది. అనేక చోట్ల ఇళ్లుకూలి అనేకమంది ప్రాణాలు కోల్పోయారు. హిమాచల్‌ప్రదేశ్, జమ్మూకశ్మీర్ రాష్ట్రాల్లో అనేక జిల్లాలకు సంబంధాలు తెగిపోయాయి. జమ్మూకశ్మీర్‌లో




ఇప్పటివరకు 40 మంది ప్రాణాలు కోల్పోయారు. శ్రీనగర్, అనంత్‌నాగ్‌ల్లో నదులు ప్రమాదస్థాయిని మించి ఉప్పొంగడంతో, గండ్లుపడి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పంజాబ్‌లో గ్రామాలన్నీ జలదిగ్బం ధంలో చిక్కుకున్నాయి. వ్యవసాయ భూములు అదృశ్యమయ్యాయి. దేశ రాజధాని ఢిల్లీలో కూడా భారీ వర్షపాతం నమోదైంది. యమునా నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. నైరుతి పవనాల ప్రభావం తీవ్రంగా ఉంటోంది. ఈ ఆగస్టులో ఎప్పుడూ లేనంతగా క్లౌడ్ బరస్ట్ కారణంగా భారీ వర్షాలు ప్రారంభమయ్యాయి. హిమాలయ పర్వత వాలు ప్రాంతాలు ఒరిగిపోయాయి. మైదానప్రాంతాల్లో గట్లు దెబ్బతిన్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పంటపొలాలు నీట మునిగాయి. రైతన్నలు పూర్తిగా రోడ్డున పడ్డారు. తక్కువ సమయాల్లో ఎడతెరిపిలేని కుంభవృష్టి స్థానిక నేలకోతను పెంచుతుంది. కొండచరియలు విరిగిపడి సమీప నివాసాలను ధ్వంసం చేస్తున్నాయి. ఊళ్లకు ఊళ్లే కొట్టుకు పోతున్నాయి. పదుల సంఖ్యలో జనం మృత్యువాత పడుతున్నారు. ఒఇలా ఎందుకు జరుగుతుందో ప్రజలు ఆలోచించాలి. ప్రభుత్వాలు చర్చించాలి. కార్యాచరణకు దిగాలి. ప్రకృతి వైపరీత్యాల నుంచి అనుభవాలు నేర్చుకోవడం లేదు. మనం చేస్తున్న విధ్వంసం గురించి మాట్లాడకుండా, వాటిని విస్మరించి ప్రకృతి విపత్తును అసాధారణమైనదిగా చర్చిస్తున్నాం. కొండచరియలు విరిగి పడడానికి కూడా మనం చెట్లను తొలగించడం, బండలను పగుల గొట్టడం అని తెలుసుకోవడం లేదు. దేశంలోని 16 రాష్ట్రాలు, హిమాలయ రీజియన్ లోని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలు, ఈశాన్యంలోని హిమాలయ పర్వత దిగువ భాగాలు, పశ్చిమ కనుమలు ఇవన్నీ కొండచరియలు విరిగిపడే ప్రాంతాలుగా జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధ్యయనంలో గుర్తించింది.రోడ్లు, రైల్వే ప్రాజెక్టుల నిర్మాణాలు, ఎలాంటి ప్రణాళిక లేకుండా సాగించే కొండ క్వారీ పనుల కారణంగా కొండచరియలు విరిగిపడడానికి కారణమవుతున్నాయని హెచ్చరించింది. హిమాలయ పర్వత ప్రాంతాల్లో ఇష్టం వచ్చినట్లుగా చెట్లను కూల్చివేశారు. దీంతో కొండలపై ఉన్న సారవంతమైన మట్టి వర్షాలకు కొట్టుకుపోయి, కొండచరియలు విరిగిపడుతున్నాయి. దీంతోపాటు- పంట పొలాల్లోకి, ఇళ్లలోకి బురద ప్రవాహంలా వచ్చిచేరుతోంది. ఎన్నో ప్రాణాలు జలసమాధి అవుతున్నాయి. ఇవన్నీ స్వయం కృతాపరాధాలే. పర్యావరణ సున్నితమైన హిమాలయ రాష్ట్రాల్లో కొండవాలు ప్రాంతాలు అత్యంత బలహీనమైనవని, వాటిని తిరిగి పొందలేమని పర్యావరణ శాస్త్రవేత్తలు ఎన్ని హెచ్చరికలు చేసినా పెడచెవిన పెడుతున్నాం. ప్రజలు, ప్రభుత్వం చేస్తున్న విధ్వంసంగా దీనిని గుర్తించాలి. ప్రభుత్వాలు ఈ విధ్వంసాన్ని అడ్డుకోవడం లేదు. అలాగని ప్రజలు కూడా తమ వైఖరి మార్చుకోవడం లేదు. అంతెందుకు మనదగ్గర పోడు వ్యవసాయంతో అడవులను నరికివేస్తున్నాం. దీనిని అడ్డుకుని అడవులను పెంచాల్సిన బాధ్యతలను విస్మరించి, పోడు రైతులను ప్రోత్సహిసతున్నారు. భారీ వర్షాల కారణంగా భూమి కొతకు గురికావడంతో ఆనకట్టల్లో పూడిక పేరుకుపోతోంది. వరదలతో దిగువ ప్రవాహాలు పెరుగుతున్నాయి. ప్రకృతి వైపరీత్యాలు అదే పనిగా సంభవిస్తున్నాయనడానికి ఇదంతా మానవ తప్పిదమని గుర్తించడం లేదు. అవసరాల కోసం అడవులను నరికివేస్తున్నారు. కొండవాలు ప్రాంతాలను తొలగించడం, పరీవాహక ప్రాంతం కుదించుకుపోవడం, జనాభా పెరిగిపోతుండడం వీటన్నిటి ఫలితం ఎంతటి విధ్వంసాన్ని కలిగిస్తుందో ప్రత్యక్షంగా చూస్తున్నాం. ఈఅనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఒక ప్రణాళికతో ప్రకృతి విధ్వంసాన్ని ఆపితే..కొంతయినా తగ్గించు కోవడం సాధ్యం కాగలదు. తరచుగా సంభవిస్తున్న ఈ విపత్తుల నివారణకు ముందస్తు ప్రణాళికలు ఆలోచించడం లేదు. ఇప్పటికీ సమయం మించిపోలేదు. దీనికంతటికీ కారణమైన పలు అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. చెట్లను నరకడం, గుట్‌ంటలను పిండిచేయడం, కొండవాలు ప్రాంతాలను ధ్వంసం చేసయడం, అడవులను నరకడం తక్షణం ఆపాలి. కాలువుల, చెరువులను పునరుద్ధరించాలి. అలాగే జనాభా నియంత్రణ కూడా జరగాలి. ఇదంతా పెరుగుతున్న జనాభా వల్ల కూడా జరుగుతోంది. మనిషి తన మనుగడ కోసం ప్రకృతిని విధ్వంసం చేస్తున్నాడని గుర్తించి కఠిన నివారణ చర్యలకు పూనుకోవాలి. అప్పుడే ఈ విధ్వంసం కొంతయినా ఆపగలం.

# జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి లెఫ్ట్ మద్దతు

### ఆయన గెలుపు అవసరముందని వెల్లడి


### ఐదు వామపక్షాల విజ్ఞప్తి

**న్యూఢిల్లీ,ఆగస్ట్30:** ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో పోటీ చేస్తున్న జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి అభ్యర్థిత్వాన్ని వామపక్షాలు పూర్తిగా బలపరిచాయి. ఆయనను తాము పూర్తిగా బలపరుస్తున్నామని సిపిఐ(ఎం), సిపిఐ, సిపిఐ(ఎంఎల్) లిబరేషన్, రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ (ఆర్ఎస్‌పి), అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ (ఎఐఎఫ్‌బి) తెలిపాయి. అన్నింటికన్నా జాతీయ ప్రయోజనాలే మిన్నగా భావించి, రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని చేసిన ప్రమాణాన్ని గుర్తు చేసుకుని, జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి ఓటు- వేయాల్సిందిగా ఐదు వామపక్షాల నేతలు ఉప రాష్ట్రపతిని ఎన్నుకునే పార్లమెంట్ సభ్యులను కోరారు. ఈ మేరకు సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.బేబీ, సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా, సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య, ఆర్ఎస్‌పి ప్రధాన కార్యదర్శి మనోజ్ భట్టాచార్య, ఎఐఎఫ్‌బి ప్రధాన కార్యదర్శి జి.దేవరాజన్ సంయుక్తంగా విజ్ఞప్తి చేశారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ప్రముఖ న్యాయ నిపుణుడు, భారత రాజ్యాంగం కీలక విలువలైన ప్రజాస్వామ్యం, సెక్యులరిజం, సమానత్వం పట్ల ఆయనకు గల అచంచలమైన నిబద్ధతకుగానూ ప్రజల్లో గౌరవాభిమానాలు మెండుగా వున్నాయి. ఉప రాష్ట్రపతి



ఎన్నిక అంటే కేవలం గణాంకాలు కాదు, భవిష్యత్ భారతం గురించి ప్రాథమికంగా రెండు భిన్నమైన అభిప్రాయ ధోరణుల మధ్య గల పోటీని ఇది ప్రతిబింబిస్తోంది. సెక్యులరిజాన్ని పరిరక్షిస్తూ రాజ్యాంగ ప్రజాస్వామ్యాన్ని మన దేశం కొనసాగించాలా లేక హిందూత్వ నియంతృత్వ దేశం స్థాయికి దిగజారిపోవాలా అనేది తేల్చుకోవాల్సి వుంది. ఒక పక్క మన సమకాలీన సంస్కృతిని పరిరక్షించేందుకు చేస్తున్న పోరాటం. మరోపక్క ఉప రాష్ట్రపతి, ఎన్నికల కమిషన్, గవర్నర్లు, తదితర రాజ్యాంగ పదవులను దుర్వినియోగం చేయడం ద్వారా నియంతృత్వాన్ని అమలుచేసేందుకు, ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసేందుకు బిజెపి నేతృత్వంలో ఎన్‌డిఎ ప్రభుత్వం సాగిస్తున్న ప్రయత్నాలను ప్రతిఘటించేందుకు చేస్తున్న పోరాటం ఇదని వామపక్షాలు ఆ ప్రకటనలో పేర్కొన్నాయి. అందువల్ల అన్నింటికంటే జాతీయ ప్రయోజనాలే మిన్నగా భావించి ఈ ఎన్నికల్లో జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని గెలిపించాలని వామపక్షాల నేతలు ఆ ప్రకటనలో కోరారు. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాల్సిం దిగా కోరుతూ లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలందరికీ లేఖలు రాయనున్నట్లు- జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి శుక్రవారం తెలిపారు. ఉప రాష్ట్రపతిగా పనిచేసే అవకాశం కల్పిస్తే, రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముంబయిలో జరిగిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇండియా బ్లాక్ కూటమికి వెలుపల గల వ్యక్తులు కూడా తనకు మద్దతునిచ్చేందుకు ముందుకు రావడం పట్ల కృతజ్ఞుడినని ఆయన చెప్పారు. రాజ్యాంగ పరిరక్షణ, దేశ భవిష్యత్ కోసమే తనకు ఇండియా బ్లాక్ మద్దతిస్తున్నట్లు- తెలిపారు. అంతకుముందు ఆయన శివసేన (యుబిటి) చీఫ్ ఉద్ధవ్ థాకరే, ఎన్‌సిపి (ఎస్‌పి) అధ్యక్షుడు శరద్ పవార్‌లను కలిశారు. సెప్టెంబరు 9న జరగనున్న ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఇరు పార్టీలు తనకు మద్దతి వ్వాలని కోరారు. ఈ భేటీ-లో మహారాష్ట్ర పిసిసి అధ్యక్షులు హర్షవర్ధన్, ముంబయి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వర్ధ గైక్వాడ్, ఎన్‌సిపి ఎంపి సుప్రియా సూలే, పలువురు ఎంపిలు పాల్గొన్నారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో తనకు అనుకూలంగా శివసేన, ఎన్‌సిపి ఎంపిలు ఓటు-వేసేలా సహకరించాలని సుదర్శన్ రెడ్డి కోరారు.

# సురవరం సేవలు చిరస్మరణీయం



'భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతి పెద్దది. దేశానికి, దేశ ప్రజలకు అంబేద్కర్ ఇచ్చిన విలువైన బహుమతి ఇది. మతం, కులం, భాషలతో సంబంధం లేకుండా, ప్రజలందరికీ లౌకిక తత్వం, ప్రజాస్వామ్యం, సమానత్వాలను ప్రసాదించింది. ఒక సవరణ ద్వారా సోషలిజం అనే భావాన్ని చేర్చి రాజ్యాంగానికి పరిపూర్తిని అందించారు. మన రాజ్యాంగం భావస్వేచ్ఛ, జీవించే హక్కులతోపాటు అంటరానితనాన్ని రద్దు చేసింది. ఆ విధంగా మనిషికి ఒక సంపూర్ణ స్వేచ్ఛను రాజ్యాంగం అందించింది' అంటూ 2017, ఫిబ్రవరిలో భారత భారత కమ్యూనిస్టు పార్టీ ఒకనాటి సుప్రీం సురవరం సుధాకర్ రెడ్డి రాజ్యాంగం ఔన్నత్యాన్ని కొనియాడారు. అంటే దాదాపు 8 సంవత్సరాల క్రితమే ఆయన రాజ్యాంగం రక్షణ గురించిన అవసరాన్ని నొక్కి చెప్పారు.అదే వ్యాసాన్ని ముగిస్తూ 'సంఘ్ పరివార్ శక్తులు భారత రాజ్యాంగాన్ని లక్ష్యంగా చేసుకొని పని చేస్తున్నాయి. దాని స్థానంలో మనుధర్మాన్ని నిలబెట్టాలని ప్రయత్నిస్తున్నాయి. అయితే. భారత రాజ్యాంగాన్ని ప్రజలు సృష్టించుకున్నారు. ప్రజలే దానిని పరిరక్షించుకోవాలి. దానికి కమ్యూనిస్టులుగా మనం సర్వశక్తులు ఒడ్డి పోరాడాలి" అంటూ కర్తవ్య బోధ చేశారు. సురవరం సుధాకర్‌రెడ్డి 82 సంవత్సరాలు సంపూర్ణంగా జీవించి, గత వారం రోజుల క్రితం భౌతికంగా మన నుంచి దూరమయ్యారు. ఆయన జీవితాన్ని ప్రజలకే అంకితం చేసిన సురవరం తన భౌతిక కాయాన్ని అగ్నికో, భూమికో వృథాగా అర్పించకుండా, పరిశోధనల నిమిత్తం వైద్యశాలకు అప్పగించి, అందులో కూడా ఒక ప్రయోజనాన్ని మనందరికీ చూపించారు.సురవరం సుధాకర్ రెడ్డి ఒక అరుదైన కమ్యూనిస్టు నేత. ఒక సాధారణ విద్యార్థి కార్యకర్తనుంచి పార్టీ అత్యున్నత పదవి ప్రధాన కార్యదర్శి దాకా అన్ని పదవులను సమర్థవంతంగా నిర్వహించిన ఘనత దక్కించుకున్నవారు. ఇది కొందరికి మాత్రమే సాధ్యం. అటువంటి ఒక అరుదైన వ్యక్తి సురవరం. విద్యార్థి, యువజన, రైతు, కార్మిక నాయకుడుగా, పౌరహక్కుల కార్యకర్తగా ఎన్నోబాధ్యతలను మోసినవాడు. అంచెలంచెలుగా ఒక మెట్టు పైనుంచి మరొక మెట్టుకు సమర్థవంతంగా పయనించినవాడు. లోక్‌సభకు 1998, 2004 సంవత్సరాల్లో రెండు సార్లు ఎన్నికై అక్కడ కూడా తన ముద్రను బలంగా వేసినవాడు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కొల్లాపూర్ ప్రాంతంలోని కొండ్రావుపల్లిలో 1942, మార్చి 25వ తేదీన జన్మించిన సురవరం బాల్యం నుంచే ఉద్యమ భావాలను అందిపుచ్చుకున్నారు.అతని తండ్రి వెంకట్రామిరెడ్డి నిజాం వ్యతిరేక పోరాటంలో, తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్నారు.ఆ వారసత్వాన్ని ఆయన తన నరనరాన జీర్ణించుకున్నారు. హైస్కూల్‌లో ఆయన ఆరంభించిన ఉద్యమ ప్రస్థానం చివరి శ్వాస వరకు కొనసాగింది. ఇది కూడా సురవరం ఉద్యమ జీవితానికి లభించిన అరుదైన గౌరవం. 1942లో జన్మించిన సురవరం తెలంగాణలోని అన్ని రకాల ప్రజాఉద్యమాలను ప్రత్యక్షంగా, పరోక్షంగా భాగస్వామి అయ్యారు. తెలంగాణ సాయుధ పోరాటం సమయంలో పసివాడుగా ఉన్నప్పటికీ ఆ ఛాయలు ఆయన మనసులో ముద్ర వేసుకున్నాయి. దానికి నాటి ఆయన చదువు. ఉస్మానియాలో న్యాయశాస్త్ర విద్యను చదవడం యాదృచ్ఛికం కాదు. రాజకీయ జీవితాన్ని తన ఆశయంగా ఎంచుకున్న వాళ్లందరూ న్యాయశాస్త్ర విద్యను ఎంచుకోవడం ఆనాడు ఒక అనుభవం.ఆ తర్వాత ఆయన తన భవిష్యత్ ప్రయాణాన్ని నిర్ణయించుకొని వెనుకడుగు వేయకుండా, పెడదారిలోకి వెళ్లకుండా ఒక ఆదర్శవంతమైన కమ్యూనిస్టుగా బతికారు. అదే సమయంలో ఆయన రాజకీయ, ఆర్థిక, సామాజిక విషయాల్లో ఎప్పటికప్పుడు తన అభిప్రాయాలను చాలా శక్తివంతంగా వెల్లడించారు. ముఖ్యంగా రాజకీయ పార్టీల స్వభావాన్ని నిర్మొహమాటంగా బయటపెట్టారు. ఒకవైపు భారతీయ జనతా పార్టీ సైద్ధాంతిక తిరోగమన విధానాలను ఎండగడుతూనే, రెండో వైపు కాంగ్రెస్ చేసిన, చేస్తున్న తప్పులను కూడా అదే స్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ విధానాలు ఏ విధంగా భారతీయ జనతా పార్టీ బలం పెంచుకోవడానికి ఉపయోగపడుతాయని ముందు హెచ్చరించిన రాజనీతిజ్ఞుడు. 2013లో ఢిల్లీలో జరిగిన ఎన్నికల అనంతరం ఆయన చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్ పరిస్థితికి అద్దం పట్టాయి.'కాంగ్రెస్‌లో ఒక చిన్న గ్రూపు ప్రభుత్వ విధానాలను, కాంగ్రెస్ పార్టీని శాసిస్తున్నది. కాంగ్రెస్ నాయకత్వం ప్రజలనుండి దూరం కావడం జరిగింది. ఇలాంటి పెద్ద తప్పులను గుర్తించడంలో కాంగ్రెస్ అధినాయకత్వం విఫలమవుతున్నది. ఇది నరేంద్ర మోడీ బలపడడానికి ఉపయోగపడుతున్నది' అంటూ 2013 డిసెంబర్ 22వ తేదీన సురవరం చేసిన హెచ్చరిక. అంతేకాకుండా ఆయన రాజనీతికి కూడా నిదర్శనం. ఆయన లోక్‌సభ సభ్యుడిగా, పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఉన్న సమయంలో తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం తీవ్రరూపం దాల్చింది. సిపిఎం పార్టీ తెలంగాణ ఉద్యమానికి దూరంగా ఉంటున్న సమయంలో సిపిఐ పార్టీ తెలంగాణ ఉద్యమానికి మద్దతుగా నిలబెట్టడం మాత్రమే కాకుండా, ఒక ఉద్యమ నిర్మాణానికి తన నాయకత్వం అందించిన వాడు సురవరం.అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్‌కు జులై 24, 2013 న ఒక లేఖ రాస్తూ, 'తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఇంకా వాయిదా వేయకూడదు. ఇప్పటికి కాంగ్రెస్ పార్టీ ఉద్దేశాల పట్ల ప్రజలకు అనుమానాలున్నాయి.ఈసారి ప్రజలకు ద్రోహం చేస్తే మీపట్ల విశ్వాసం పోయింది. అలా జరిగితే ఉద్యమం మరింత సమర శీలంగాముందుకొస్తుంది.

# మాతరుతున్న అంతర్జాతీయ సమీకరణాలు

### మోడీ చైనా పర్యటనపై సర్వత్రా ఆసక్తి

### శాశ్వత మిత్రులు, శత్రువులు ఉండరన్న రాజ్‌నాథ్ సింగ్

**న్యూఢిల్లీ,ఆగస్ట్30:** ట్రంప్ సుంకాల బాదుడు వేళ అంతర్జాతీయ సమీకరణాలు మాతరుతు న్నాయి. మోడీ చైనా పర్యటనపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ సందర్భంగా శాశ్వత మిత్రులు, శతృవులు ఉండరని రాజ్‌నాథ్ సింగ్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నారు. ఆయా దేశాల మధ్య శాశ్వత మిత్రత్వం.. శత్రుత్వం అంటూ ఏమీ ఉండదని, అలాగే శాశ్వత మిత్రులు కాని, శత్రువులు కాని ఉండరని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. కేవలం ఏదేశానికి తగ్గట్లుగా ఆ దేశానికి ఉపయోగపడే శాశ్వత ప్రయోజనాలే ఉంటాయని ఆయన వ్యాఖ్యానించారు. అలాగే రక్షణరంగంలో ఆత్మనిర్భరత సాధించడం అత్యావశ్యకమని ఓ జాతీయ మీడియా సదస్సులో పాల్గొని మాట్లాడారు. పహల్గాం ఉగ్రదాడి-ఆపరేషన్ సిందూర్ తదనంతర పరిణామాలు, ట్రంప్ టారిఫ్‌లు, ప్రధాని మోదీ చైనా పర్యటన నేపథ్యంలో భారత్ అనుసరిస్తోన్న వైఖరిని వెల్లడించారు. ప్రపంచం వేగంగా మారుతోంది. అదే సమయంలో కొత్త సవాళ్లు పుట్టుకొస్తున్నాయి. మహమ్మారులు, ఉగ్రవాదం, ప్రాంతీయ ఘర్షణలు వంటి వాటితో ఈ శతాబ్దం అత్యంత సవాలుతో కూడి ఉందని అర్థమవుతోంది. ఈనేపథ్యంలో మన వ్యూహాత్మక అవసరాల దృష్ట్యా.. ఆత్మనిర్భరత అనేది అత్యావశ్యకం అన్నారు. మనకు శాశ్వత శత్రువులు, మిత్రులు ఉండరు. శాశ్వత ప్రయోజనాలే ఉంటాయి. భారత్ ఎవరినీ శత్రువుగా పరిగణించదని కూడా వెల్లడించారు. మన రైతులు, వ్యాపారవేత్తల ప్రయోజనాలే మనకు ముఖ్యం. ప్రస్తుతం మారుతున్న భౌగోళిక రాజకీయాల కారణంగా రక్షణ పరంగా విదేశాలపై ఆధారపడటం సరైన ఎంపిక కాదని స్పష్టమవుతోందని అన్నారు. స్వావలంబన అనేది మన ఆర్థిక వ్యవస్థకు, భద్రతకు అత్యవసరం. 2014లో మన రక్షణ రంగం ఎగుమతుల విలువ రూ.700 కోట్లు-. ఇప్పుడది రూ.24వేల కోట్లకు చేరింది. ఈ గణాంకాలు చూస్తుంటే.. భారత్ ఒక కొనుగోలుదారుగానే మిగలకుండా ఎగుమతిదారుగా మారుతుందని వెల్లడవుతోంది. ఇక మన బలగాలు స్వదేశీ పరికరాలతో లక్ష్యాలపై కచ్చితత్వంతో చేసిన దాడులు.. దూరదృష్టి, సమన్వయానికి నిదర్శనం. అలాంటి సన్నద్ధత లేకపోతే ఏ మిషన్ విజయవంతం కాదని మంత్రి రాజస్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. భారత్‌ను మిత్ర దేశం అంటూనే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై సుంకాల మోత మోగించారు. రష్యా నుంచి ముడిచమురు కొంటున్న భారత్‌పై ఒత్తిడి తెచ్చేందుకు గతంలో విధించిన 25 శాతానికి అదనంగా మరో 25 శాతం సుంకాలు విధించారు. అవి ప్రస్తుతం అమలవుతున్నాయి. ఈ తరుణం లోనే ఏడేళ్ల తర్వాత తొలిసారి ప్రధాని మోదీ చైనా పర్యటనకు వెళ్తుండటం ప్రాధాన్యం సంతరించుకుంది.అయితే ఆసియాలో బలమైన కూటమి ద్వారా అమెరికాను ఎదుర్కోవాలన్న అభిప్రాయం కూడా బలపడుతోంది. భారత్, చైనాలు సఖ్యతగా ఉంటే ఎలాంటి ఒత్తిళ్లనైనా తట్టుకోవచ్చి అంటున్నారు.






# చిన్నస్వామి వద్ద తొక్కిసలాట ఘటన

## • మృతుల కుటుంబాలకు ఆర్సీబీ నష్టపరిహారం

బెంగళూరులో జరిగిన తొక్కిసలాట ఘటనలో మృతుల కుటుంబాలకు ఆర్సీబీ యాజమాన్యం నష్టపరిహారం ప్రకటించింది. ఐపీఎల్ 2025 ట్రోఫీ నెగ్గిన తర్వాత, జూన్ 4న బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం బయట తొక్కిసలాట జరిగింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విజయాన్ని సెలబ్రేట్ చేసుకోవడానికి వేలాది మంది అభిమానులు బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియానికి వచ్చారు. అయితే ఈ సమయంలో స్టేడియంలోకి వెళ్లేందుకు ప్రయత్నిస్తూ, పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లు దూకి వెళ్లారు. ఈ క్రమంలో అభిమానుల మధ్య చిన్నస్వామి స్టేడియం బయట జరిగిన తొక్కిసలాటలో 11 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ తొక్కిసలాట ఘటనపై దాదాపు 3 నెలల తరువాత రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంచైజీ స్పందించింది. ఇది అనుకోకుండా జరిగిన దురదృష్టకర సంఘటనగా పేర్కొన్న ఆర్సీబీ తాజాగా శనివారం, ఆగస్టు 30న భారీ ప్రకటన చేసింది. చిన్నస్వామి వద్ద జరిగిన తొక్కిసలాటలో చనిపోయిన 11 మంది కుటుంబాలకు ఒక్కొక్కరికి 25 లక్షల రూపాయలు నష్టపరిహారంగా అందిస్తామని ప్రకటించారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఆర్సీబీ కేర్స్ ప్రారంభించింది. తమ సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ షేర్ చేయడం ద్వారా ఈ విషయాన్ని ప్రకటించింది. ఐపీఎల్ ఫ్రాంచైజీ బెంగళూరు కేర్స్ పేరుతో ఒక మంచి పనిని ప్రారంభించింది. 'జూన్ 4, 2025న మా హృదయాలు ముక్కలయ్యాయి. బెంగళూరు కుటుంబానికి చెందిన 11 మంది సభ్యులను కోల్పోవాల్సి వచ్చింది. వారు ఎప్పటికీ ఆర్సీబీ ఫ్యామిలీలో భాగం. ఇది మన నగరం (బెంగళూరు), మన సొసైటీ. మన జట్టును అందరి నుంచి ఇది వేరు చేస్తుంది. తొక్కిసలాటలో చనిపోయిన వారి జ్ఞాపకాలు మన హృదయాలలో ఎప్పటికీ నిలిచి ఉంటాయి' అని ఆర్సీబీ పోస్ట్ చేసింది. సోషల్ మీడియా హ్యాండిల్స్ ద్వారా కీలక వ్యాఖ్యలు చేసింది. 'ఎంత డబ్బు ఇచ్చినా చనిపోయిన మనుషులు లేరన్న లోటును తీర్చలేము. కానీ మొదటి అడుగుగా బెంగళూరు ఆ వ్యక్తుల కుటుంబాలకు ఒక్కొక్కరికి 25 లక్షల రూపాయలు ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. ఇది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదు. వారి కుటుంబాల సంరక్షణకు ఒక వాగ్దానం' అని పేర్కొంది.

# టీమిండియా మెంటార్‌గా ధోనీ!

## స్పెషల్ ఆఫర్ ఇచ్చిన బీసీసీఐ

టీమిండియా దిగ్గజ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీకి భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) స్పెషల్ ఆఫర్ ఇచ్చినట్లు తెలుస్తోంది. టీమిండియా మెంటార్‌గా కొనసాగాలని ధోనీని బీసీసీఐ కోరినట్లు వార్తలు వస్తున్నాయి. టీ20 ప్రపంచకప్ 2021 సమయంలో ధోనీని బీసీసీఐ తాత్కలిక మెంటార్‌గా నియమించింది. కేవలం ఆ టోర్నీ వరకే సేవలు అందించేలా ఒప్పందం చేసుకుంది. ఆ తర్వాత ధోనీకి ఎలాంటి బాధ్యతలు ఇవ్వలేదు. ఈ సారి మాత్రం ఇలా షార్ట్ టర్మ్ కాకుండా.. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అతని చురుకైన వ్యూహాలను సుదీర్ఘంగా వాడుకోవాలని బీసీసీఐ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే అతన్ని మరోసారి మెంటార్‌గా నియమించేందుకు సిద్ధమైనట్లు జాతీయ మీడియాలో వార్తలు వచ్చాయి. అయితే ఈ ఆఫర్‌ను ధోనీ స్వీకరిస్తాడా అనేది కూడా ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అంతేకాకుండా ప్రస్తుతం టీమిండియా హెడ్ కోచ్‌గా ఉన్న గౌతం గంభీర్ ఇందుకు అంగీకరిస్తాడా అనేది కూడా ప్రశ్నార్థకంగా మారింది. మెంటార్ ధోనీ విషయంలో గంభీర్ సానుకూలంగా ఉండకపోవచ్చని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అసలు ధోనీ అంటేనే గంభీర్‌కు పడదు. ధోనీ సారథ్యంలో భారత్ గెలిచిన 2007 టీ20 ప్రపంచకప్, వన్డే ప్రపంచకప్ 2011 జట్లలో గంభీర్ కూడా సారథిగా ఉన్నాడు. ఈ రెండు టోర్నీల ఫైనల్లో గంభీర్ మెరుగైన ప్రదర్శన చేశాడు. కానీ ఈ గెలుపు క్రెడిట్ మొత్తం ధోనీకే దక్కిందని గంభీర్ అనేక ఇంటర్వ్యూల్లో అసంతృప్తి వ్యక్తం చేశాడు. సమష్టిగా రాణిస్తేనే విజయాలు దక్కుతుందని చెప్పే గంభీర్.. ధోనీని మెంటార్‌గా నియమించేందుకు స్వీకరిస్తాడా అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. ఇటీవల ఈ ఇద్దరూ కలిసి ఓ కార్యక్రమంలో పాల్గొన్న వీడియో వైరల్‌గా మారింది. ఐదేళ్ల క్రితమే అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన ధోనీ.. కేవలం ఐపీఎల్ మాత్రమే ఆడుతున్నాడు. ప్రస్తుతం 44 ఏళ్లు ఉన్న ధోనీ.. వచ్చే ఏడాది ఐపీఎల్ ఆడుతాడా లేదా అనేది ఆసక్తికరంగా మారింది. ధోనీ మాత్రం తాను ఇంకా నిర్ణయం తీసుకోలేదని చెప్పాడు. సీజన్ ప్రారంభానికి ముందు తన నిర్ణయాన్ని వెల్లడిస్తానని చెప్పాడు.




# ప్రో కబడ్డీ చీఫ్ గెస్ట్‌గా వైభవ్

2025 ప్రో కబడ్డీ సీజన్ 12 ఘనంగా ప్రారంభమైంది. విశాఖపట్టణం వేదికగా తొలి అంచె పోటీలు జరగనున్నాయి. ఈ క్రమంలో శుక్రవారం గ్రాండ్‌గా ఓపెనింగ్ సెర్మనీ జరిగింది. ఈ సెలబ్రేషన్స్‌కు ఐపీఎల్ సంచలనం 14ఏళ్ల వైభవ్ సూర్యవంశీ ముఖ్య అతిథిగా హాజరయ్యాడు. వేడుకల్లో పాల్గొనేందుకు శుక్రవారం సాయంత్రమే వచ్చిన వైభవ్‌కు, నిర్వహకులు ఘన స్వాగతం పలికారు. అయితే మ్యాచ్ ప్రారంభానికి ముందు వైభవ్ స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచాడు. అందరి చూపును 14ఏళ్ల వైభవ్ ఆకర్షించాడు. ఈ క్రమంలోనే కబడ్డీ మ్యాట్‌పై బ్యాట్ పట్టుకొని క్రికెట్ ఆడాడు. ఆ తర్వాత ప్లేయర్స్‌తో కలిసి సరదాగా కాసేపు కబడ్డీ కూడా ఆడి ఆకట్టుకున్నాడు. అనంతరం వైభవ్ సూర్యవంశీ చేతుల మీదుగా ఈవెంట్ ప్రారంభం అయ్యింది. దీనికి సంబంధించిన వీడియోలు, ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇక ఈ కార్యక్రమంలో కబడ్డీ లెజెండరీ ప్లేయర్ పర్‌దీప్ నర్వాల్‌ను సన్మానించారు. కాగా పర్‌దీప్ ప్రో కబడ్డీ లీగ్ చరిత్రలోనే 1801 రైడ్ పాయింట్లు సాధించి, ఈ టోర్నీలో అత్యధిక రైడ్ పాయింట్లు సాధించిన ప్లేయర్‌గా టాప్‌లో కొనసాగుతున్నాడు. 2025 ఐపీఎల్‌లో వైభవ్ సూర్యవంశీ అరంగేట్రం చేశాడు. 14ఏళ్ల 23 రోజులకే ఐపీఎల్‌లో డెబ్యూ మ్యాచ్ ఆడాడు. ఈ క్రమంలోనే ఐపీఎల్‌లో అతిపిన్న వయస్కుడిగా రికార్డు సాధించాడు. రాజస్థాన్ రాయల్స్ తరఫున ఆడిన ఈ బిహారీ ప్లేయర్ క్రికెట్ ప్రపంచాన్ని ఆకర్షించాడు. గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 35 బంతుల్లోనే సెంచరీ బాది ఆశ్చర్యపర్చాడు. దీంతోనే ఐపీఎల్‌లో ఫాస్టెస్ట్ సెంచరీ చేసిన, అతి పిన్న వయస్కుడిగా నిలిచాడు. కాగా, ఈ సీజన్‌ను తెలుగు టైటాన్స్ ఓటమితో ఆరంభించింది. తమిళ్ తలైవాస్- తెలుగు టైటాన్స్ జట్ల మధ్య ఈ సీజన్ ఓపెనింగ్ మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో తమిళ్ తలైవాస్ జట్టు 38- 35 తేడాతో తెలుగు టైటాన్స్‌ను ఓడించింది. అర్జున్ దేశ్వాల్ సూపర్ 10 నమోదు చేయగా, పవన్ సెహ్రావత్ 9 పాయింట్లు సాధించాడు. ఈ ఇద్దరూ తమిళ్ తలైవాస్ విజయంలో కీలక పాత్ర పోషించారు.



# రాజస్థాన్ రాయల్స్‌కు రాహుల్ ద్రవిడ్ గుడ్ బై!



రాజస్థాన్ రాయల్స్ హెడ్ కోచ్ పదవి బాధ్యతల నుంచి రాహుల్ ద్రవిడ్ తప్పుకున్నాడు. ఈ విషయాన్ని రాజస్థాన్ రాయల్స్ ఎక్స్ వేదికగా ప్రకటించింది. రాజస్థాన్ రాయల్స్ మేనేజ్‌మెంట్ ఇచ్చిన అదనపు బాధ్యతలను స్వీకరించేందుకు ద్రవిడ్ నిరాకరించినట్లు పేర్కొంది. రాహుల్ ద్రవిడ్ అందించిన సేవలకు రాజస్థాన్ రాయల్స్ కృతజ్ఞతలు తెలిపింది. పింక్ జెర్సీలో మీ ఉనికి యువ ఆటగాళ్లతో పాటు అనుభవజ్ఞులకు కూడా స్ఫూర్తినిచ్చింది. మీరు ఎప్పటికీ ఒక రాయల్. మీ సేవలకు ధన్యవాదాలు'అనే క్యాప్షన్‌తో వీడ్కోలు పోస్ట్‌ను షేర్ చేసింది. మరో పోస్ట్‌లో హెడ్ కోచ్‌గా రాహుల్ ద్రవిడ్ పదవి కాలం ముగిసిందని పేర్కొంది. 'రాజస్థాన్ రాయల్స్ జట్టు హెడ్ కోచ్‌గా రాహుల్ ద్రవిడ్ పదవి కాలం ముగిసింది. రాహుల్ చాలా ఏళ్లుగా రాజస్థాన్ రాయల్స్ ప్రయాణంలో కీలక వ్యక్తిగా ఉన్నారు. ఆయన నాయకత్వం ఒక తరాన్ని ప్రభావితం చేసింది. జట్టులో బలమైన విలువలను నింపింది. ఫ్రాంచైజీ సంస్కృతిపై చెరగని ముద్ర వేసింది. ఫ్రాంచైజీ నిర్మాణ సమీక్షలో భాగంగా.. రాహుల్‌కు అదనపు బాధ్యతలు ఇవ్వాలని మేనేజ్‌మెంట్ నిర్ణయించింది. కానీ ఆయన అందుకు నిరాకరించారు. రాజస్థాన్ రాయల్స్‌తో పాటు ఆటగాళ్లు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది అభిమానులు రాహుల్ ద్రవిడ్ సేవలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.'అని పేర్కొంది. ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ తరఫున 46 మ్యాచ్‌లు ఆడిన ద్రవిడ్.. గతేడాది హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టాడు. టీ20 ప్రపంచకప్ 2024 అనంతరం టీమిండియా హెడ్ కోచ్ బాధ్యతల నుంచి తప్పుకున్న ద్రవిడ్.. ఐపీఎల్‌లో కోచ్‌గా రీఎంట్రీ ఇచ్చాడు. అతని పర్యవేక్షణలో రాజస్థాన్ రాయల్స్ 14 మ్యాచ్‌లకు 4 మాత్రమే గెలిచింది. ఐపీఎల్ 2026 సీజన్‌కు ముందు వేటుకు గురైన రెండో హెడ్ కోచ్‌గా రాహుల్ ద్రవిడ్ నిలిచాడు. ఇప్పటికే కోల్‌కతా నైట్‌రైడర్స్ తమ హెడ్ కోచ్ బాధ్యతల నుంచి చంద్రకాంత్ పండిట్‌ను తప్పించింది. ఐపీఎల్ 2023 సీజన్‌కు ముందు అతను ఆ జట్టులో చేరగా.. ఐపీఎల్ 2024 టైటిల్‌ను కేకేఆర్ గెలుచుకుంది. కానీ ఐపీఎల్ 2025 సీజన్‌లో మాత్రం దారుణంగా విఫలమైంది.



# సల్మాన్ నిజామ్ పరుగుల సునామీ

మన దేశంలో టాలెంటుకు కొరత లేదు. ఈ దేశంలో ప్రతిరోజూ కొత్త కొత్త స్టార్లు వెలుగులోకి వస్తున్నారు. ప్రస్తుతం భారతదేశంలో అనేక రాష్ట్రాలలో టీ20 లీగ్‌లు జరుగుతున్నాయి. ఇక్కడ పరుగుల సునామీ క్రియేట్ చేస్తున్నారు. ఇప్పుడు కేరళ క్రికెట్ లీగ్‌లో సల్మాన్ నిజార్ బ్యాటింగ్ తుఫాను చూసి అందరూ ఆశ్చర్యపోయారు. సల్మాన్ చివరి 12 బంతుల్లో 11 సిక్స్‌లు కొట్టి ఒక రికార్డు సృష్టించాడు. దీంతో ఒకే ఓవర్‌లో 40 పరుగులు రాబట్టాడు. కేరళ క్రికెట్ లీగ్‌లో అదానీ తిరువనంతపురం రాయల్స్, కలికట్ గ్లోబ్‌స్టార్ మధ్య జరిగిన మ్యాచ్‌లో అభిమానులకు ఒక అద్భుతమైన ఎక్స్‌పీరియన్స్ ఎదురైంది. కలికట్ గ్లోబ్‌స్టార్ జట్టు 18 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి కేవలం 115 పరుగులు మాత్రమే చేసింది. ఆ సమయంలో 13 బంతుల్లో 17 పరుగులు చేసి క్రీజ్‌లో ఉన్న సల్మాన్ నిజార్‌పై అందరి ఆశలు నిలిచాయి. 19వ ఓవర్‌లో సల్మాన్ మొదట 5 సిక్స్‌లు కొట్టి, చివరి బంతికి ఒక పరుగు తీసుకున్నాడు. ఆ తర్వాత చివరి ఓవర్‌లో 6 సిక్స్‌లు కొట్టాడు. ఈ ఓవర్‌లో ఒక నోబాల్, వైడ్ కూడా ఉన్నాయి. ఈ విధంగా ఒకే ఓవర్‌లో ఏకంగా 40 పరుగులు వచ్చాయి. సల్మాన్ చివరి 12 బంతుల్లో 11 సిక్స్‌లు కొట్టాడు. ఈ రెండు ఓవర్లలో మొత్తం 71 పరుగులు వచ్చాయి. దీంతో అతని జట్టు 20 ఓవర్లలో 186 పరుగులు చేసింది. సల్మాన్ కేవలం 26 బంతుల్లోనే 86 పరుగులు చేసి మ్యాచ్‌ను గెలిపించాడు. సల్మాన్ నిజార్ తన 86 పరుగుల ఇన్నింగ్స్‌లో మొత్తం 12 భారీ సిక్స్‌లు కొట్టాడు. ఈ కేరళ క్రికెట్ లీగ్ 2025 సీజన్‌లో సల్మాన్ విధ్వంసం క్రియేట్ చేయడం ఇది మొదటిసారి కాదు. గతంలో కూడా అతను 26 బంతుల్లో అజేయంగా 48 పరుగులు, 34 బంతుల్లో 51 పరుగులు చేశాడు. ఇదే సీజన్‌లో మరోసారి అతను 44 బంతుల్లో 77 పరుగులు కూడా చేశాడు. ఐపీఎల్ 2025లో మహేంద్ర సింగ్ ధోని నేతృత్వంలోని చెన్నై సూపర్ కింగ్స్ జట్టు సల్మాన్‌ను ట్రయల్స్‌కు పిలిచింది. అతని ఈ అద్భుతమైన ప్రదర్శనతో ఐపీఎల్ 2026 వేలంలో భారీ మొత్తం పలికే అవకాశం ఉంది.

# ఆసియా కప్ మ్యాచ్ టైమింగ్స్‌లో మార్పు




ఆసియా కప్ 2025 ప్రారంభానికి మరికొన్ని రోజులే మిగిలి ఉన్నాయి. ఈ టోర్నమెంట్ సెప్టెంబర్ 9 నుంచి మొదలవుతుంది. ఇందులో ఆసియాలోని 8 జట్లు తలపడనున్నాయి. అయితే, టోర్నమెంట్ ప్రారంభానికి ముందు ఒక పెద్ద అప్‌డేట్ వచ్చింది. ఆసియా కప్ మ్యాచ్‌ల సమయాలలో ఒక ముఖ్యమైన మార్పు చేశారు. ఈ టోర్నమెంట్ యూఏఈ (దుబాయ్)లో జరుగుతుంది. నిజానికి, ఈ మ్యాచ్‌లు యూఏఈ కాలమానం ప్రకారం సాయంత్రం 6 గంటలకు ప్రారంభం కావాల్సి ఉంది. కానీ, పగటిపూట ఎక్కువగా వేడిగా ఉండటం వల్ల మ్యాచ్‌ను అరగంట ఆలస్యంగా, అంటే సాయంత్రం 6:30 గంటలకు ప్రారంభించాలని నిర్ణయించారు. ఆసియా కప్ 2025 ఈసారి టీ20 ఫార్మాట్‌లో జరుగుతుంది. ఈ మ్యాచ్‌లు భారత కాలమానం ప్రకారం రాత్రి 7:30 గంటలకు ప్రారంభం కావాల్సి ఉంది. అయితే, ఇప్పుడు షెడ్యూల్‌లో మార్పు కారణంగా, భారత్‌లో ఈ మ్యాచ్‌లను రాత్రి 8 గంటల నుంచి ప్రత్యక్షంగా చూడవచ్చు. యూఏఈలో సెప్టెంబర్ నెలలో దాదాపు 40 డిగ్రీల ఉష్ణోగ్రత ఉంటుంది. ఈ వేడి నుంచి ఆటగాళ్లకు కాస్త ఉపశమనం లభించడానికి మ్యాచ్ సమయాన్ని అరగంట పెంచారు. క్రికెట్ బోర్డు ఈ సమయాన్ని మార్చాలని బ్రాడ్‌కాస్టర్స్‌ను కోరింది. ఆ తర్వాత భరించలేని వేడిని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆసియా కప్‌లో ఫైనల్‌తో కలిపి మొత్తం 19 మ్యాచ్‌లు జరుగుతాయి. వీటిలో 18 మ్యాచ్‌ల సమయాలను అరగంట పెంచారు. ఈ 18 మ్యాచ్‌లు డే-నైట్ మ్యాచ్‌లు. అయితే, సెప్టెంబర్ 15న యూఏఈ, ఒమన్ మధ్య జరిగే పగటి మ్యాచ్ సమయాలలో ఎలాంటి మార్పు లేదు. ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం సాయంత్రం 5:30 గంటలకు ప్రారంభమవుతుంది.

# అల్లు అరవింద్ ఇంట విషాదం

## అల్లు రామలింగయ్య సతీమణి కన్నుమూత
## భౌతిక కాయం సదర్శించిన నివాళి అర్పించిన ప్రముఖులు




అల్లు అరవింద్ ఇంట విషాదం నెలకొంది. ఆయన తల్లి, దివంగత అల్లు రామలింగయ్య భార్య కనకరత్నమ్మ (94) కన్నుమూశారు. గత కొంతకాలంగా వృద్ధాప్య సమస్యలతో బాధపడుతోన్న ఆమె శనివారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. ఈ వార్త తెలిసిన వెంటనే చిరంజీవి కుటుంబం అల్లు అరవింద్ ఇంటికి చేరుకున్నారు. ప్రస్తుతం రామ్ చరణ్, అల్లు అర్జున్‌లు షూటింగ్ నిమిత్తం మైసూర్, ముంబయిలో ఉన్నారు. మధ్యాహ్నం వారు హైదరాబాద్ చేరుకున్నారు. కనకరత్నమ్మ మరణవార్త తెలుసుకున్న సినీ ప్రముఖులు ఆమె పార్థివదేహానికి నివాళులు అర్పించేందుకు అల్లు అరవింద్ ఇంటికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలో ఆయన నివాసం వద్ద బందోబస్తు ఏర్పాటు-చేశారు. మా అత్తయ్య.. దివంగత అల్లు రామలింగయ్య భార్య కనకరత్నమ్మ శివైక్యం చెందడం ఎంతో బాధాకరం. మా కుటుంబాలపై ఆమె చూపిన ప్రేమ, ధైర్యం, జీవిత విలువలు ఎప్పటికీ మాకు ఆదర్శం. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థిస్తున్నానని చిరంజీవి అన్నారు. మా అత్తయ్య.. దివంగత అల్లు రామలింగయ్య భార్య కనకరత్నమ్మ శివైక్యం చెందడం ఎంతో బాధాకరం. మా కుటుంబాలపై ఆమె చూపిన ప్రేమ, ధైర్యం, జీవిత విలువలు ఎప్పటికీ మాకు ఆదర్శం. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను' అని తెలిపారు. కనక రత్నమ్మ గారి జీవితం, కుటుంబం కోసం చూపిన సేవ, ప్రేమ, మరియు ధైర్యం ఎల్లప్పుడూ అల్లు కుటు-ంబం కోసం మార్గదర్శకంగా నిలుస్తుంది. దివంగత అల్లు రామలింగయ్య సతీమణి కనకరత్నమ్మ కన్నుమూశారని తెలిసి చింతిస్తున్నాను. చెన్నైలో ఉన్నప్పటినుంచి ఎంతో ఆప్యాయత చూపేవారు. చుట్టూఉన్నవారిపై అమితమైన ప్రేమాభిమానాలు చూపేలా తన కుమార్తె సురేఖను తీర్చిదిద్దారు. కనకరత్నమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. అల్లు అరవింద్‌కు, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని పవన్ కల్యాణ్ తెలిపారు. వార్తతెలిసిన వెంటనే అల్లు అర్జున్ కూడా చేరుకున్నారు. నానమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న అల్లు అర్జున్ ముంబైలో తన సినిమా షూటింగ్‌ను మధ్యలో ఆపేసి హుటాహుటిన హైదరాబాద్ వచ్చారు. అనంతరం నానమ్మ మృతదేహాన్ని చూసి కన్నీటిపర్యంతమయ్యారు. ఈ క్రమంలోనే అల్లు అరవింద్ ఇంటికి చేరుకున్న మెగాస్టార్ చిరంజీవి, ఆయన సతీమణి సురేఖ తన తల్లి మరణంతో శోకసంద్రంలో ఉన్న అల్లు అరవింద్, అలాగే తీవ్ర దుఃఖంలో ఉన్న అల్లు అర్జున్‌ను చిరంజీవి ఓదార్చారు. ఇక నానమ్మ మీద ఉన్న ప్రేమతో అల్లు అర్జున్ చిరంజీవి ఎదుట కంటతడి పెట్టు-కున్నారు. మరోవైపు అల్లు కనకరత్నమ్మ మృతి పట్ల సినీ ప్రముఖులు, అభిమానులు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నారు. పవన్ కల్యాణ్ సతీమణి కూడా హాజరయ్యారు. అయితే తన అమ్మమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న నటుడు రామ్ చరణ్ మైసూరులో తన సినిమా షూటింగ్‌ను మధ్యలో ఆపేసి హుటాహుటిన హైదరాబాద్ వచ్చారు. అనంతరం అమ్మమ్మ మృతదేహాన్ని చూసి కన్నీటిపర్యంతమయ్యారు. ఈ క్రమంలోనే మేనమామ అరవింద్‌తో పాటు- అల్లు అర్జున్‌ని రామ్ చరణ్ ఓదార్చారు. పెద్ది సినిమా షూటింగ్‌లో మధ్యలో ఆపేసి రామ్ చరణ్ హైదరాబాద్ చేరుకున్నారు. నటులు వెంకటేశ్, బ్రహ్మానందం, దర్శకుడు త్రివిక్రమ్ ఆమెకు నివాళి అర్పించారు. పలువురు సినీ ప్రముఖులు వచ్చి పలకరించారు.

# ఎమోషనల్ స్టోరీ లైన్‌లో ఘాటీ

## విడుదల కోసం అభిమానుల ఆసక్తి




స్టార్ బ్యూటీ అనుష్క శెట్టి లీడ్ రోల్‌లో నటిస్తున్న తాజా చిత్రం 'ఘాటి' ఇప్పటికే ప్రేక్షకుల్లో మంచి బజ్ క్రియేట్ చేసింది. దర్శకుడు క్రిష్ జాగర్లమూడి తెరకెక్కిస్తున్న ఈ చిత్రం ఎప్పుడు ఎప్పుడు విడుదల అవుతుందా అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు. ఈ సినిమా పలు కారణాల వల్ల వాయిదా పడుతూ వచ్చింది. ఇక ఇప్పుడు ఈ చిత్రం సెప్టెంబర్ 5న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అయింది. ఈ చిత్రానికి సంబంధించిన ప్రమోషన్స్ కూడా శరవేగంగా జరుపుతున్నారు. ఈ క్రమంలో ఈ చిత్రం తాజాగా సెన్సార్ పనులు కూడా ముగించుకుంది. కాగా ఈ సినిమాకు సెన్సార్ బోర్డు యూ/ఏ సర్టిఫికెట్ జారీ చేసింది. ఈ సినిమాలో శీలవతి పాత్రలో అనుష్క స్టన్నింగ్ పర్ఫార్మెన్స్‌తో ప్రేక్షకులను ఆకట్టుకోనుందని చిత్ర యూనిట్ చెబుతోంది. ఈ చిత్ర రన్-టైమ్‌ను 2 గంటల 37 నిమిషాలకు లాక్ చేశారు మేకర్స్. కాగా ఈ సినిమాలోని యాక్షన్ సీక్వెన్స్‌లు ప్రేక్షకులను థ్రిల్ చేస్తాయని చిత్ర యూనిట్ వెల్లడించింది. ఈ సినిమా కథ ఎమోషనల్ జర్నీగా ప్రారంభమై, ఇంటర్వెల్ వరకు సున్నితంగా నడిచినప్పటికి, ఇంటర్వెల్ తర్వాత మాత్రం ఆడియన్స్‌ను పూర్తిగా షాక్‌కు గురిచేయడం ఖాయం అంటున్నారు. ఇంటర్వెల్ తర్వాత కథ ఒక్కసారిగా అతి తీవ్ర యాక్షన్ మోడ్ లోకి వెళ్లి, గంజాయి మాఫియా నేపథ్యం పై రగిలే కథతో ప్రేక్షకులను సీట్ ఎడ్జ్‌లో కూర్చోబెట్టనుందట. కోట్లాది అభిమానులను సంపాదించుకున్న అనుష్క పెద్దగా సినిమాలు చేయక పోవడంతో, ఆమె అభిమానులు కొత్త సినిమా కోసం చాలా రోజులుగా ఎదురు చూస్తున్నారు.

# యూఎస్‌లో 'ఓజీ' సెన్సేషన్...

## రిలీజ్‌కు ముందే రికార్డుల మోత



పవర్‌స్టార్ పవన్ కల్యాణ్, యువ దర్శకుడు సుజిత్ కాంబినేషన్‌లో తెరకెక్కిన 'ఓజీ' అమెరికాలో సంచలనాలు నమోదు చేస్తోంది. ఈ మూవీకి అత్యంత వేగంగా ఐదు లక్షల డాలర్ల ( (సుమారు రూ. 4.15 కోట్లు) )కు పైగా ప్రీమియర్స్ ప్రీ సేల్స్ జరిగినట్లు మేకర్స్ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ప్రకటించారు. "క్షణక్షణమొక తల తెగి పడెలే" అంటూ టైటిల్ సాంగ్‌లోని లిరిక్‌ను షేర్ చేసింది. కాగా, ఈ మూవీ సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుండగా ముందు రోజే (సెప్టెంబర్ 24న) అమెరికాలో ప్రీమియర్స్ ప్రదర్శించనున్నారు. డీవీవీ దానయ్య ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న ఈ సినిమాలో పవన్ సరసన కథానాయికగా ప్రియాంక మోహన్ నటిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ హీరో ఇమ్రాన్ హష్మీ ప్రతినాయకుడిగా నటిస్తుండగా.. అర్జున్ దాస్, శ్రీయా రెడ్డి, నారా రోహిత్ కు కాబోయే భార్య సిరి లేళ్ల లాంటివారు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. తమన్ బాణీలు అందిస్తున్నారు.

# అటవీ నేపథ్యంలో అద్భుత ప్రేమ కథ



బబుల్‌గమ్ సినిమాతో సక్సెస్‌ఫుల్‌గా డెబ్యూ చేసిన యంగ్ హీరో రోషన్ కనకాల, తన అప్ కమింగ్ మూవీ 'మోగ్లీ 2025'లో పూర్తిగా భిన్నమైన పాత్రలో నటిస్తున్నారు. తన తొలి చిత్రం కలర్ ఫోటోతో జాతీయ అవార్డు గెలుచుకున్న దర్శకుడు సందీప్ రాజ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్న మోగ్లీ 2025 పోస్టర్లు, పుట్టినరోజు స్పెషల్ గ్లింప్స్‌తో సినిమాపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ 'ది వరల్డ్ ఆఫ్ మోగ్లీ' గ్లింప్స్‌ను లాంచ్ చేశారు. గ్లింప్స్ నాని వాయిస్‌తో ప్రారంభమవుతుంది.2025 లో అటవీ నేపథ్యంలో జరిగే ప్రేమకథను అద్భుతంగా చూపించారు. దర్శకుడు సందీప్ రాజ్ ప్రేమకథను ఫారెస్ట్ బ్యాక్ డ్రాప్‌లో ఫ్రెష్ విజువల్స్, హత్తుకునే ఎమోషన్స్‌తో అద్భుతంగా తెరకెక్కించారు.



# మీనాక్షి జోరు జీరోకి దగ్గరలో!

టాలీవుడ్ కి ఉవ్వెత్తున దూసుకొచ్చింది మీనాక్షి చౌదరి. తొలి సినిమా ఇచట వాహనములు నిలుపరాదుతో డీసెంట్ హిట్ అందుకుంది. ఆ సినిమా రిలీజ్ కు ముందే అమ్మడిలో ప్రతిభను గుర్తించిన గురూజీ త్రివిక్రమ్ సక్సెస్ అవుతుందని ముందే జోస్యం చెప్పారు. ఆయన అన్నట్లుగానే సక్సెస్ అయింది. వరుస అవకాశాలతో బిజీ నటిగా మారింది. గుంటురు కారంలో సెకెండ్ లీడ్ ఛాన్స్ ఇచ్చి గురూజీ సైతం ప్రోత్స హించారు. అంతకుముందే హిట్ ది సెకెండ్ కేస్ తో మరోహిట్ ఖాతాలో వేసుకుంది. అదే సమయంలో కోలీవుడ్ లో కోలై చిత్రంతో లాంచ్ అయింది. అక్కడా అనుకున్నట్లుగా అవకాశాలు బాగానే వరించాయి. ఆరంభంలో దళపతి విజయ్ సరసన ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్ లో ఛాన్స్ అందు కుంది. మొత్తంగా గత ఏడాది ఆరు సినిమాలతో ప్రేక్షకుల మధ్యలోనే ఉంది. కానీ వాటిలో విజయాలెన్ని అంటే? ఒకటి రెండే కనిపిస్తున్నాయి. మరి ఈ వైఫల్యాలు మీనాక్షి జోరుకు బ్రేక్ లు వేసాయా? ఆజోరు జీరోకి కూడా పడిపోయే అవకాశం ఉందా? అంటే సన్నివేశం అలాగే కనిపిస్తోంది. ఈ ఏడాది సంక్రాంతికి వస్తున్నాం తో బ్లాక్ బస్టర్ అందుకుంది. అదీ సెకెండ్ లీడ్ లోనే. సినిమా పెద్ద విజయం సాధించినా? చేతిలో కొత్త సినిమాలైతే ఏవీ కనిపించలేదు. ప్రస్తుతం అనగనగా ఒక రోజు అనే సినిమా చేస్తోంది. ఈ సినిమా ప్రారంభమైన దగ్గర నుంచి మళ్లీ ఎలాంటి అప్ డేట్ లేదు. ఇది మీనాక్షి కెరీర్ లో ఏమాత్రం ఊహించనది. అమ్మడు స్పీడ్ కు స్టార్ లీగ్ లో చేరడం పెద్ద పనిగా కనిపించలేదు. సక్సెస్ తో వచ్చిన గుర్తింపు..పెర్ఫార్మర్ కావడంతో? ఆ ట్యాలెంట్ తో స్టార్ లీగ్ ఈజీ అనుకున్నా? చేతిలో ఛాన్సులు లేకపోవడం అన్నది వెనక్కి లాగుతోంది. మరి అమ్మడు ఈ దశను ఎలా దాటుంతుందో చూడాలి. ప్రస్తుతం నాయికల మధ్య పోటీ ఎలా ఉంది? అన్నది చెప్పాల్సిన పనిలేదు. ట్యాలెంట్ తో పాటు అదృష్టం కూడా ఉంటేనే అవకాశాలు వస్తున్నాయి. పైగా మీనాక్షి చౌదరి కొన్ని పరిమితులతోనే నటిగా కొనసాగుతోంది. గ్లామర్ పాత్రలకు తొలి నుంచి దూరంగానే ఉంది. ఆ కారణంగానూ కొన్ని అవకాశాలు కోల్పోయింది. మరి ఇప్పుడు ఛాన్సులు లేని వేళ సడలింపు ఇస్తుందా? ఇచ్చినా ఇండస్ట్రీ కొత్త చాన్సులు కల్పిస్తుందా? అన్నది వేచి చూడాలి.

